వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

సోమవారం 25, డిసెంబర్ 2023 16 పేజీలు




# నేడే జిల్లా వ్యాప్తంగా క్రిస్మస్ పర్వదినం




16లో..

## క్రైస్తవ మతంలో ప్రధానమైన పండగ

మహబూబాబాద్, ప్రభాతవార్త

నేడే మహబూబాబాద్ జిల్లా వ్యాప్తంగా క్రిస్మస్ వేడుకలు జరుగ నున్నాయి. మున్సిపాలిటి పరిధి లోని చర్చిలన్ని వేడుకలకు ముస్తాబయ్యాయి. ఈ పండుగ సందర్భంగా క్రైస్తవ సోదరులందరు చర్చిలో ప్రత్యేక ప్రార్ధనలు చేస్తారు. అంతకు ముందు వారం రోజుల ముందునుండే మిని క్రిస్మస్ వేడుకలు జరుపుకుంటున్నారు. క్రైస్తవ మతంలో ప్రధానమైన పండగ ఏదైనా ఉందంటే

# ఓరుగల్లులో 'ర్యాగింగ్.... భూతం



వివరాలు 2లో..

- కేయూ ఘటనకు బాధ్యులెవరు..
- వీసీ వైఫల్యమేనా..?
- కేఎంసి ప్రీతి ఘటన మరువక ముందే కేయూలో కలకలం
- యాంటీ ర్యాంగ్ కమిటీలు ఎక్కడ
- భయాందోళనలో విద్యార్థుల తల్లిదండ్రులు

ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:

ఉన్నత విద్యను అభ్యసించాలనే లక్ష్యంతో విశ్వవిద్యాలయాలకు వస్తున్న నూతన విద్యార్థినిల పట్ల ర్యాగింగ్ అనే భూతం గుడిబండగా వారి భవిష్యత్‌ను నాశనం చేయ డమే కాకుండా వారి ప్రాణాలను సైతం ర్యాగింగ్ భూతం హరిస్తుంది. ఓరుగల్లులో సీనియర్లు ర్యాగింగ్ పేరుతో పేట్రేగిపోతున్నారు. కేఎంసీలో ప్రీతి సంఘటన మరువక ముందే ఓరుగల్లులోని కాకతీయ విశ్వవిద్యాలయంలో శనివారం జరిగిన ర్యాగింగ్ సంఘటన ఓరుగల్లు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగానే కాకుండా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కలకలం రేపింది. కేయూలో ర్యాగింగ్ జరిగిన సంఘటనకు బాధ్యులెవరు వైస్ ఛాన్సిలర్ వైఫల్యమేనా అనే అనుమానాలు తలెత్తుతున్నాయి. శనివారం జరిగిన ర్యాగింగ్ సంఘటనలో వారం రోజుల పాటు విద్యార్థులను సస్పెండ్ చేసి చేతులు వారిపై కఠిన చర్యలు చేపట్టలేదనే విమర్శలు పెల్లు బిక్కు తున్నాయి. ప్రొహిబీషన్ ఆఫ్ ర్యాగింగ్ యాక్టు 2011 ప్రకారంగా మాటరూపకంగా కాని వ్రాతపూర్వకంగా కాని ఆసాదరణ ప్రవర్తనతో ఎవరినైనా ఇబ్బంది పెట్టడానికి ప్రయత్నిస్తే దాన్ని ర్యాగింగ్ అనే భావించాలి. అట్లా ర్యాగింగ్ చేసిన వారిపైనా కఠినమైన చర్యలు తీసుకోవడానికి ఈ చట్టాన్ని తీసుకొచ్చారు. కాని ఈ చట్టాన్ని యదా తదంగా అమలు చేయడంలో విద్యా సంస్థలు ప్రభుత్వం పోలీస్ యంత్రా ంగం విఫలం అవుతు న్నాయనే వాద నలు బలంగా వినిపి స్తున్నాయి. విద్యాసంస్థల్లో ర్యాగింగ్ అరికట్టడానికి యాంటి ర్యాగింగ్ కమిటీలను ఏర్పాటు చేయాల్సి ఉండగా ఆ కమిటీల ఏర్పాటు చేయడంలో విశ్వవిద్యాలయాలు,

**కేయూ ఘటన వీసీ వైఫల్యమేనా....?**

- త్వరలోనే నియామకాల శ్రీకారం
- అనుకూల పదివీ కోసం పైరవీలు
- ఎమ్మెల్యే చుట్టు నేతల ప్రదక్షిణలు
- సంస్థాగత నిర్మాణంపై కాంగ్రెస్ దృష్టి



# నామినేటెడ్‌పై.... ఆశలు

2లో..

ప్రభాతవార్త, వరంగల్ :

పదేళ్ల తర్వాత అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణం వైపు దృష్టి సారించింది. పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేసేందుకు నామినేటెడ్ పోస్టులు భర్తీ చేయడంతో పాటు జిల్లా, మండల, గ్రామ కమిటీలు వేసేందుకు సన్నాహాలు చేస్తుంది. నియోజకవర్గాల్లో పార్టీని గెలిపించేందుకు కృషి చేసిన నాయకులను, కార్యకర్తలను గుర్తించి నామినేటెడ్ పదవులు కట్టబెడుతారనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. అలాగే ఏప్రిల్‌లో పార్లమెంట్ ఎన్నికలు రానుండడం, స్థానిక సంస్థల ఎన్నికల గడువు కూడా సమీపిస్తుడడంతో జిల్లా, మండల స్థాయిలో పార్టీ బలోపేతం కోసం త్వరలో నామినేటెడ్ పోస్టులు భర్తీకి ఏర్పాట్లు చేస్తున్నారు. ఇప్పటికే ఎమ్మెల్యేలు తమ ముఖ్య అనుచరులకు హామీలు కూడా ఇచ్చారని తెలుస్తోంది.

# వణికిస్తున్న... చలి

- పడిపోతున్న ఉష్ణోగ్రతలు
- చలికి వణికిపోతున్న ప్రజలు
- అప్రమత్తంగా ఉండాలంటున్న నిపుణులు

వివరాలు 2లో..



మహబూబాబాద్, ప్రభాతవార్త

**గత కొన్నిరోజుల నుండి రోజురోజుకు ఉష్ణోగ్రతలు పడి పోవడంతో చలి తీవ్రత విపరీతంగా పెరిగిపోయింది. దీంతో ప్రజలు చలికి గజగజ వణికిపోతున్నారు. చిన్నపిల్లలు, వృద్దులు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకో వాలని నిపుణులు చెబు తున్నారు. గ్రామాలల్లో చలిమంటలు వేసుకొని ఉదయం, రాత్రి వేళల్లో మంట వద్దనే కూర్చొని ఉంటున్నారు. ఏ గ్రామంలో చూసినా చలిమంట వద్దనే గ్రామనస్తులు కనిపిస్తున్నారు. సూర్యుడు భూమి అక్షానికి దూరంగా అర్ధగోళంలో ఉడడం వలన చలి తీవ్రత ఎక్కువ అవు తుందని, రాత్రి సమయాల్లో కూడా చలి**

ఎక్కువగా ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. నాలుగు సీజన్‌లో ఇది ఒకటని సంక్రాంతి పర్వదినం వరకు చలి తీవ్రత ఇలాగే ఉంటుందని, ప్రజలు ఎట్టిపరిస్థితుల్లో అజాగ్రత్తగా ఉండరాదని తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తున్నారు. ఆరోగ్య రిత్య ఎలాంటి సమస్యలు తలెత్తకుండా ఉండాలంటే తగు జాగ్రత్తలు తీసుకోవాలని వైద్య నిపుణులు చెబుతున్నారు. చిన్నపిల్లలు, వృద్దులు తప్పకుండా తలకు మంకి క్యాప్, షటర్స్ ధరించాలని నిపుణులు అంటున్నారు.

# నామినేటెడ్‌పై ఆశలు

**మొదటి పేజీ తరువాయి :**

దశాబ్ద కాలంగా పదవుల కోసం ఎదురు చూస్తున్న కాంగ్రెస్ నేతలు ఎట్టకేలకు తమ ప్రభుత్వం అధికారం రావడంతో సంబుర పడుతున్నారు. పార్టీ గెలుపుకోసం కష్టపడిని తమకు సరైన ప్రధాన్యం లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. నామినేటెడ్ పదవుల కోసం ఆశగా ఎదురు చూస్తు న్నారు. ఇందుకోసం ఎమ్మెల్యేలను ప్రసన్నం చేసుకోవడం కోసం వారి చుట్టూ ప్రదక్షణిలు చేస్తున్నారు.

**ముందు చూపుతో..**

తెలంగాణ సీఎంగా బాధ్యతలు చేపట్టిన తర్వాత రేవంత్‌రెడ్డి దూకుడుగా వ్యవహరిస్తూ బీఆర్ ఎస్ వ్యవహారాలపై దృష్టి సారిస్తూ వచ్చారు. ఆలస్యమైతే కార్పొరేషన్‌లోనూ అక్రమాలు చోటు చేసు కొనే అవకాశం ఉందనే ఆలోచనతో వెంటనే నామి నేటెడ్ నియ మాకా లన్నీ రద్దు చేస్తూ ఉత్తర్వులు జారీ చేయిం చారు. దీంతో 54 కార్పొరేషన్లతో పాటు జిల్లా స్థాయి నామినేటెడ్ పోస్టులు, ఇతర నియ మాకాలు రద్దయి నట్లేనని తెలుస్తోంది. దీంతో బీఆర్‌ఎస్ నామినేటెడ్ నేతలందరూ ఇప్పుడు పదవులు కోల్పోయారు.

**ఆశల పల్లకిలో..**

తొమ్మిదేళ్ల పాటు నామినేటెడ్ పదవుల్లో కొనసాగిన బీఆర్‌ఎస్ నేతలందరూ ఇప్పుడు రాజకీయ నిరు ద్యోగులుగా మారారు. కాగా, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం రావడంతో నామినేటెడ్ పదవులను రద్దుచేస్తూ ఉత్తర్వులు జారీ చేయడంతో బీఆర్‌ఎస్ నేతలు తమ పదువులు కోల్పోయారు. దీంతో కాంగ్రెస్ పార్టీని గెలిపించేందుకు కృషి చేసిన నాయకులు, కార్యకర్తలు నామినేటెడ్ పదవులు వస్తాయని ఆశల పల్లకిలో తెలియాడుతున్నారు. ప్రభుత్వ పాలనా వ్యవహారాలు సర్దుకున్న తర్వాత నామినేటెడ్ నియామకాల పక్రియ దశల వారీగా జరుగుతుందని ఇప్పటికే పలువురు ఎమ్మెల్యేలు తమ అనుచరగణానికి చెబుతున్నారు.

**ఎనుమాములు మార్కెట్‌పై...**

వరంగల్ జిల్లాలో మూడు నియోజక వర్గాల్లోనూ కాంగ్రెస్ జెండా ఎగురవేసింది. వరంగల్ తూర్పులో కొండ సురేఖ, వర్ధన్నపేటలో నాగరాజు, నర్సంపేటలో దొంతి మాధవరెడ్డి కాంగ్రెస్ నుంచి విజయకేతనం ఎగురవేశారు. ఇందులో కొండ సురేఖకు మంత్రి పదవి కూడా దక్కింది. ఈ క్రమంలో ఇక్కడ నామినేటెడ్ పదవుల కోసం ఆశావాహులు చాల మంది పోటీపడు తున్నారు. ఆసియాలోనే అతిపెద్ద వ్యవసాయ మార్కెట్‌గా పేరొందిన ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ పదవి కోసం చాలమంది పోటీపడుతున్నారు. అలాగే వరంగల్ గ్రేటర్ మునిసిపాలిటీ ఛైర్మన్, వర్ధన్నపేట, నర్సంపేటకు చెందిన పలువురు నేతలు జిల్లా రాష్ట్ర స్థాయి నామినేటెడ్ పదువుల కోసం ఆశగా ఎదురు చూస్తున్నారు. కాగా, నామినేటెడ్ పదవులు నియామకాలు ఎమ్మెల్యేలకే అప్పజెప్పడం ఖాయమని తెలిస్తోంది. దీంతో పదవుల భర్తీలో మంత్రి సురేఖతో పాటు ఎమ్మెల్యేలు మాధవరెడ్డి, నాగరాజులు కీలకంగా మారనున్నారు.

# ఓరుగల్లులో ర్యాగింగ్ భూతం

**మొదటి పేజీ తరువాయి :**

జరుగుతున్నట్లు ప్రతి సంవత్సరం ఆరోపణలు వస్తున్నప్పటికి ఆయా విద్యా సంస్థలు ర్యాగింగ్‌ను రెగ్యూలట్, నియంత్రణ చేయడంలో నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్ల విలువైన విద్యార్థుల ప్రాణాలు పోతున్న సంఘటనలు నెలకొన్నాయి. అందులో భాగంగానే కాకతీయ మెడికల్ కళాశాల పీజీ వైద్య విద్యను అభ్యసిస్తున్నటువంటి దారావత్ ప్రీతి అనే వైద్య విద్యార్థిని ర్యాగింగ్ భూతానికి బలైపోయింది. సీనియర్లు చేసిన ర్యాగింగ్‌ను తట్టుకోలేక ఆత్మహత్యలకు పాల్పడిన సంఘటనలు వెలుగు చూసిన తర్వాత నైనా ర్యాగింగ్‌ను నియంత్రణ చేయడానికి ఆయా విద్యాసంస్థలు ఉన్నటువంటి చట్టాలను సరిగ్గా అమలు చేయలేకపోతున్నాయి. విద్యా సంస్థల్లో ర్యాగింగ్‌ను అరికట్టడానికి ప్రత్యేమైనటు వంటి సెల్స్ ఏర్పాటు చేయాలి. ఆ సెల్స్ లో ప్రొఫేసర్లు, పోలీస్ యంత్రాంగం, సైకలాజిస్టులు, సామాజిక వేత్తలు, ప్రజా సంఘాలకు సంబందించిన వారితో కౌన్సిలింగ్ సెంటర్లుగా ఏర్పాటు చేయాల్సిన బాధ్యత ఉంది. అదేవిధంగా విద్యాసంస్థలు ప్రారంభ దశలోనే ర్యాగింగ్ చేస్తే కఠిన చర్యలు తప్పవని అలాంటి బ్యానర్లను ప్రదర్శించాల్సిన అవసరం ఎంతైనా ఉందని అదికూడా యాజమాన్యాలు విస్మరించాయనే ఆరోపణలు ఉన్నాయి. గతంలో కూడా కొత్త విద్యా సంవత్సరంలో ఇంట్రడక్షన్ పరిచయ కార్యక్రమాల పేరుతో సీనియర్లు, జూనియర్లను వేదిస్తున్నటువంటి సంఘటనలు గతంలో జరిగినటువంటి అనుభవాలను సైతం యజ మాన్యాలు లెక్కలోకి తీసుకోక పోవడం వల్ల ఇటువంటి సంఘటనలు పునరావృతం అవుతున్నాయనే విమర్శలు వస్తున్నాయి. కాగా విశ్వ విద్యాలయంలో కామర్స్, జూవాలజి, ఎకనామిక్స్ డిపార్టుమెంట్స్‌కు సంబంధించిన టువంటి విద్యార్థులు, సీనియర్ విద్యార్థులు, జూనియర్ విద్యార్థులను ర్యాగింగ్ చేసిన సంఘటనలో ఉదాంతాలు బయటికి వచ్చాయి, అదేవిధంగా హాస్టళ్లలో ర్యాగింగ్ చేసిన సంఘటనలు బయటిక వచ్చినప్పటికి విశ్వ విద్యాలయంలోని యాంటిర్యాగింగ్ సెల్ సిఫార్సు మేరకు 78మంది విద్యార్థులను ఆయా డిపార్టుమెంట్లు సస్పెండ్ చేసిన సంఘటన వెలుగు లోకి వచ్చినప్పటికి వారం రోజుల సస్పెన్షన్‌ను జాలీ డేస్ సెలవుల లాగానే భావిస్తారనే వారిపై కఠిన చర్యలు తీసుకోక పోతే మళ్లీ పునరావృతం అయ్యే అవకాశాలు ఉన్నాయని విద్యావేత్తలు కేయూలో బహిరంగానే చర్చించుకుంటున్నారు. ఓరుగల్లులో గతంలో కేఎంసీ, ప్రస్తుతం కేయూలో జరిగిన ర్యాగింగ్ సంఘటనలతో విద్యార్థినిల తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. కాగా ర్యాగింగ్ నియంత్రణ చేయడానికి ఆయా విద్యాసంస్థలే ర్యాగింగ్ నిరోదక కమిటీలను వేసుకొని కఠిన చర్యలు తీసుకుంటామనే సందేశాన్ని విద్యార్థి లోకానికి పంపాల్సి ఉంది. అధ్యాపకులు కూడా తమవంతు బాధయతగా ఆయా డిపార్టుమెంటుల్లో జరిగే పరిచయ కార్యక్రమాలను నియంత్రణ చేసే బాధ్యతలను తీసుకోవాలని విద్యా వేత్తలు అంటున్నారు. విద్యార్థులపైన జరుగు ర్యాగింగ్ రెగ్యూలేషన్ యాక్టు 2011 ప్రకారం కఠినమైనటువంటి చర్యలు తీఉకొని శిక్షించి నప్పుడే ర్యాగింగ్ చేయడానికి సీనియర్ విద్యార్థులు బయపడుతారని విద్యావేత్తలు అభిప్రాయ పడుతున్నారు.

**-కేయూ ఘటన వీసీ వైఫల్యమేనా....?**

కాగా ఉన్నత ప్రమాణాలు కలిగిన చారిత్రాత్మకమైనటువంటి చరిత్ర కలిగిన ఓరుగల్లులోని కాకతీయ యూనివర్సిటిలో ఈ ర్యాగింగ్ జరిగిన సంఘటనకు వీసీ వైఫల్యమేనని విద్యార్థి సంఘాలు, విద్యావేత్తలు బాహాటంగానే వీసీపై విమర్శలు గుప్పిస్తున్నారు. వైస్ చాన్సిలర్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్న ప్రొఫేసర్ తాటికొండ రమేష్ గత బిఆర్‌ఎస్ ప్రభుత్వానికి అనుకూలంగా వ్యవహరించడమే కాకుండా యూనివర్సిటి అభివృద్ధి గురించి, విద్యా ప్రమాణాల గురించి పట్టించుకోవడం లేదని, గతంలో విద్యార్థి నాయకులను అరెస్టు చేయించి పోలీస్టేషన్‌లో థార్డ్ డిగ్రీ ఉపయో గించడానికి వీసి రమేష్ ప్రధాన కారకుడని ఆరోపణలు వచ్చాయి.గత ప్రభుత్వానికి మద్దతు తెలుపుతూ వ్యాసాలు రాయడమే హ్యాబీగా పెట్టుకొని విశ్వవిద్యాలయంలో పరిపాలన వైఫల్యాలను ఎత్తిచూపిన విద్యార్థి సంఘ నేతలపై నిర్భంద ఖాండను కొనసాగించాలని ఆరోపణలు సైతం ప్రస్తుత వీసి ఎదుర్కొన్నారు. ఇప్పటికైనా కేయూలో మళ్లీ ఎటువంటి ర్యాగింగ్ సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని విద్యార్థుల్లో ఆత్మస్థయిర్యాన్ని విద్యార్థుల్లో నమ్మకాన్ని కలిగించాలని విద్యావేత్తలు, మేదావులు, ప్రజా సంఘాలు కోరుతున్నాయి.

# ఉపాధ్యాయ దంపతుల బదిలీ ప్రక్రియకు కృషి చేస్తా

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :**

జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరాభవన్‌లో పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్‌రెడ్డిని కరీంనగర్ జిల్లాలోని ఉపాధ్యాయ దంపతులు కలిసి తమ సమస్యలు విన్నవించుకున్నారు. రెండేళ్లుగా స్పౌజ్ బదిలీల కోసం ఎదురు చూస్తున్నామని గత ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లిన సమస్య పరిష్కారం కాలేదని వాపోయారు. ఉపాధ్యాయ దంపతులను వెంటనే బదిలీలు చేపట్టేలా కృషి చేయాలని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డికి విన్నవించుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి మాట్లాడుతూ 317 జీవో తెరపైకి తీసుకు వచ్చి,జోనల్ విధానం ఇష్టారాజ్యంగా రూపొం దించడంతో భార్య ఒకచోట,భర్త మరోచోట విధులు నిర్వర్తించడంతో తీవ్ర ఇబ్బందులు పడుతు న్నారన్నారు.ఉమ్మడి జిల్లాల ప్రాతి పదికన ఉపాధ్యాయ,ఉద్యోగ సంఘా లతో చర్చించి, జోనల్ విధానం ఏర్పాటు చేయాలని,తన శాసన మండలిలో సైతం మాట్లాడానని గుర్తు చేశారు.గత ప్రభుత్వం ఉపాధ్యాయ దంపతులను 19 జిల్లాలో బదిలీలు చేపట్టి, మిగిలిన 13 జిల్లాలో బదిలీల ప్రక్రియ నిలిపివేసి వివక్ష చూపడం సరికాదని జీవన్‌రెడ్డి అన్నారు.ఉపాధ్యాయ దంపతుల బదిలీలు కేంద్ర ప్రభుత్వ గెజిట్లోనే ఉందని,1655 సర్క్యులర్ ప్రకారం ఉపాధ్యాయ దంపతుల బదిలీలు సరైనవేనని హైకోర్టు సైతం పేర్కొందని గుర్తు చేశారు.ఉపాధ్యాయ దంపతుల బదిలీ అంశాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్తానని, మాన వీయ కోణంలో సాధ్యమైనంత తొందరగా బదిలీ ప్రక్రియ చేపట్టేలా కృషిచేస్తానని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి హామీ ఇచ్చారు. కరీంనగర్ జిల్లా స్పౌజ్ ఫోరం కన్వీనర్ ఎం.చంద్రశేఖర్‌రెడ్డి,కో కన్వీనర్ కె.జీవన్‌రెడ్డి, కె.లక్ష్మిపతి, సిహెచ్ రామకృష్ణ, పి.వీరేందర్, జి.శ్రీనివాస్‌రెడ్డి, బి.శంకర్,సిహెచ్ సరిత, కె.పద్మావతి,బి.కవిత తదితరులు పాల్గొన్నారు.

# వణికిస్తున్న చలి

**మొదటి పేజీ తరువాయి :**



నాలుగు సీజన్‌లో ఇది ఒకటని సంక్రాంతి పర్వదినం వరకు చలి తీవ్రత ఇలాగే ఉంటుందని, ప్రజలు ఎట్టి పరిస్థితుల్లో అజాగ్రత్తగా ఉండరాదని తగు జాగ్రత్తలు తీసు కొవాలని సూచిస్తున్నారు. ఆరోగ్య రిత్య ఎలాంటి సమస్యలు తలెత్తకుండా ఉండాలంటే తగు జాగ్రత్తలు తీసుకోవాలని వైద్య నిపుణులు చెబుతున్నారు. చిన్నపిల్లలు, వృద్ధులు తప్పకుండా తలకు మంకి క్యాప్, ష్వటర్స్ ధరించాలని నిపుణులు అంటున్నారు.

# హీరాలాల్ సూపర్ మార్కెట్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే నాయిని

**ప్రభాతవార్త- బాలసముద్రం:**



హన్మ కొండ 6వ డివిజన్ లష్కర్ బజార్ బిఈడీ కాలేజి వద్ద ఏర్పాటు చేసిన హీరాలాల్ సూపర్ మార్కెట్‌ను వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు అగర్ధిదీ, శివాజీ, బొమ్మతి విక్రమ్, సీనియర్ నాయ కులు బాబుబాయి, ఎదులాపురం లక్ష్మణ్, హేరాలాల్ పాల్గొన్నారు.

# అయ్యప్పస్వామి పడిపూజ కార్యక్రమంలో పాల్గొన్న నాయిని

**ప్రభాతవార్త- బాలసముద్రం:**



అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమంలో ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి పాల్గొన్నారు. 52వ డివిజన్ రాంనగర్ బంజారా కాలనీలో బానోతు మోహన్ నాయక్ స్వగృహంలో నిర్వ హించిన అయ్యప్పస్వామి మహా పడిపూజ మహోత్సవానికి ముఖ్య అతిథులుగా వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు.

**సరస్వతి ఆలయంలో....**

హనుమకొండ నయీంనగర్‌లోని వాగ్దేవి డిగ్రీ కాలేజీలో గల సరస్వతి ఆలయంలో ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన ఏకశీల కరోకే క్లబ్ సాంస్కృతిక, సామాజిక సంస్థ ప్రథమ వార్షికోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

# వృద్ధాశ్రమానికి రూ.15 వేలు అందజేత

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :**



జగిత్యాల జిల్లా కేంద్రంలోని గాంధీనగర్ గుట్టరాజేశ్వర స్వామి గుట్ట ప్రక్కన శివనగర్ కాలనీలో ఉన్న శివగాయత్రి అనాథ వృద్ధాశ్రమానికి శ్రీనివాస్ సతీమణి అపర్ణ జన్మదినం సందర్భంగా అందజేసినట్లు శివశంకర్ తెలిపారు.ఈ సందర్భంగా దాత అపర్ణ తల్లి బోనగిరి జ్ఞానమ్మ ఆశ్రమాన్ని సందర్శించి రూ.15 వేలు విలువ చేసే బియ్యం, అటుకులు,పప్పులు,చక్కెర,నూనె,తదితర నిత్యావసర వస్తువులు అందజేసి వృద్ధుల యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు.అనంతరం అన్నదాన కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా జ్ఞానమ్మ మాట్లాడుతూ కొంతమంది కన్న తల్లిదండ్రుల బాగోగులు చూడకుండా పట్టించుకోవడం లేని ఈ రోజుల్లో ఆశ్రమం నిర్వహిస్తున్న శివశంకర్ ధన్యులని అభినందించారు.ఈ కార్యక్రమంలో బోనగిరి నరేష్,వృద్ధులు,తదితరులు పాల్గొన్నారు.

# పురుగుల మందు తాగి రైతు ఆత్మహత్య




**చెన్నారావుపేట, డిసెంబర్ 24, ప్రభాతవార్త**
పురుగుల మందు తాగి రైతు ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలోని లింగాపురం గ్రామంలో నెలకొంది. స్థానికులు, పోలీసుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన మాందాటి బుచ్చిరెడ్డి(65) అనే వ్యక్తి వ్యవసాయం చేసుకుంటూ కుటుంబాన్ని పోశించుకుంటున్నాడన్నారు. ఇతనికి స్వయాన సోదరుడు మాందాటి కుమారస్వామితో భూమి, ఆస్తి తగాదాలు ఉన్నాయన్నారు. భూమి తనకు వస్తుందో రాదో అని కొద్ది రోజులుగా తీవ్ర మనస్థాపానికి లోనయ్యాడన్నారు. ఈ క్రమంలో ఈ నెల 22న పురుగుల మందు తాగి ఆత్మహత్య యత్నానికి పాల్పడ్డాడన్నారు. వెంటనే నర్సంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా పరిస్థితి విషమంగా ఉండటంతో వరంగల్‌లోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చేర్పించారన్నారు. చికిత్స పొందుతూనే బుచ్చిరెడ్డి ఆదివారం ఉదయం మృతి చెందాడన్నారు. మృతునికి భార్య ముగ్గురు కుమార్తెలు ఉన్నారన్నారు. మృతుని భార్య లక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శ్రీనివాస్ తెలిపారు. కాగా విషయం తెలుసుకున్న నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి గ్రామానికి చేరుకొని బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు బుచ్చిరెడ్డి మృతిపట్ల విచారం వ్యక్తం చేసి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వీరివెంట స్థానిక నాయకులు ఉన్నారు.

# 'మహాలక్ష్మి పథకం'కు దూరం..మహిళలకు భారం

**-ప్రైవేట్ వాహనాల్లో ప్రయాణం**
**-పల్లె బస్సులు ఏరుగని పల్లెలు**
**-పట్టించుకోని అధికారులు,ప్రజాప్రతినిధులు**
**-పల్లెలకు బస్సు సౌకర్యం కల్పించాలంటున్న స్థానికులు**

కోనరావుపేట,ప్రభాతవార్త:






రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన 'మహాలక్ష్మి పథకం' అధికారుల నిర్లక్ష్యానికి పల్లెలకు దూరం అవుతుతోంది. పల్లెలకు బస్సు సౌకర్యం కల్పించడంలో ఆర్టీసీ అధికారులు నిర్లక్ష్యం వహిస్తు న్నారు.ఇప్పటి వరకు కొన్ని గ్రామాలకు బస్సు రాకపోడంతో మహిళలు ప్రైవేట్ వాహనాల పై ప్రయా ణం సాగిస్తున్నారు. రాష్ట్ర మంతా ఆర్టీసీ బస్సుల్లో మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలు ఇతర ప్రాంతాలకు వెళ్లెందుకు ఉచితంగా ప్రయాణం చేస్తుంటే,కొన్ని గ్రామాల మహిళలు మాత్రం పైసలు వెచ్చించి, ప్రైవేట్ వాహనాల ద్వారా ప్రయాణం చేయాల్సిన పరిస్థితి నెలకొంది. అందులో భాగంగా కోనరావుపేట మం డలంలోని రామన్న పేట, మంగళ్లపల్లి, వెంకట్రావుపేట, కొండాపూర్, గోవిందరావుపేట తండా, కమ్మరిపేట తండాలకు పల్లె వెలుగు బస్సు సౌకర్యం లేకపో వడంతో మహాలక్ష్మి పథకంను సద్వినియోగం చేసు కోలే కపోతున్నారు. ప్రభుత్వాలు మారిన, ప్రజా ప్రతినిధులు మారిన ఈ పల్లెలకు మాత్రం బస్సు సౌకర్యం కల్పించడంలో మాత్రం విఫలమవుతున్నారు. ఎన్నిసార్లు ప్రజాప్ర తినిధులకు, అధికారులకు విన్నవించుకున్న బస్సు సౌకరర్యం కల్పించడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారు. కొన్ని గ్రామాలకు మాత్రం పూర్తి స్థాయిలో రవాణా సౌకర్యం కోసం తారు రోడ్డు ఉన్నప్పటికి బస్సు మాత్రం ఆ పల్లెకు రావడం లేదు. దానికి మొదటి ఉదహరణగా రామన్నపేట గ్రామం నిలుస్తుంది. ఈ గ్రామానికి చెందిన న్యాలకొండ అరుణ రాజన్న సిరిసిల్ల జిల్లా జడ్పీ చైర్ పర్సన్‌గా వ్యవహరిస్తున్నారు. జిల్లా పరిపాలన ప్రజా ప్రతినిధిగా ఉన్నప్పటికి, సొంత గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించడంలో విఫలం కావడంతో గ్రామానికి చెందిన మహిళలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. అదేవిధంగా వెంకట్రావుపేట గ్రామానికి తారు రోడ్డు ఉన్నప్పటికి, ఆర్టీసీ బస్సు మాత్రం గ్రామానికి రావడం లేదు. రాష్ట్రంలోని మహిళలంతా ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకానికి అర్హులైనప్పటికి, ఈ గ్రామాలుమాత్రం ఆ పథకానికి అర్హులుగా నోచుకోవడం లేదనీ ఆవేధన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు చొరవ చూపి, బస్సు సౌకర్యం లేని పల్లెలను గుర్తించి, వెంటనే బస్సు సౌకర్యం కల్పించాలని మహిళలతో పాటు స్థానికులు కోరుతున్నారు.

## తాటిచెట్టుపైనుంచి పడి గీతకార్మికునికి గాయాలు



**కట్టంగూర్, డిసెంబర్ 24,ప్రభాతవార్త**
తాటిచెట్టుపైనుంచి పడి గీత కార్మికుడు తీవ్రంగా గాయపడిన సంఘటన మండలం లోని పరడ గ్రామంలో చోటుచేసుకుంది. ఈసంఘటనకు సంబంధించి బాధితుని కుటుంబసభ్యులు, గ్రామస్తులు అందించిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన తండా యాదయ్య అనే గీత కార్మికుడు రోజు వారి మాదిరిగానే తాటికల్లును తాటిచెట్టు ఎక్కగా ప్రమాదవశాత్తు కాలుజారి తాటిచెట్టుపై నుంచి పడి తీవ్రంగా గాయ పడ్డాడు. వెంటనే గ్రామస్తులు, కుటుంసభ్యులు బాధితున్ని సమీపంలోని కామినేని ఆసుపత్రికి తరలించారు. నిరుపేద గీత కార్మిక కుటుంబానికి చెందిన యాదయ్యగౌడ్ కుటుంబాన్ని ప్రభుత్వం అన్నివిధాలుగా ఆదుకోవాలని, మెరుగైన వైద్యసేవలను అందించాలని గీత కార్మిక సంఘం నాయకులు బద్దం రాములుగౌడ్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## మంత్రి కోమటిరెడ్డిని కలిసిన గాజుల సుకన్య



**నకిరేకల్, డిసెంబర్ 24,ప్రభాతవార్త**
తెలంగాణ రాష్ట్ర రోడ్డు భవనాలు సినిమాటోగ్రాఫి మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిని తెలంగాణ రాష్ట్ర మహి ళా కా ంగ్రెస్ జనరల్ సెక్రటరీ, 4వ వార్డు కౌన్సిలర్ గాజుల సుకన్య శ్రీనివాస్‌గౌడ్ మంత్రిని వాసంలో మర్యాదపూర్వకంగా కలిసి హార్దిక శుభాకాంక్షలు తెలియజేశారు.

## నేరాలు-దారుణాలు

## విశ్వకర్మలు అధునీకరణ డిజైన్‌లతో రాణించాలి

**-మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ**
**-విశ్వకర్మ కార్పెంటర్స్ వెల్ఫేర్ సొసైటి క్యాలెండర్ అవిష్కరణ**

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త ః



విశ్వకర్మలు అధునికరణ డిజైన్‌లతో మార్కెట్‌లో రాణించాలని మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ అన్నారు.అదివారం విశ్వకర్మల కార్పెంటర్ వెల్ఫర్ సొసైటి వార్షికోత్సవంలో ముఖ్యఅతిధిగా మున్సిపల్ చైర్‌పర్సన్ హజరయ్యరు.ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ మార్కెట్‌లో రాణించాలంటే అధునికరణతో కళకృతులను తయారు చేయాలని అన్నారు.గత ప్రభుత్వంలో సిఎం కేసిఆర్ అన్ని కల వృతులను అదరించాడం జరిగిందని అన్నారు .అనంతరం కొత్త సంవత్సర కాలేండర్‌ను అవిష్కరించారు.సొసైటి అద్వర్యంలో సామాజిక కార్యక్రమాలు నిర్వహిస్తు మిగత సొసైటిలకు అదర్శంగా నిలువాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ మంచె శ్రీనివాస్,అఖిల భారత విశ్వకర్మ పరిషత్ అధ్యక్షులు శ్రీరాములు వేణుగోపాల్, మండల అధ్యక్షుడు ససుగుల రవీందర్, సొసైటి అధ్యక్షుడు ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

## మంత్రిని కలిసిన కాంగ్రెస్ నాయకులు

ముత్తారం, ప్రభాతవార్త.



రాష్ట్ర ఐటి, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబును హైదరాబాద్‌లో ముత్తారం మండలంలోని ఖమ్మంపల్లి పంచాయతీ పరిధి రంగయ్యపల్లి గ్రామ కాంగ్రెస్ నాయకులు ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు. మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన దుద్దిళ్ల శ్రీధర్‌బాబుకు పూలబొకే అందజేసి, శాలువాలు కప్పి వారు శుభాకాంక్షలు తెలిపారు. కలిసిన వారిలో ఖమ్మంపల్లి పంచాయతీ గ్రామ శాఖ ఉపాధ్యక్షులు సోమిశెట్టి శ్రీనివాస్, గ్రామ సోషల్ మీడియా కన్వీనర్ సోమిశెట్టి నరేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సోమిశెట్టి తిరుపతి, తిప్పని రాజేశం, చింతం రాజేశం, సోమిశెట్టి భూమయ్య, సోమిశెట్టి వంశీ తదితరులు పాల్గొన్నారు

## కవితా విభూషణ అవార్డు

జగిత్యాల అర్బన్,ప్రభాతవార్త :
జగిత్యాలకు చెందిన ప్రముఖ కవయిత్రి అయిత అనిత ఉదయ సాహితి వారిచే కవితావిభూషణ అవార్డు పొందారు.నేటి కవిత ఆత్మీయ సమ్మేళనంలో దాస్యం సేనాధిపతి,శ్రీదాస్యం లక్ష్మయ్యలు అవార్డు ప్రధానం చేశారు.ఈ సందర్బంగా సాహితివేత్తలు అనితను అభినందించడం జరిగింది.



# పిఎం విశ్వకర్మ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**బిజెపి మండలపార్టీ అధ్యక్షులు పబ్బు వెంకటేశ్వర్లుగౌడ్**

*కట్టంగూర్, డిసెంబర్ 24, ప్రభాతవార్త*

చేతివృత్తులదారుల అభివృద్ధి లక్ష్యంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ విశ్వకర్మ యోజన పథకం మొదటి దశలో రూ.13వేల కోట్ల బడ్జెట్‌ని ప్రవేశపెట్టి చేతి వృత్తుల దారులకు అండగా నిలుస్తున్నారని, ఈ యొక్క పథకాన్ని మండలంలో ఉన్నటువంటి చేతివృత్తదారులు సద్వినియోగం చేసుకోవాలని బిజెపి మండలపార్టీ అధ్యక్షులు పబ్బు వెంకటేశ్వర్లుగౌడ్ పిలుపునిచ్చారు. ఈమేరకు ఆదివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ కేంద్ర ప్రభుత్వం ఇటీవలే ప్రవేశపెట్టిన ఈపథకం కింద కేవలం ఐదు శాతం వడ్డీకే రూ.3లక్షల వరకు రుణాన్ని అందిస్తారరన్నారు.దేశంలోని గ్రామీణ పట్టణ ప్రాంతాలలోని కళాకారులు చేతివృత్తుల వారికి ఈ స్కీము వర్తిస్తుందన్నారు. మొదటగా సాంప్రదాయ వృత్తులకు ఈ స్కీం ప్రయోజనాలు ఉన్నాయని, వడ్రంగి, స్వర్ణకారులు, కుమ్మరి, కమ్మరి శిల్పులు రాతి పని చేసేవారు



చెప్పులు తయారు చేసేవారు దర్జీ తాపీ పని, బుట్టలు,చీపుర్లు, తాళ్లు అల్లేవారు సాంప్రదాయక బొమ్మలు తయారు చేసేవారు, నాయి బ్రాహ్మణ, పూల దండలు తయారు చేసేవారు లాండ్రీ,టైలర్, చేపల వలలు తయారు చేసేవారు సుత్తి- పనిముట్లు తయారు చేసేవారు, తాళాలు తయారు చేసేవారు ఉన్నారన్నారు. అర్హులైన వారందరూ తమ దగ్గరలోని మీసేవ సెంటర్ దరఖాస్తు చేసుకోవాలని పబ్బు వెంకటేశ్వర్లు ప్రజలను కోరారు.

# క్రిస్మస్ కానుకలు పంపిణీ చేసిన ఎంపిపి

*కట్టంగూర్, డిసెంబర్ 24, ప్రభాతవార్త*

క్రిస్మస్ పర్వదినాన్ని సందర్భంగా పేద క్రైస్తవులకు రాష్ట్ర ప్రభుత్వం అందించిన కొత్త దుస్తులను (క్రిస్మస్ కానుకలు) శనివారం ఎంపిపి జెల్లా ముత్తి లింగయ్య పంపిణీ చేశారు. ఈమేరకు పట్టణంలోని పిఆర్ఆర్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో క్రిస్మస్ దుస్తులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎంపిపి జెల్లా ముత్తిలింగయ్య మాట్లాడుతూ అన్నిమతాలను గౌరవిస్తూ ప్రభుత్వం పండుగలను నిర్వహిస్తూ వారికి మౌలిక సౌకర్యాలను కల్పిస్తుందన్నారు. ఈ సందర్భంగా క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో మండల తహశీల్దార్ దొంకెన స్వప్న, డిప్యూటీ తహశీల్దార్ జూకూరు సుకన్య,మాజీ జడ్పీటిసి,పిసిసి డెలిగేట్ సుంకరబోయిన నర్సింహ, మాజీ ఎంపిపి రెడ్డిపల్లి వెంకటమ్మసాగర్, స్థానిక సర్పంచి చెనగోని సతీష్, పందెనపల్లి సర్పంచి గద్దపాటి సీతారాములు,యన్‌సిసి స్టేట్ పొలిటికల్



చైర్మన్ మర్రి రాజరత్నం(రాజు), పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు చెరుకు యాదగిరి, బూరుగు శ్రీను,దార బిక్షం, మిట్టపల్లి శివశంకర్, గద్దపాటి దానయ్య, జిల్లా యువజన కాంగ్రెస్ నాయకులు రెడ్డిపల్లి వీరస్వామి, ఊట్కూరి శ్రీను, ఐతగోని సైదులు,వివిధ గ్రామాలనుంచి వచ్చిన క్రిష్టియన్లు పాల్గొన్నారు.

## రోడ్లు మంజూరుకై ఎమ్మెల్యే వీరేశానికి టిడిపి నేతల వినతి

*నకిరేకల్, డిసెంబర్ 24,ప్రభాతవార్త*

నకిరేకల్ నియోజకవర్గలోని రామన్నపేట మండల ప్రభుత్వ హాస్పిటల్, పిల్లాపల్లి ధర్మారెడ్డి కాలువ, అదేవిధంగా గుండ్రాంపల్లి నుండి ఎల్లంకి వరకు రోడ్డుమంజూరి కొరకు తెలుగుదేశం పార్టీ నాయకులు,నకిరేకల్ నియోజకవర్గ ఇన్చార్జి యాతాకుల అంజయ్య,రాష్ట్ర కార్యదర్శి రాపోలు నర్సింహ, మాజీ సర్పంచి తాళ్ళపల్లిసత్తిరెడ్డి, భువనగిరి పార్లమెంటు కమిటీ అధికార ప్రతినిధి నక్కరాంబనేష్ ముదిరాజు,నీలా యాదయ్య మండల పార్టీ అధ్యక్షుడు ఆధ్వర్యం లో, నకిరేకల్ ఎమ్మెల్యేగా అత్యధిక మెజారిటీతో విజయం సాధించిన వేముల వీరేశంని మర్యాద పూర్వకంగా నకిరేకల్‌లోని వారి నివాసంలో తెలుగుదేశం పార్టీ నాయకులందరుకలిసి, శాలువాలు పూలదండలతో సన్మానం చేసి,పైన తెలిపిన సమస్యలను పరిశీలించి పరిష్కారం చేయాలని



కోరుతూ వినతిపత్రాలు అందించగా ఇందుకు ఎమ్మెల్యే వీరేశం సానుకూలంగా స్పందించారు. ఈకార్యక్రమంలో టియన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి నకిరేకంటి గణేష్, రామన్నపేట మండల ప్రదానకార్యదర్శి పోశబోయిన నర్సింహ, బువనగిరి పార్లమెంటు కమిటి మైనారిటీ నాయకులు ఫజల్ పాల్గొన్నారు.

## నెంబర్ ప్లేట్‌లేని వాహనాలను వినియోగించవద్దు

**...ఎస్ఐ కైకూరి వీరశేఖర్**

*త్రిపురారం,24డిసెంబర్,ప్రభాతవార్త:*




మండల కేంద్రంలో ఆదివారం నిర్వహించిన వాహన తనిఖీల్లో భాగంగా నెంబర్ ప్లేట్స్‌లేని 15 ద్విచక్ర వాహనాలను సీజ్ చేసి, చలాన్లు విధించినట్లు ఎస్ఐ కైకూరి వీరశేఖర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనదారులు నెంబర్ ప్లేట్ లేకుండా వాహనాలు నడపరాదని, చట్టరీత్యా నేరమని,దీనిని గమనించి వ్యవహరించాలన్నారు. వాహనదారులందరూ విధిగా తమ వాహనాలకు నెంబర్ ప్లేట్ బిగించుకొని ట్రాఫిక్ నిబంధనలు పాటించి పోలీసులకు సహకరించాలన్నారు. ఆయన వెంట ఏఎస్ఐ ఎస్. రామయ్య, సిబ్బంది తదితరులు ఉన్నారు.

## చిన్నారిని ఆశీర్వదించిన ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి

*నాంపల్లి,24డిసెంబర్,ప్రభాతవార్త:*

నాంపల్లి మండలంలోని రేవల్లి గ్రామానికి చెందిన మేకల గీత-ఏడుకొండలు దంపతుల కూతురు తపస్విని డోలాహరణ కార్యక్రమానికి మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి హాజరై చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటిసి ఎలుగోటి వెంకటేశ్వర్‌రెడ్డి,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షడు కొమ్ము భిక్షం,ఎరెడ్ల రఘుపతిరెడ్డి ,పానుగంటి వెంకన్న గౌడ్,పూల వెంకటయ్య, కత్తి రవీందర్‌రెడ్డి,శివారెడ్డి, ఎవి రెడ్డి,శీలం జగన్‌మోహన్‌రెడ్డి, చంద్రారెడ్డి, ఏడు కొండలు,కాంగ్రెస్ మండల నాయకులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.






## ఎంజిఎం సూపరిండెంట్‌ను సన్మానించిన మందల రాహూల్



*మల్హార్‌రావు, డిసెంబర్ 24, ప్రభాతవార్త*

వరంగల్ మహాత్మా గాంధీ జనరల్ హాస్పిటల్ సూపరిండెంట్‌గా బాధ్యతలు స్వీకరించిన మంచిగ ప్రమోద్ కుమార్, మాజీ స్టేట్ మెడికల్ డైరెక్టర్ డా.సాంభశివ రావులను జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మండల రాహూల్ ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా ఇరువురిని శాలువాతో సన్మానించి మారుమూల ప్రాంతమైన మంథని ప్రాంత ప్రజలకు ఎల్లవేళలా మెరుగైన వైద్య సేవలు అందించాలరని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో నరహరి, రమేష్, లడ్డు, రాము, లక్ష్మణ్, నాగరాజు, దేవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## జెండా గద్దె కూల్చిన వారిపై అట్రాసిటీ కేసు నమోదు చేయాలి

**-ఎమ్మార్పిఎస్ మండల అధ్యక్షుడు కేసారం నరేష్**

*మల్హార్‌రావు, డిసెంబర్ 24, ప్రభాతవార్త*



మండలకేంద్రమైన తాడిచర్ల ప్రధాన కూడలిలోని ఎమ్మార్పీఎస్ జెండా గద్దె కూలచ్చడం తమ జాతిపై జరిగిన దాడిగా మండల ఎమ్మార్పిఎస్ అధ్యక్షుడు కేసారం నరేష్ అభిప్రాయపడ్డారు. ప్రధాన కూడలిలలోని జెండా గద్దెను తమకు ఎలంటి సమాచారం లేకుండా గ్రామానికి చెందిన వ్యక్తి కూల్చడం జరిగిందని, దీనిపై సదరు వ్యక్తిని ఫోన్‌లో సంప్రదించగా తనపై అనుచిత వ్యాఖ్యలు చేశారని, ఇట్టి విషయాన్ని కొయ్యూరు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయడం జరిగిందని నరేష్ తెలిపారు. అధికారులు స్పందించి సదరు వ్యక్తిపై ఎస్సీ, ఎస్టీ అట్రిసిటీ కేసు నమోదు చేసి తమకు న్యాయం చేయవలిసిందిగా కోరారు.

## శేఖర్‌గౌడ్ కుటుంబాన్ని పరామర్శించిన దైద

*నకిరేకల్, డిసెంబర్ 24,ప్రభాతవార్త*



మర్రూర్ గ్రామం చెందిన గ్రామ కాంగ్రెస్ నాయకులు నర్సింగ్ శేఖర్‌గౌడ్ ఆరోగ్యం బాలేక పోవడంతో వారి ఇంటిదగ్గర పరామర్శించిన టిపిసిసి రాష్ట్ర నాయకులు దైద రవీందర్. ఈ సందర్భంగా శేఖర్‌గౌడ్ ఆరోగ్యపరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎండి యూసుఫ్, గాదే చంద్రయ్య, చనగని రాజశేఖర్, వంటేపాక సతీష్, తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్లు, ఎస్పీలతో ముఖ్యమంత్రి రేవంత్ సమీక్షా



**ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:**
సీఎం రేవంత్‌రెడ్డి తెలంగాణ వ్యాప్తంగా కలెక్టర్లు, ఎస్పీలతో సమావేశం నిర్వహించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో డా.బిఆర్ అంబేద్కర్ తెలంగాణ సచివలయంలో ప్రారంభమైన జిల్లా కలెక్టర్లు, సీపీలు, ఎస్పిల సమావేశంలో హాజరైన ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, మంత్రులు, సీఎస్ శాంతికుమారి, డీజీపీ రవిగుప్తా, వివిధ శాఖల ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ కొత్త ప్రభుత్వం తరుపున మీకందరికి స్వాగతం పలకుతున్నామన్నారు. ప్రధానంగా సమావేశానికి ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు, తీసుకున్న నిర్ణయాలు అమలు జరగాలంటే... అధికారులు, ప్రజాప్రతినిధులు సేవకుల్లాగా పనిచేయాలి. అప్పుడే అనుకున్న లక్ష్యం దిశగా మనం ప్రయాణం చేయడానికి అవకాశం ఉంటుందన్నారు. ఇందులో ఏది కూడా కాస్త వెనుకా ముందు చేసినా సరైన పనులు చేయకపోయినా... ప్రజలకిచ్చిన మాట నిలబెట్టుకోవాలని, ఎన్నికలలో ఇచ్చిన గార్యంటీలను అమలు చేయడానికి మొట్టమొదట పాలకులు, పరిపాలకులకంటే.. సచివాలయంలో ఏ నిర్ణయం జరిగినా క్షేత్రస్థాయిలో అమలు చేయాల్సిన బాధ్యత ఒక పక్కన కలెక్టర్లదే, పోలీస్ అధికారులది, ప్రత్యక్షంగా ప్రజలంతో సంబంధాలు ఉండాల్సినవాళ్లు, ఉంటే వాళ్లు జిల్లా కలెక్టర్లు, జిల్లా ఎస్సీలు, పోలీస్ కమీషనర్లు, అందుకే ఈ రెండు ప్రజా పాలన మీద గ్రామ సభలు నిర్వహించి నిజమైన లబ్ధిదారులను గుర్తించి నిస్సహాయులను సహాయం అందించాలని ఆలోచనతో, ఈ కార్యక్రమాన్ని మా ప్రభుత్వం చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా డా.బాబాసాహెబ్ అంబేద్కర్ చెప్పిన అంశాన్ని మీకు గుర్తు చేస్తూ అభివృద్ధి చెందడమంటే అద్దాల మేడలు, రంగుల గోడలు కాదు పౌరుల నైతాకాభివృద్ధి నిజమైన దేశాభివృద్ధి. అద్దాల మేడలు కట్టో... రంగులు గోడలు చూపించో... అభివృద్ధి జరిగిందని ఎవరైనా భ్రమపడితే తద్వారా పేద ప్రజలకు ఎలాంటి ప్రయోజనం లేదు. నిజమైన అభివృద్ధి అనేది పౌరుల యొక్క సమగ్రాభివృద్ధి జరిగినప్పుడే... చివరి వరుసలో ఉన్న పేదవారికి సంక్షేమ పథకం అందినప్పుడే ఈ రాష్ట్రం గానీ, దేశం గాని అభివృద్ధి చెందినట్లు భావిస్తుంది కాంగ్రెస్ పార్టీ... అందుకే ఈ రోజు చివరి వరుసలో నిలబడ్డ తండాలలో, గూడాలలో, మారుమూల పల్లెల్లో ఉమడే ప్రతి పేదవాడికి ప్రభుత్వం అందించదులుచుకున్న సంక్షేమ పథకం చేరాలి. చేరాలంటే చేరవేయలసిన వారిధి మీరే... మీ మీదనే మా ప్రభుత్వం పూర్తి స్థాయిలో బాధ్యత పెట్టి నమ్మకంతో విశ్వాసంతో ఈ అభయ హస్తం ద్వారా అమలు చేయబోయే ఆరు గ్యారంటీలను దానికి సంబందించి వినతిపత్రాలను, అప్లికేషన్లను తీసుకోవాలన్నారు. ఆలోచన చేసి ఈ కార్యక్రమం తీసుకోవడం జరిగింది. అదేవిధంగా సివిల్ సర్వీసెస్‌కు సంబంధించిన అఖిల భారత సర్వీసెస్ అధికారుల గురించి చర్చించాల్సి వచ్చినప్పుడు మీరందరు, మనమందరం గుర్తు చేసుకోవాల్సింది. ఎస్ఆర్ శంకర్ గారు వారు జీవితకాలం సచివలయానికి ఉదయం 9.30 గంటలకు నడుచుకుంటే వచ్చి రాత్రి వరకు ఆయన దగ్గరకు వచ్చిన ప్రతీ ఫైన్‌ను క్షుణ్ణంగా పరిశీలించి విధానపరమైన నిర్ణయాలు తీసుకునే వారు. అతను అఖిల భారత సర్వీసెస్ అధికారులకు ఒక ఆదర్శప్రాయమైన అధికారిగా నిలబడ్డాడన్నారు. పలు అంశాలపై, భవిష్యత్‌లో చేపట్టాల్సిన, పెండింగ్‌లో ఉన్న పలు పనులపై ఆయన చర్చించారు. ఈ కార్యక్రమంలో పలు శాఖల మంత్రులు, అధికారులు పాల్గొన్నారు

# సౌత్‌జోన్ ఇంటర్ యూనివర్శిటీ హాకి(పురుషుల) టోర్నమెంట్ టీం



**ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు 24 ప్రభాతవార్త :**
ఆదివారంనుంచి ఈనెల 30వ తేదీ వరకు తమిళనాడు, తిరుచిరాపల్లి భారతిదాసన్ యూనివర్శిటీలో నిర్వహించు సౌత్‌జోన్ ఇంటర్ యూనివర్శిటీ హాకి(పురుషుల) టోర్నమెంట్ టీంను విశ్వవిద్యాలయ స్పోర్ట్స్ బోర్డుకార్యదర్శి ఆచార్య పి.శ్రీనివాసరావు ప్రకటించారు. వీరిలో కొత్తగూడెం వివేకవర్ధిని డిగ్రీ కాలేజీ నుంచి సిహెచ్.ఉమా జీవన్‌కుమార్, కేసముద్రం శ్రీ అరబిందో డిగ్రీకాలేజి నుంచి జి.ప్రవీణ్, వి.సురేష్, వరంగల్ విశ్వవిద్యాలయ ఇంజనీరింగ్ కళాశాల నుంచి బి.వరుణ్‌తేజ్, హన్మకొండ మాస్టర్ జి డిగ్రీ కాలేజీ నుంచి మహ్మద్ ఉస్మాన్ ఘనీఖాన్, షైక్ జహీర్ అలీ, కారెపల్లి వికాస్ డిగ్రీ కాలేజీ నుంచి ఎన్.చిరంజీవి, విశ్వవిద్యాలయ వ్యాయామ కళాశాల నుంచి ఎస్.పవన్, జె.బాలకృష్ణ, ఎస్.నరేష్, కె.సాయికుమార్, బొల్లికుంట వాగ్దేవి డిగ్రీ కలేజీ నుంచి ఎస్.అరవింద్, ఈ.నివాస్, హన్మకొండ ఎస్‌విఎస్ డిగ్రీ కాలేజీ నుంచి వి.సందీప్, వరంగల్ విట్స్ కాలేజీ నుంచి బి.గోపిచంద్, ఆదిలాబాద్ టీటీడబ్ల్యుఆర్‌డీసీ (పురుషుల) కాలేజీ నుంచి సిహెచ్.వంశీ, హన్మకొండ వాగ్దేవి డిగ్రీకాలేజీ నుంచి బి.రాహుల్, హన్మకొండ కాకతీయ డిగ్రీ కాలేజీ నుంచి జి.రాజు ఉన్నట్లు, వీరికి కోచ్‌గా వాగ్దేవి వ్యాయామ కళాశాల అధ్యాపకులు సయీద్ యాసిన్, మేనేజర్‌గా హన్మకొండ కనిష్క కాలేజీ వ్యాయామ అధ్యాపకులు కె.రమేష్ ఉన్నట్లు తెలిపారు. వీరని వీసీ ఆచార్య తాటికొండ రమేష్, రిజిస్ట్రార్ ఆచార్య టి.శ్రీనివాసరావు అభినందించారు.

# మండలంలో గస్తీ నిర్వహిస్తున్న పోలీసు బలగాలు

**-ఆవాంఛనీయ సంఘటనలు జరగకుండా అప్రమత్తమైన పోలీసులు**

**-సమ్మక్క సాగర్, బ్యారేజ్, దేవాదుల పంపు హౌస్‌కు పూర్తి రక్షణ**



**కన్నాయిగూడెం ప్రభాతవార్త:**
కన్నాయిగూడెం మండలానికి సరిహద్దు ప్రాంతమైన ఛత్తీస్‌ఘఢ్ రాష్ట్రంలో మావోయిస్టుల ఎన్ కౌంటర్, మావోయిస్టుల అలజడుల నేపథ్యంలో కన్నాయిగూడెం మండల పోలీసులు పూర్తిస్థాయిలో అప్రమత్తమయ్యారు. మావోయిస్టుల నుండి ఎలాంటి ఆవాంచనీయ సంఘటన జరగకుండా ఎప్పటికప్పుడు సమాచారం చేకరిస్తూ అప్రమత్తమవుతున్నారు. గోదావరి పరివాహక ప్రాంతంలో ఫెర్రీ పాయింట్స్ వద్ద కట్టుదిట్టమైన నిఘా ఏర్పాట్లను చేసినట్లు సమాచారం అదేవిధంగా సమ్మక్క సాగర్ బ్యారేజీ, దేవదూల పంపు హౌస్‌ను పూర్తిగా పోలీసుల అధీనంలోకి తీసుకొని రక్షణ కల్పిస్తున్నట్ట సమాచారం. దీంతోపాటు మండల ంలోని ప్రధాన రహదారిపై వాహనాలను క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించి ప్రయాణికులను, కొత్త వ్యక్తులను పూర్తి వివరాలు పరిశీలిస్తున్నారు. అలాగే మండలానికి ఛత్తీస్‌ఘఢ్ రాష్ట్రం నుండి మండలంలోని గుత్తి కోయగూడాల్లోకి అలాగే కూలి పని కొరకు ఎంతమంది గుత్తి కోయ వారు వస్తున్నారనే వివరాలు సేకరిస్తున్నారు. ఒకప్పుడు మావోయిస్టులకు కంచుకోటగా ఉన్న కన్నాయి గూడెం మండలంలో ఎలాంటి ఆవాంఛ నీయ సంఘటనలు జరగకుండా పోలీసులు ఎప్పటి కప్పుడు పటిష్టమైన భద్రతా చర్యలు తీసుకుంటున్నారు.




## సౌత్‌జోన్ ఇంటర్ యూనివర్శిటీ బాస్కెట్ బాల్(మహిళా)టోర్నమెంట్ టీం



**ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు 24 ప్రభాతవార్త :**
ఈనెల 25 నుంచి 28వ తేదీ వరకు కర్ణాటక, బెంగుళూరు, జైన్ యూనివర్శిటీలో నిర్వహించు సౌత్‌జోన్ ఇంటర్ యూనివర్శిటీ బాస్కెట్ బాల్(మహిళా)టోర్నమెంట్ టీంను విశ్వవిద్యాలయ స్పోర్ట్స్ బోర్డు కార్యదర్శి ఆచార్య పి.శ్రీనివాసరావు ప్రకటించారు. వీరిలో హన్మకొండ వాగ్దేవి డిగ్రీ కాలేజీ నుంచి పి.శిరీష, వరంగల్ ఎల్‌బి కాలేజీ నుంచి వి.అక్షిత, ఎన్.మేఘన, ఖుషితఫ్పెదర్, విశ్వవిద్యాలయ కళాశాల నుంచి బి.రాధిక, నలంద డిగ్రీ కాలేజీ నుంచి సిహెచ్.తులసి, వరంగల్ కిట్స్ కాలేజీ నుంచి డి.హర్షిత, పి.సృజన, జి.శ్రీవాణి, కొత్తగూడెం సింగరేణి మహిళా డిగ్రీ కాలేజీ నుంచి పి.అఖిల, డి.పూజిత, గీతాంజలి డిగ్రీ కాలేజీ నుంచి ఎం.భవాని ఉన్నట్లు వీరికి మేనేజర్‌గా గీతాంజలి డిగ్రీ కాలేజీ వ్యాయామ అధ్యాపకులు ఇర్ఫాన్ మహ్మద్ వ్యవహరిస్తారని, వీసీ ఆచార్య తాటికొండ రమేష్, రిజిస్ట్రార్ ఆచార్య టి.శ్రీనివాసరావు అభినందించారు.

## సౌత్‌జోన్ ఇంటర్ యూనివర్శిటీ అథ్లెటిక్స్(మహిళా) టీం



**ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు 24 ప్రభాతవార్త :**
ఈనెల 26నుంచి 29వరకు ఒరిస్సా, భువనేశ్వర్‌లోని కళింగ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో నిర్వహించు సౌత్‌జోన్ ఇంటర్ యూనివర్శిటీ అథ్లెటిక్స్(మహిళా) టీం ను విశ్వవిద్యాలయ స్పోర్ట్స్ బోర్డు కార్యదర్శి ఆచార్య పి.శ్రీనివాసరావు ప్రకటించారు. వీరిలో కొత్తగూడెం సింగరేణి మహిళా డిగ్రీ కాలేజీ నుంచి ఎం.ఇందు, విశ్వవిద్యాలయ వ్యాయామ కళాశాల నుంచి ఎం.కావ్య ఉన్నారు. వీరికి మేనేజర్‌గా విశ్వ విద్యాలయ వ్యాయామ కళాశాల అధ్యాపకులు బి.వినోద్ వ్యవహరిస్తారు. వైస్ ఛాన్సలర్ ఆచార్య తాటికొండ రమేష్, రిజిస్ట్రార్ ఆచార్య టి.శ్రీనివాసరావు అభినందించారు.

## బడిబయట ఉన్న పిల్లలను బడిలో చేర్పించాలి

**పర్వతగిరి, డిసెంబర్ 24, ప్రభాతవార్త**
బడిబయట ఉన్న పిల్లలను బడిలో చేర్పించాలని ఓఎస్‌సీ సర్వే యొక్క ముఖ్య ఉద్దేశమని నిర్వాహకులు అన్నారు. ఆదివారం పర్వతగిరి మండలంలోని వివిధ గ్రామాల్లో మారుమూల ప్రాంతాలున్నటువంటి బడి బయట ఉన్న పిల్లలను బడిలో చేర్పించడం, లాంగ్ ఆప్సెంట్ ఉన్న పిల్లలను మోటివేట్ చేస్తూ బడిలోకి పంపడం జరుగుతుందన్నారు.

# ములుగు వార్త

# పేదలకు దుప్పట్లు పంపిణీ



ములుగు, డిసెంబర్ 24, ప్రభాతవార్త : ములుగు మండలంలోని ఇంచర్ల గ్రామ శివారు అంబేద్కర్ నగర్ కాలనీలో రిటైర్డు ప్రభుత్వ ఉద్యోగి భూక్య దేవ్ సింగ్ నిరుపేదలకు ఆదివారం దుప్పట్లు, జ్యూట్ బ్యాగులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చలి తీవ్రత అధికంగా ఉండటంతో పేదలు ఇబ్బందులు పడుతున్నారని ఆయన తెలిపారు. పర్యావరణ పరిరక్షణ కోసం ప్లాస్టిక్ బ్యాగులు నిషేధించాలనే ఉద్దేశ్యంతో జ్యూట్ బ్యాగులు పంపిణీ చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. కాగా ఈ కార్యక్రమంలో 120 మంది ప్రజలకు దుప్పట్లు, జ్యూట్ బ్యాగులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సంకటి సాంబయ్య, సేవాలాల్ సేన రాష్ట్ర నాయకులు పోరిక రాహుల్ నాయక్, బాధావత్ రాజ్ కుమార్, పోరిక కిషోర్, పారు నందుల నర్సయ్య, కాశబోయిన సమ్మయ్య, సింగరవేని జగదీష్, ఎస్.కె రేష్మ, దండబోయిన కుమారస్వామి, ఎండీ. సర్వర్, సుల్తాన, సమ్మయ్య, సమ్మక్క, స్వామి, బుచ్చిరెడ్డి, ప్రత్యూష, అభిలాష్, వజ్రమ్మ, సుధాకర్, మల్లి రాజు, రమేష్ గ్రామసుతలు పాల్గొన్నారు

# గండ్రకోట సుధీర్ సేవా ఫౌండేషన్ ఔదార్యం

**దహన సంస్కారాలకు ఆర్థిక సహాయం**

**కుటుంబానికి అండగా ఉంటామని హామీ**



ములుగు, డిసెంబర్ 24, ప్రభాతవార్త : ములుగు మండలంలోని పెగడపల్లి గ్రామానికి చెందిన మందపల్లి లక్ష్మీ శనివారం మృతి చెందగా, ఆమె దహన సంస్కారాలకు గాను ములుగు ఎంపీపీ గండ్రకోట శ్రీదేవి సుధీర్ యాదవ్ ఆదేశానుసారం గండ్రకోట సుధీర్ సేవా ఫౌండేషన్ ద్వారా మృతురాలి కుటుంబ సభ్యులకు ఆదివారం ఆర్థిక సహాయం అందజేశారు. మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి, తమ ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ సభ్యులు మాట్లాడుతూ మందపల్లి లక్ష్మీ కుటుంబానికి గండ్రకోట సుధీర్ సేవా ఫౌండేషన్ అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో చింత మల్లయ్య, బాగే శ్రవణ్, బొల్లా కిరణ్, చిర్ర గణేష్, గొల్ల కుమార్, బోయిని ఐలయ్య, నాగంపల్లి రామారావు, తోట ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి తస్లీమా చేయూత

**పిల్లలకు అండగా ఉంటా**

**సబ్ రిజిస్ట్రార్ తస్లీమా మహ్మద్**



ములుగు, డిసెంబర్ 24, ప్రభాతవార్త : ములుగు మండలం పత్తిపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని చింతలపల్లికి చెందిన మామిడిపల్లి భిక్షపతి కూలీ పనులు చేసుకుంటూ భార్య పిల్లలను పోషించుకుంటుండగా ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించాడు. విషయం తెలుసుకున్న తస్లీమ మహ్మద్ ఆదివారం కుటుంబ సభ్యులను పరామర్శించి, సంతాపం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సర్వర్ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో 50 కిలోల బియ్యం, రూ. 2 వేలు అందజేశారు. ఈ కార్యక్రమంలో తస్లీమతో పాటు ఫౌండేషన్ సభ్యులు, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత పిల్లల వైద్య శిబిరం



పెద్దపల్లి, ప్రభాతవార్త. పెద్దపల్లిలోని వివేక నంద పిల్లల ఆసుపత్రి వారి ఆధ్వర్యంలో బొంపల్లి గ్రామ సర్పంచ్ సమక్షంలో గ్రామంలోని పిల్లలకు ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ రాజుబూక్య మాట్లాడుతూ సీజనల్ వ్యాధుల కారణంగా పిల్లల పట్ల అప్రమత్తంగా ఉండాలని, వారికి మంచి పోషకాహారాన్ని అందించాలని తల్లిదండ్రులకు సూచించారు. తమ ఆసుపత్రి ఆధ్వర్యంలో మునుముందు ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆసుపత్రి సిబ్బందితోపాటు గ్రామ సర్పంచ్ అరికిల్ల లక్ష్మయ్య, ఉప సర్పంచ్ పూరెడి లక్ష్మయ్య, ఎంపిటిసి ఎడెల్లి శంకరయ్య, వార్డు మెంబర్లు పాల్గొన్నారు.

## సాధన ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో క్రిస్మస్ వేడుకలు



చందుర్తి, ప్రభాతవార్త. చందుర్తి మండలం మల్యాల గ్రామంలో సాధన ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ముందస్తు క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. పాఠశాల కరస్పాండెంట్ చిన్నమనేని రాజేశ్వర రావు ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులచే కేక్ కట్ చేయించారు. క్రిస్మస్ విశిష్టతను కరస్పాండెంట్ విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు మమత, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉచిత పిల్లల వైద్య శిబిరం

పెద్దపల్లి, ప్రభాతవార్త. పెద్దపల్లిలోని వివేక నంద పిల్లల ఆసుపత్రి వారి ఆధ్వర్యంలో బొంపల్లి గ్రామ సర్పంచ్ సమక్షంలో గ్రామంలోని పిల్లలకు ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ రాజుబూక్య మాట్లాడుతూ సీజనల్ వ్యాధుల కారణంగా పిల్లల పట్ల అప్రమత్తంగా ఉండాలని, వారికి మంచి పోషకాహారాన్ని అందించాలని తల్లిదండ్రులకు సూచించారు. తమ ఆసుపత్రి ఆధ్వర్యంలో మునుముందు ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆసుపత్రి సిబ్బందితోపాటు గ్రామ సర్పంచ్ అరికిల్ల లక్ష్మయ్య, ఉప సర్పంచ్ పూరెడి లక్ష్మయ్య, ఎంపిటిసి ఎడెల్లి శంకరయ్య, వార్డు మెంబర్లు పాల్గొన్నారు.

## కొమురవెల్లి మల్లన్నను దర్శించుకున్న జడ్పిటిసి



చందుర్తి, ప్రభాతవార్త. ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన కొమురవెల్లి శ్రీ మల్లికార్జున స్వామిని చందుర్తి జడ్పిటిసి నాగం కుమార్ ఆదివారం దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. సట్టి వారాల సందర్భంగా మల్లన్నను దర్శించుకున్నారు. జడ్పిట సికి అర్చకులు స్వాగతం పలికి స్వామి వారికి ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బీమారాజు కనకరాజు ఉన్నారు.

## పురగిరి క్షత్రియ కల్యాణ మండపం ప్రారంభం

చందుర్తి, ప్రభాతవార్త. చందుర్తి మండలం రామన్నపేట గ్రామంలో పురగిరి క్షత్రియ పెరిక సంఘం కల్యాణ మండపాన్ని ఆదివారం గ్రామ సర్పంచ్ దుమ్మ అంజయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ అంజయ్య మాట్లాడుతూ పురగిరి క్షత్రియ పెరిక సంఘం వారు ఐకమత్యంగా ఉంటూ కల్యాణ మండపం నిర్మించుకోవడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ చింతం భూలక్ష్మి, సింగల్ విండో డైరెక్టర్ బొడ్డు మణెమ్మ, ఎఎంసి డైరెక్టర పోతరాజు నగేష్, సంఘం అధ్యక్షులు పోతరాజు తిరుపతి, ఉపాధ్యక్షులు చింతం దేవయ్య, కోశాధికారి తిప్పని మహేష్, డైరెక్టర్లు తిప్పని నర్సయ్య, తిప్పని పోశెట్టి, చింతం గంగయ్య, ఆరె రాజు, పత్తిపాక దేవరాజు, తిప్పని రాములు, బొడ్డు రాజేశం, మెంగని లింగయ్య, పోతరాజు, బుచ్చి రాములు, తిప్పని శ్రీనివాస తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా మైనార్టీ శాఖ ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలు



ములుగు, డిసెంబర్ 24, ప్రభాతవార్త : ములుగు జిల్లా కేంద్రంలోని డిఎల్ఆర్ గార్డెన్‌లో ఆదివారం జిల్లా మైనార్టీ శాఖ ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. వేడుకలకు జిల్లా అదనపు కలెక్టర్ డి. వేణు గోపాల్ ముఖ్య అతిథిగా హాజరై కేక్ కట్ చేసి, క్రైస్తవ సోదరులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీస్తు పుట్టిన రోజు త్యాగానికి మారుపేరని, మానవాళి పాపాలను కడిగి వేయాలనే ఉద్దేశ్యంతో ఆయన రక్తం చిందించారని, త్యాగం చేసి మానవాళికి మేలు చేశారని అన్నారు. క్రీస్తు చూపిన అడుగు జాడల్లో నడుస్తూ త్యాగనిరతితో సమాజానికి మేలు చేయాలని అన్నారు. అనంతరం క్రైస్తవ సోదరులకు దుస్తులు పంపిణీ చేసి, విందు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వెంకటాపూర్ తహసీల్దార్ శివ కుమార్, జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి కార్యాలయ సిబ్బంది రేణుక, ప్రజా ప్రతినిధులు, అధికారులు, క్రైస్తవ సోదరులు పాల్గొన్నారు.

## మట్టి పాత్రల్లో భోజనం ఆరోగ్యానికి మంచిది

**వెంకటాపూర్ ఎస్సై చల్ల రాజు**



వెంకటాపూర్, డిసెంబర్ 24, ప్రభాతవార్త : మట్టి పాత్రల్లో భోజనం ఆరోగ్యానికి మంచిదని వెంకటాపూర్ ఎస్సై చల్ల రాజు అన్నారు. వెంకటాపూర్ మండలంలోని వెళ్తర్లపల్లి క్రాస్ రోడ్ వద్ద ఆశాడపు దేవేందర్ ప్రజాపతి ఏర్పాటు చేసిన పల్లె రుచులు హోటల్‌ను ఆదివారం ఎస్సై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంతా స్టీలు మయమైన రోజుల్లో మట్టి పాత్రల్లో భోజనం వండి పెట్టడం ఎంతో అభినందనీయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో హోటల్ యజమాని ఆశాడపు దేవేందర్, నాయకులు కొంతం రాజన్న, మట్ల వాసుదేవ రెడ్డి, గుర్రాల శ్రీనివాస్ రెడ్డి, నరసింహా రెడ్డి, నాంపెల్లి ఐలయ్య పాల్గొన్నారు.

# పెద్దపల్లి పార్లమెంట్ బరిలో 'కాకా' మనువడు

- గడ్డం వంశీ కృష్ణా రాజకీయ అరంగేట్రం
- తాత ఆశయాల సాధనే ధ్యేయంగా ముందడుగు
- అరవై సంవత్సరాల రాజకీయాల బంధం
- కాంగ్రెస్ పార్టీలో వెల్లివిరిస్తున్న హర్షాభిషేకాలు



చందుర్తి, ప్రభాతవార్త.

పెద్దపల్లి పార్లమెంట్ నియోజక వర్గం నుంచి కేంద్ర మాజీ మంత్రి స్వర్గీయ జి.వెంకటస్వామి మనవడు జి.వంశీకృష్ణా రాజకీయ అరంగేట్రం చేయడానికి రంగం సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. హైదరాబాద్ నగరానికి చెందిన గడ్డం వెంకటస్వామి అలియాస్ గుడిసెల వెంకటస్వామి, ఈ ప్రాంతంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రేమ ఆప్యాయతతో పిలుచుకునే 'కాకా' పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులుగా 1989లో పోటీ చేసి అప్పటి వరకు పెద్దపల్లిని ఏలుతున్న తెలుగుదేశం పార్టీ ఆధిపత్యంపై అనూహ్యంగా గెలుపొందారు. పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులుగా రెండు పర్యాయాలు విజయ కేతనం పార్లమెంట్ పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజక వర్గాలలో కాంగ్రెస్ పార్టీకి నాయకునికి ఈ ప్రాంతంలో ఏకైక నాయకునిగా అందరికీ ఆప్తమిత్రుడుగా ఒక వెలుగు వెలిగారు. ఈ ప్రాంతంలో రాజకీయాలకు అతీతంగా జి. వెంకటస్వామిని అతిగా గౌరవం చేశారు. ఆయన కేంద్ర జౌళి శాఖ మంత్రిగా, ఆ తర్వాత కార్మిక శాఖ మంత్రిగా కేంద్ర ప్రభుత్వంలో కీలక పదవీ బాధ్యతలు నిర్వహించారు. ఆయన హయాంలోనే సింగరేణి కాలరీస్ సంస్థ పీకలలోతు నష్టాల ఊబిలో కూరుకుపోయి బిఐఎఫ్ఆర్ (బిఐఎఫ్ఆర్) ఖాతా లోకి పోయినప్పుడు కేంద్ర మంత్రిగా వెంకటస్వామి అప్పటి ప్రధాన మంత్రి పివి నర్సింహా రావు ప్రధాన మంత్రిగా ఉండగానే సింగరేణి సంస్థను కాపాడగలిగారు. ప్రధాన మంత్రి పివి. నర్సింహా రావుతో వెంకటస్వామికి ఉన్న చొరవ ఫలితంగా సింగరేణి సంస్థ ఈక్విటీ పెంపుదల చేశారు. పెంచిన వాటాదనంకు గాను ఆ రోజులలో 400 కోట్ల రూపాయలు ఇప్పించారు. దరిమిలా సింగరేణి సంస్థ బిఐఎఫ్ఆర్ గండం తప్పింది. కాకా వెంకటస్వామి చేసిన పనులలో ఇది పెద్ద మొత్తంలో ఆ రోజులలో సింగరేణిలో దాదాపుగా ఒక లక్షకు పైగా కార్మికుల సంఖ్య ఉండేది. అలాగే సింగరేణి కార్మికులకు వెంకటస్వామి కేంద్ర కార్మిక శాఖ మంత్రిగా థర్డ్ బెనిఫిట్‌గా పెన్షన్ స్కీం అమలు చేశారు. 1996 కంటే ముందు సింగరేణి కార్మికులకు పెన్షన్ స్కీమ్ లేదు. ఇదంతా పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులుగా కేంద్ర ప్రభుత్వంలో మంత్రిగా ప్రాతినిధ్యం వహించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు జి.వెంకటస్వామి ఈ ప్రాంతానికి కార్మిక నాయకునిగా కార్మికులకు తర తరాలు గుర్తుంచుకోవాలి. అలాగే వెంకటస్వామి, కాంగ్రెస్ పార్టీలో శాశ్వతమైన అఖిల భారత కాంగ్రెస్ కమిటీ సభ్యులుగా ఎఐసిసి సభ్యులుగా ఉన్నారు. దేశ రాజకీయాలలో ఆయన మార్కు ఉండేది. ఇందిరాగాంధీ అలాంటి అగ్ర నాయకులతో సత్సంబంధాలు కలిగి ఉండేది. కాకా అంటే ఆషా మాషి కూడా కాదు. ఈ రోజు హైదరాబాద్‌లో అప్పుడు గ్రామాల నుంచి వలస వచ్చిన కార్మికులు నిర్మించుకున్న వేలాది మంది పేద కార్మికుల ఇండ్లను తొలగించడానికి వస్తే అప్పుడు కార్మికుల పక్షాన నిలిచి దాదాపు 75వేల మంది కార్మికులకు ఆశ్రయం కల్పించారు. వెంకటస్వామి కాక రాజకీయ చరిత్ర రాస్తే రామాయణం, వింటే భారతం. అంతటి రాజకీయ చరిత్ర కలిగిన వెంకటస్వామి రాజకీయ వారసత్వంలో వస్తున్న జి.వంశీ కృష్ణ రాజకీయంగా అంతటి గొప్ప రాజకీయ నాయకుడు కావాలని పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలోని ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## సిఎం నిర్వహించిన సమావేశంలో పాల్గొన్న మంత్రి



పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

హైదరాబాద్‌లోని తెలంగాణ డాక్టర్ బిఆర్.అంబేద్కర్ సచివాలయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదివారం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఐటి, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, రామగుండం పోలీస్ కమీషనర్ రెమా రాజేశ్వరి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె.అరుణశ్రీ పాల్గొన్నారు

## పెద్దపల్లి ఎమ్మెల్యేను సన్మానించిన పెద్దపల్లి ఆర్యవైశ్య సంఘం



పెద్దపల్లి, ప్రభాతవార్త.

పెద్దపల్లి పట్టణంలోని ఆర్యవైశ్య భవన్‌లో పెద్దపల్లి ఎమ్మెల్యేగా ఎన్నికైన చింతకుంట విజయ రమణా రావును ఆదివారం పెద్దపల్లి ఆర్యవైశ్య సంఘం సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయ రమణా రావు మాట్లాడుతూ గెలుపు కోసం ఆర్యవైశ్య సంఘం వారి కృషి చాలా ఉందని అన్నారు. పెద్దపల్లి నియోజక వర్గంలోని ఆర్యవైశ్యులకు అన్ని రకాలుగా సహాయ, సహకారాలతోపాటు వైశ్య సంఘం అభ్యున్నతికి అన్ని విధాలుగా సహాయ, సహకారాలు అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాయకులు, ఆర్యవైశ్య సంఘం నాయకులు, మహిళలు, యువకులు తదితరులున్నారు.

# గోదావరిఖని అమ్మాయికి సెన్సార్ బోర్డు సభ్యురాలిగా అవకాశం

- అభినందించిన రామగుండం ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సింగ్
- సెన్సార్ బోర్డు సభ్యురాలిగా సిఫారస్సు చేసిన కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి, ఎంపీ బండి సంజయ్ కుమార్‌కు ధన్యవాదాలు తెలిపిన హరిప్రియ



గోదావరిఖని, ప్రభాతవార్త.

గోదావరిఖని హనుమాన్ నగర్‌కు చెందిన అమ్మాయి నాయిని హరి ప్రియను కేంద్ర ఫిలీం సెన్సార్ బోర్డు సభ్యురాలిగా కేంద్ర సమాచార శాఖ నియమించింది. ఈ మేరకు కేంద్ర సమాచార శాఖ మంత్రిత్వ శాఖ నుంచి ఆదేశాలు జారీ అయ్యాయి. నాయిని హరిప్రియ హైదరాబాద్‌లోని పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వ విద్యాలయంలో జర్నలిస్టు పోస్టు గ్రాడ్యూయేషన్ (పిజి) చేశారు. అలాగే హరిప్రియ హైదరాబాద్‌లో కొన్ని ఛానల్స్‌లలో జర్నలిస్టుగా పని చేశారు. కాగా నాయిని హరి ప్రియకు సెన్సార్ బోర్డు సభ్యులుగా నియామకం జరిగినందుకు రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ అభినందించారు. అలాగే ఇండియన్ జర్నలిస్టు యూనియన్ జాతీయ కౌన్సెల్ సభ్యులు నాయిని మధు నయ్య, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తగరం శంకర్, జిల్లా జర్నలిస్టు యూనియన్ అధ్యక్షులు ఎ.రవీందర్ రెడ్డి, కోశాధికారి సిరిమల్ల మధు తదితరులు హరిప్రియకు శుభాకాంక్షలు తెలిపారు. కాగా తన నియామకానికి సహకరించిన కేంద్ర మంత్రి, రాష్ట్ర బిజెపి అధ్యక్షులు జి.కిషన్ రెడ్డి, కరీంనగర్‌ఎంపీ బండి సంజయ్ కుమార్‌లకు హరిప్రియ ధన్యవాదాలు తెలిపారు.

## ఆకుల భూమయ్య మృతిపై సిట్టింగ్ జడ్జిచే విచారణ జరిపించాలి

పెద్దపల్లి, ప్రభాతవార్త.

ఆకుల భూమయ్య మృతిపై సిట్టింగ్ జడ్జిచే విచారణ జరిపించాలని పౌర హక్కుల సంఘం నాయకులు శ్రీపతి రాజగోపాల్, బందారి రాజలింగులు డిమాండ్ చేశారు. ఆకుల భూమయ్య వర్ధంతి సందర్భంగా కాచాపూర్ గ్రామంలో తెలంగాణ ప్రజా ఫ్రంట్, పౌర హక్కుల సంఘం నాయకులు ఆదివారం ఘననివాళి అర్పించారు. తెలంగాణ ప్రభుత్వం ఆకుల భూమయ్య హత్యపై హైకోర్టు సిట్టింగ్ జడ్జిచే న్యాయ విచారణ జరిపించి, దోషులను శిక్షించాలని డిమాండ్ చేశారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం, రాష్ట్రంలో గత బిఆర్ఎస్ ప్రభుత్వ ప్రజాస్వామిక వాదులు, మేధావులు, ప్రజా సంఘాల నాయకులపై మోపిన అక్రమ కేసులను ఎత్తివేయాలని, దేశ ద్రోహం వంటి చట్టాలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు గుమ్మడి కొమురయ్యతోపాటు తదితరులున్నారు.



## కార్మికుల ఉద్యోగ భద్రత,సింగరేణి సంస్థ పరిరక్షణ కోసం వి కార్మిక సంఘాల ఐక్య కూటమి గుర్తును గెలిపించండి

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



కార్మికుల ఉద్యోగ భద్రత, సింగరేణి సంస్థ పరిరక్షణ కోసం విప్లవ కార్మిక సంఘాల ఐక్య కూటమి గుర్తును గెలిపించాలని నాయకులు కోరారు. యైటింక్లయిన్ కాలనీలోని ప్రెస్ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నాయకులు ఐ.కృష్ణ, ఎం.శ్రీనివాస్, జి.రాములు మాట్లాడారు. సింగరేణి సంస్థ పరిరక్షణ, కార్మికుల ఉద్యోగ భద్రత కోసం విప్లవ కార్మిక సంఘాల ఐక్య కూటమి ఎన్నికల గుర్తు చక్రంలో సుత్తిని బలపరిచి గెలిపించాలని కార్మికులను కోరారు. విప్లవ కార్మిక సంఘాల ఐక్య కూటమిని బలపరచి గెలిపించాలని, తద్వారా బలమైన కార్మిక ఉద్యమ నిర్మాణానికి సమర శీల పోరాటాలకు అండగా నిలువాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు ఎస్.మల్లేష్, కె.విశ్వనాథ్, ఎం.రాయమల్లు, ఈ.నరేష్, బి.అశోక్, ఎం.దుర్గయ్య, ఈ.రామకృష్ణ, ఎం.కొమురయ్య, ఎస్.ప్రసాద్, ఐ.సాంబయ్య, కాంతయ్య, రాజయ్య, రాయపోశం తదితరులున్నారు.

## సింగరేణిలో రాజకీయ జోక్యాన్ని అరికడతాం

- ఎఐటియుసి రాష్ట్ర అధ్యక్షులు యూసుఫ్

గోదావరిఖని, ప్రభాతవార్త.

సింగరేణిలో ఎఐటియుసిని గెలిపిస్తే రాజకీయ జోక్యాన్ని అరికడతామని ఎఐటియుసి రాష్ట్ర అధ్యక్షులు యూసుఫ్, సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్యలు పేర్కొన్నారు. ఆదివారం గోదావరిఖని భాస్కర్ రావు భవన్‌లో జరిగిన ఎఐటియుసి ప్రెస్‌మీట్‌లో వారు పాల్గొని మాట్లాడారు. సింగరేణిలో గత పది సంవత్సరాలుగా టిబిజికెఎస్ యూనియన్ గుర్తింపు సంఘంగా ఉండటం వల్ల సింగరేణిలో రాజకీయ జోక్యం పెరిగి పోవటం వల్ల సంస్థ నిర్వీర్యం చెందిందని వారు తెలిపారు. ఈ నెల 27న జరిగే గుర్తింపు సంఘం ఎన్నికల్లో నక్షత్రం గుర్తుకు ఓటు వేసి ఎఐటియుసిని గెలిపించాలని కోరారు. సమావేశంలో నాయకులు మడ్డి ఎల్లాగౌడ్, కవ్వంపల్లి స్వామి, ఆరెల్లి పోషం, రంగు ఎనివాస్‌తోపాటు ఆఫీస్ బేరర్స్, ఫిట్ కార్యదర్శులు, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.



# విశ్వమానవ సౌభ్రాత్రానికి ప్రతీకగా అవతరించిన క్రీస్తు జీవితం అందరికి ఆదర్శం

**- ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి**

ప్రభాతవార్త- సుబేదారి:

పట్టణం లోని 58వ డివిజన్ వడ్డేపల్లిలోని ఇండియా పెంతకోస్టల్ చర్చిలో డివిజన్ అధ్యక్షుడు తాళ్లపెల్లి సుధాకర్, స్థానిక సీనియర్ కాంగ్రెస్ నాయకుడు అధ్యక్షుడు తాళ్లపల్లి సుధాకర్, స్థానిక సీనియర్ కాంగ్రెస్ నాయకుడు తాళ్లపల్లి రవీందర్ ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై



కేక్ కట్ చేసి సంబురాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా అందరికి ప్రీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రేమ, దయ, శాంతి మార్గాలను చూపిన క్రీస్తు బోధనలు స్పూర్తితో దేశవా సులందరు సు:ఖ శాంతులతో వర్ధిల్లాలని, విశ్వమానవ సౌభ్రాత్రానికి ప్రతీకగా అవతరించిన క్రీస్తు జీవితం అందరికి ఆదర్శమని జాతి, కులమతాలకు అతీతంగా క్రిస్మస్ ప్రపం చంలో అందరికి పండుగని వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తాళ్ళపల్లి విజయ్, తాళ్ళపల్లి మేరి, తాళ్ళపల్లి ప్రసన్న, బొచ్చు రాజ్‌కుమార్, ఎరాన్సికల్, ఎన్.లలితమ్మ, తాళ్ళపల్లి జయపాల్, ఫాథర్ కోర్నేల్, ఆదాం తదితరులు పాల్గొన్నారు.

# ఆర్యవైశ్యుల ఆధ్వర్యంలో వనసమారాధన మహోత్సవ వేడుక

మహబూబాబాద్,డిసెంబర్24,ప్రభాతవార్త

మహబూబాబాద్ మున్సిపాలిటి పరిధిలోని ఆర్యవైశ్యులు ఆదివారం జిల్లాలోని బయ్యారం మండలం బంగారిగూడెం శివారు మామిడితోటలో వనసమారాధన మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. నార్ల ప్రకాశ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్ హాజరై మాట్లాడుతూ ఇటీవల జరిగిన ఎన్నికల్లో సమయం తక్కువ ఉన్న నేపథ్యంలో నేను ఎవర్ని ప్రత్యక్షంగా కలువలేకపోయినా నన్ను ఆధరించి అత్యధిక మెజార్టీతో గెలిపించినందున ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నానని అన్నారు. ఎన్నికల్లో ఎమ్మెల్యేస్థాయి నాయకులు కాంగ్రెస్ నాయకుల ఇంటి దగ్గరకు వెళ్లి బెదిరించడం జరిగిందని అయినా ఎలాంటి బేది రింపులకు లొంగకుండా ఓటర్లకు నాకు ఓటు వేసి గెలిపించారని అన్నారు. చాపకింద నీరులా ఎవరికి తొచిన విధంగా వారు ప్రచారం చేసి ఎవరికి వారే తామె ఎమ్మెల్యే అభ్యర్థిగా నిలబడ్డామని పనిచేసి కాంగ్రెస్ పార్టీని అత్యధిక మెజార్టీతో గెలిపించారన్నారు. ఆర్యవైశ్య లందరు సంఘటితంగా ఉంటేనే సమస్యలు పరిష్కారమవుతాయని అన్నారు.



అనంతరం ఎమ్మెల్యే మురళీనాయక్ దంపతులను ఆర్యవైశ్యులు గజమాలతో ఘనంగా సత్క రించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సతీమణి ఉమ, చిందిరాల జ్ఞానేశ్వర్, బోనగిరి ప్రసాద్, గుప్తా, సదాశివుడు పాల్గొన్నారు.

# విద్యార్థుల తల్లిదండ్రుల ఆందోళన

**-ముక్కిపోయిన బియ్యం, కుళ్లిన కూరగాయాలతో విద్యార్థులకు భోజనం**

**-గురుకుల ప్రిన్సిపాల్‌ను సస్పెండ్ చేయాలని ధర్నా**

రేగొండ, డిసెంబర్ 24, ప్రభాతవార్త

గురుకుల పాఠశాలలో తమ పిల్లలకు పురుగుల అన్నం పెడుతున్నారని ఆరోపిస్తూ ఆదివారం రేగొండ మండలకేంద్రంలోని మహాత్మజ్యోతిబాపూలే బాలుర పాఠశాల ముందు పరకాల భూపాలపల్లి ప్రధాన రహదారిపై విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన నిర్వహించారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లాకేంద్రంలో నిర్వహించాల్సిన మహాత్మా జ్యోతిరావు పూలే బాలుర గురుకుల పాఠశాలలను మండలకేంద్రంలోని ఓప్రయివేటు పాఠశాలలో నిర్వహిస్తున్నారు. 5వ తరగతి నుంచి 10వ తరగతి వరకు విద్యను అభ్యసిస్తుండగా సుమారు 450మంది బాలురు ఉన్నారు. ఆదివారం తమ పిల్లలను చూచిపోదామని వచ్చిన తల్లిదండ్రులకు ముక్కిపోయిన బియ్యంతో అన్నం వండుతున్నారని, పురుగు పట్టిన కూరగాయలతో కూరలు వండుతున్నారని విద్యార్థులు ఫిర్యాదు చేశారు. వారం రోజుల క్రితం గురుకుల పాఠశాలలో చదువుతున్న 7వ తరగతి విద్యార్థి కార్తీక్‌కు కాలికి గాయమైన విషయం విద్యార్థి తల్లిదండ్రులకు చెప్పకుండా పాఠశాల ప్రిన్సిపాల్ ఉపాధ్యాయులు నిర్లక్ష్యం చేశారని విద్యార్థ తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేశారు. విద్యార్థుల తల్లిదండ్రులకు ఫిర్యాదు చేయడంతో ఆగ్రహించిన తల్లిదండ్రులు గురుకుల పాఠశాల ముందు ప్రధాన రహదారిపై బైఠాయించి,ఇ ఆందోళన చేపట్టారు. అన్నంలో, కూరల్లో పురుగులు వస్తున్నాయని, ఆరోగ్య సమస్యలు ఏర్పడితే ప్రిన్సిపాల్ షీలా రమణి ఏమాత్రం పట్టించుకోవడంలేదని విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపించారు.



అన్నంలో, పురుగుల్లో బియ్యం వస్తున్నాయని, ఆరోగ్య సమస్యలు ఏర్పడితే ప్రిన్సిపాల్ షీల రమణి ఏమాత్రం పట్టించుకోవడం లేదని విద్యార్థుల తల్లిదండ్రుల ఆరోపించారు. ట్రాఫిక్ జామ్ కావడంతో రెండవ ఎస్ఐ మాధవ్ ధర్నా వద్దకు వచ్చి ప్రిన్సిపాల్‌తో మాట్లాడుతునని, ఉన్నతాధి కారులకు చేశారు. కాగా విద్యార్థుల తల్లిదండ్రులకు సమాధానం చెప్పి ధర్నాని విరమింపచేశారు. విద్యార్థుల తల్లిదండ్రులు మాట్లా డుతూ.. ప్రిన్సిపాల్ శీలరమణిని వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. గురుకుల పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు నాణ్య మైన విద్యను అందించాలని కోరారు. ఉన్నతాధికారులు విచారణ చేపట్టి గురుకుల పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని, గుణాత్మకమైన విద్యను అందించాలని కోరారు. ఉన్నతాధికారులు విచారణ చేపట్టి గురుకుల పాఠశాలలో కూరగాయాల కాంట్రాక్టర్‌ని, క్యాటరింగ్ కాంట్రాక్టర్‌ను తొలగించాలని డిమాండ్ చేశారు. ఈవిషయమై ప్రిన్సిపాల్ షీల రమణిని వివరణ కోసం యత్నించగా అందుబాటులోకి రాలేదు.

# ప్రభుత్వం అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

**-మహాముత్తారం టీజిబి మేనేజర్ సంతోష్**

మహాముత్తారం, డిసెంబర్ 24, ప్రభాతవార్త

మండలంలోని పెగడపల్లి, బోర్లగూడెం గ్రామాల్లో కేంద్ర ప్రభుత్వ అందిస్తున్న పథకాలను అందరూ సద్వినియోగం చేసుకోవాలని తెలంగాణ బ్యాంకు మేనేజర్ సంతోష్ కోరారు. వికసిత భారత్ సంకల్ప్ యాత్రలో భాగంగా మహాముత్తారం మండలం పెగడపల్లి, బోర్లగూడెం గ్రామ పంచాయతీలలో నిర్వహించారు. ఈకార్యక్రమంలో ప్రతి ఒక్కరికి కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న పథకాలు ప్రజలకు చేరవలసిన అవసరం ఉందన్నారు. ఉపాధి కల్పనా కోసం అనేక రకాలైన రుణాలని బ్యాంకు కేంద్రం అందిస్తుందన్నారు. ఉపాధి కల్పన కోసం అనేక రకాలైన రుణాలని బ్యాంకు కేంద్రం అందిస్తోందన్నారు. మండలంలోని అన్ని రకాల అధికారులు పాల్గొని కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న పథకాల గురించి వివరించారు.

ఈకార్యక్రమంలో పశువైద్య శాస్త్రవేత్త సాయి కిరణ్, వ్యవసాయ విస్తరణాధికారి అస్మా, టీజీబి ఎఫ్.ఒ రోహన్, సిఎఫ్ఎల్ కౌన్సిలర్ బాలకృష్ణ, రాజేష్, హెల్త్ డిపార్ట్‌మెంట్, అంగన్‌వాడీ టీచర్లు, సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.




# బాదితునికి సీఎం రిలీఫ్‌ఫండ్ అందించిన ఎమ్మెల్యే నాయిని

ప్రభాతవార్త- సుబేదారి:



హన్మకొండ 57వ డివిజన్ సమ్మయ్యనగర్‌కు చెందిన పి.రాజేష్‌కి కిడ్నీ చెడిపోగా అతను కిడ్నీ ట్రాన్స్‌ప్లాంటేషన్ కొరకు నిమ్స్ హాస్పిటల్‌లో చికిత్స నిమిత్తం చేరడం జరిగింది. హాస్పిటల్ వైద్యులు కిడ్నీ డోనర్ అయిన అతని తండ్రి పి.సత్యనారాయణ, తనయుడికి కిడ్నీ ట్రాన్స్ ప్లాంటేషన్ కొరకు 10లక్షల ఖర్చు అవుతాయని డాక్టర్ చెప్పటంతో బాధితులు స్థానిక ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డిని కలిసి తన సమస్యను విన్నవించగా వెంటనే వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్‌రెడ్డి స్పందించి రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లి ముఖ్యమంత్రి సహాయనిధి రూ.5లక్షల వైద్య ఖర్చుల కొరకు మంజూరు చేయించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బంక సరళ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బంక సంపత్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# క్రిస్మస్‌ను ప్రతి ఒక్కరు సంతోషంగా జరుపుకోవాలి

**- ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి**



నర్సంపేట, డిసెంబర్ 24, ప్రభాతవార్త

ప్రభువైన యేసు క్రీస్తు జన్మదినాన్ని పురస్కరించుకొని క్రిస్మస్‌వేడుకలు ప్రతి ఒక్కరు సంతోషంగా జరుపుకోవాలని ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. ఆదివారం నర్సంపేట నియోజకవర్గ ప్రజలకు ఎమ్మెల్యే క్రిస్మస్ శుభా కాంక్షలు తెలిపారు. ప్రజలందరు సుఖ శాంతులతో, ఆయురా రోగ్యాలతో ఆనందంగా జీవించాలని, యేసు క్రీస్తు చల్లని దీవెనలు ప్రజలకు ఎల్లప్పుడు మెండుగా ఉండాలని ఆకాంక్షించారు. నిరుపేదలు పండుగను ఘనంగా జరుపు కునేందుకు ప్రభుత్వం క్రిస్మస్ బహుమతులు అంద జేసి నట్లు వారు తెలిపారు.

# కేంద్ర ప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహన

లింగాలఘణపురం, డిసెంబరు 24 ప్రభాతవార్త :

భారత్ వికసిత సంకల్ప యాత్రలో భాగంగా ఆదివారం లింగాలఘణపురం, కొత్తపల్లి గ్రామాల్లో కేంద్ర ప్రభుత్వ పథకాలు అయిన పీఎం జన్‌ధన్ యోజన, సురక్ష యోజన, ముద్ర యోజన వంటి ఇంకా అనేక కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించి అందరూ సద్విని యోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్‌బీఐ కౌన్సిలర్ రవివర్మ, ప్రశాంత్, ఏపీజీవీబీ క్షేత్రసహాయకులు వీరాంజనేయులు, సీసీ శ్రీకాంత్‌రెడ్డి, డాక్టర్ కిరణ్, సర్పంచ్‌లు విజయ్ మనోహర్, తుంగ స్రవంతి, పంచాయతీ కార్యదర్శి సంతోషి, ఏఎన్ఎం, వీఏఏలు, తహరబేగం, స్వాతి, పద్మ, బాబు, రేఖ, ఆశా కార్యకర్తలు శ్రీదేవి, మహిళలు గ్రామ ప్రజలు హాజరయ్యారు.

# మొక్కలు నాటుదాం.. కాలుష్యాన్ని నివారిద్దాం

మహబూబాబాద్, ప్రభాతవార్త



ప్రజ లందరు తప్పని సరిగా మొక్కలు నాటి కాలుష్యాన్ని నివా రించాలని ప్రజా హృదయ స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థా పకుడు, హరిత మిత్ర అవార్డు గ్రహీత దైద వెంకన్న అన్నారు. మహ బూబాబాద్ ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్‌ను కలసి మొక్కను బహుకరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే భావితరాల కోసం ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని అన్నారు. మొక్కలు నాటడమే కాకుండా వాటిని సంరక్షించే బాధ్యత కూడా తీసుకోవాలన్నారు. రోజురోజుకు పెరిగిపోతున్న కాలుష్యాన్ని నివారించాలంటే మొక్కలు నాటడమే సరైన మార్గమన్నారు. ఆయన వెంట మాదరబోయిన యాకన్న, దిలీప్ తదితరులు ఉన్నారు.

# ప్రజా పాలనపై ఫోకస్

**28 నుంచి ప్రత్యేక సభల నిర్వహణ**
**100 రోజుల్లో 6గ్యారంటీలు**
**ప్రజా సమస్యలే ప్రధాన ఏజెండా**
**కలెక్టర్లతో సిఎం రేవంత్, డిప్యూటీ సిఎం భట్టి భేటీ**
**ఆరు హామీల అనుమతులపై సుదీర్ఘ చర్చ**
**కలెక్టర్ల అభిప్రాయాలు, ఫీడ్‌బ్యాక్ సేకరణ,**
**రేషన్ కార్డుల సవరణలు, కొత్త కార్డుల జారీపై చర్చ**
**కౌలు రైతుల సమస్యలపై ఫోకస్**
**అర్హులకు పథకాలు అందేలా చర్యలు**
**తొలిసారి కలెక్టర్లతో భేటీలో సిఎం కీలక నిర్ణయాలు**

*ప్రభాతవార్త ప్రతినిధి, వరంగల్*

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో డాక్టర్ బిఆర్.అంబేద్కర్ తెలంగాణ సచివాలయంలో కలెక్టర్లు, సిపిలు, ఎస్‌పిల సమావేశం ఆదివారం



జరిగింది. ఈ భేటీకి ఉప ముఖ్యమంత్రి మల్లు



భట్టి విక్రమార్క, మంత్రులు సిఎస్ శాంతికుమారి, డిజిపి రవి గుప్తా, వివిధ శాఖల ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు, ముఖ్య కార్యదర్శులు, ఇతర ఉన్నతాధి కారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సిఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ ప్రజా సమస్యలపై ప్రధానంగా చర్చించారు.



ప్రభుత్వం తీసుకున్న అభివృద్ధి కార్యక్రమాలు, ఆరు గ్యారంటీల అమలుపై అధికారుల నుంచి ఫీడ్ బ్యాక్ తీసుకున్నారు. అమలులో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, చర్యలపై సుదీర్ఘంగా చర్చించారు. అంతేకాకుండా కౌలు రైతుల ఇష్యూపై కూడా పెద్ద ఎత్తున చర్చ జరిగినట్లు తెలుస్తోంది. ఇక 28 నుంచి జనవరి 6 వరకు ప్రజా పాలన ప్రోగ్రాములు ఉంటాయని, రాష్ట్రం లోని అన్ని గ్రామాలు, మున్సిపల్ వార్డులోని సభలు నిర్వహించాలన్నారు. ఈ సభలు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు, మధ్యాహనం 2 నుంచి సాయంత్రం 5 వరకు నిర్వహించేలా ప్లాన్ చేయాలని కలెక్టర్లకు, ఉన్నతాధికారులకు సూచించారు. అనంతరం సిఎం రేవంత్ రెడ్డి ప్రజాపాలన నిర్వహణకు, మంత్రులకు జిల్లా ఇన్‌చార్జీలుగా నియమించారు. ఉత్తమ్ కుమార్ రెడ్డి కరీంనగర్, దామోదర రాజనరసింహా మహబూబ్ నగర్, పొంగులేటి శ్రీనివాసరెడ్డి వరంగల్, కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఖమ్మం, దుదిళ్ల శ్రీధర్‌బాబు రంగారెడ్డి, పొన్నం ప్రభాకర్ హైదరాబాద్, కొండా సురేఖ మెదక్, సీతక్క అదిలాబాద్, తుమ్మల నాగేశ్వరరావు నల్గొండ, జూపల్లి కృష్ణారావు నిజామాబాద్ గా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సమావేశంలో సహచర మంత్రులతో పాటు మంత్రి కొండా సురేఖ, వరంగల్ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య, సిపి అంబర్ కిశోర్ ఝా, వరంగల్ కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషా, ఉన్నతాధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సామాన్య ప్రేక్షకులను నిలువు దోపిడీ చేస్తున్న సినిమా టాకీస్‌లు

**నిబంధనలకు విరుద్ధంగా మాల్స్‌లో టికెట్ ధరలు పెంపు**
**పట్టించుకోని సంబంధిత ఉన్నతాధికారులు**

*ప్రభాతవార్త ప్రతినిధి, వరంగల్*

గ్రేటర్ వరంగల్ మహా నగరంలో కొత్త సినిమా విడుదల అయిందంటే చాలు సినిమా ప్రేక్షకులు నిలువు దోపిడీ ఇచ్చుకోవాల్సిందే. సామాన్య ప్రజలు, మధ్య తరగతి కుటుంబం ఓ కొత్త సినిమా చూడాలనుకుంటే వారి పర్సు ఖాళీ అయినట్లు అంతేకాకుండా సామాన్య కుటుంబం 15 రోజుల ఇంటి గాసం వదులుకోవాల్సిందే. నగరంలో మాల్స్ లో ఒక్కో సినిమాకు ఒక్కో రేటు, ఇక థియేటర్లలోను టిక్కెట్ల రేట్లు విచ్చల విడిగా పెంచుతూ ప్రభుత్వం నిబంధనలను తుంగలో తొక్కి ఒకథియేటర్‌లో రెండు లేదా మూడు రకాల రేటు ఉండే టిక్కెట్ల ధరలు కొత్త సినిమా రాగానే పెద్ద సినిమా లని రేటు విపరీతంగా పెంచి విచ్చలవిడిగా దండుకుంటున్నారని ప్రజలు గగ్గోలు పెడుతున్నారు. ఇటీవల విడుదలైన సలార్ సినిమానే ఉదాహరణ. ఈ సినిమాకు థియేటర్ల నుంచి సినిమా మాల్స్ వరకు రూ.250. రూ.410. అదే లైన్‌లో నెట్ సర్వీస్‌ఛార్జ్ 30 ఎక్కువ మొత్తంలో ప్రేక్షకుల నుండి దోచుకుంటున్నారు. అంతేకాకా ఈ లాభాలు సరిపోనట్టుగా సినిమా మధ్యలో ఇంటర్వెల్‌లో ఏమన్నా తిందామంటే డబుల్, త్రిబుల్ రేట్లతో ఎటువంటి క్వాలిటీ ప్రమాణాలు లేని






అపరిశుభ్రత నడుమ తిను బండారాలను అమ్ముతున్నారని అనేక విమర్శలు వినవ డుతున్నాయి. ఈ నిబంధనలకు విరుద్దంగా థియేటర్లలో చాలా కాలంగా వెహికల్‌పార్కింగ్ ఫ్రీ అయినా కూడా టూ వీలర్‌కి రూ. 20 చొప్పున ముక్కుపిండి మరీ వసూలు చేస్తున్నారని చాలా కాలంగా ప్రజలు మొర పెట్టుకుంటున్నా సబంబంధిత అధికారులు ఏ మాత్రం పట్టించుకోవడం లేదు. ముఖ్యంగా నగరంలోని కొన్ని థియేటర్లలో ఏ మాత్రం శుభ్రత పాటించడం లేదు. టాయిలెట్‌లు కూడా శుభ్రంగా ఉండడం లేవని ప్రేక్షకులు మండి పడుతున్నారు. ఇకనైనా నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న థియెటర్లు, మాల్స్ పై సబంధితాధికారులు చర్యలు తీసుకోవాలని ప్రేక్షకులు కోరుతున్నారు.

# సంరక్ష హస్పిటల్లో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

**ఎండి దిడ్డి శ్రవణ్ కుమార్**

*ప్రభాతవార్త ప్రతినిధి, వరంగల్*

ప్రపంచ మానవాళికి శాంతి, ప్రేమ సందేశం అందించిన కరుణామయుడు ఏసు క్రీస్తు అని ఆయన స్ఫూర్తితో ప్రజల పట్ల సంరక్ష హస్పిటల్‌క వచ్చే రోగుల పట్ల సేవా నిరతిలో వైద్యసేవలు అందించాలని సంరక్ష హస్పిటల్స్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ దిడ్డి శ్రవణ్ కుమార్ పిలుపునిచ్చారు. వరంగల్ నగరంలోని సంరక్ష సూపర్ స్పెషాలిటీ హస్పిటల్‌లో సెమీ క్రిస్మస్ వేడుకలు ఆసుపత్రి మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ శ్రవణ్ కుమార్, మెడికల్ డైరెక్టర్ డాక్టర్ అజిత్ మహమ్మద్ ఆధ్వర్యంలో ఆదివారం రంగంపేట ప్రెసిడెంట్ సీనియర్ ఫాదర్ ఎల్లయ్య క్రిస్మస్ సందేశాన్ని అందించారు. అనంతరం కొవ్వొత్తులు వెలిగించి క్రీస్తు నామముతో ప్రార్థన చేశారు. కేక్‌కట్ చేసి క్రిస్మస్ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కులాలకు, మతాలకు అతీతంగా సంరక్ష ఆస్పత్రి కుటుంబ సభ్యులందరూ అన్ని పండుగలు సమిష్టిగా నిర్వహించడం సంరక్ష ఆస్పత్రి ప్రత్యేకత అని తెలిపారు. అనంతరం ఆస్పత్రి యాజమాన్యం సంఘ కాపురులకు, సిబ్బందికి క్రిస్మస్ కానుకలను అందించి వారికి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఆర్ఎంఒ డాక్టర్ బందెల మోహన్‌రావు, డాక్టర్ లక్ష్మీ దీపక్, కె.ప్రమీద, డాక్టర్ ఆర్.శ్రావణ్, డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ పోలా నటరాజ్, డాక్టర్ ఉషారాణి, డాక్టర్ కస్తూరి ప్రమీల, డైటిషిన్ సరిత, హస్పిటల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.





## వరంగల్ వార్త

# ఉమ్మడి వరంగల్ జిల్లా సీనియర్ బాల్ బ్యాడ్మింటన్ మెన్ అండ్ ఉమెన్ టీమ్స్

*ప్రభాతవార్త- సుబేదారి:*



హనుమకొండ జేఎస్ఎస్ గ్రౌండ్స్ ఈ నెల 16వ తేదిన నిర్వహించిన ఉమ్మడి వరంగల్ జిల్లా బాల్ బ్యాడ్మింటన్ జట్లను ఎంపిక చేశారు. ఈ మెన్ ఉమెన్ జట్టు హైదరాబాద్‌లో 23వ ఆదివారం రోజు నుంచి జరిగే 69వ తెలంగాణ సీనియర్ ఇంటర్ డిస్ట్రిక్ బాల్ బ్యాడ్మింటన్ చాంపియన్‌షిప్‌లో పాల్గొన్నాయి. ఈ జట్లకు బాల్ బ్యాడ్మింటన్ అర్జున అవార్డు గ్రహిత అర్జున పిచ్చియ్య కూతురు పీఈటీ హేమలత జట్లకు ట్రాక్ షూస్, టిషర్ట్స్ ను వరంగల్ జిల్లా సెక్రటరీ బీ.వీరన్న ఆధ్వర్యంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ ఈశ్వర్‌కుమార్, అసోసియేషన్ సభ్యులు పులేందర్‌రెడ్డి, సాంబయ్య పాల్గొన్నారు.

# 26న సిపిఐ ఆవిర్భావ వేడుకలు

*ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:*



ఈ నెల 26న కమ్యూనిస్టు పార్టీ(సిపిఐ) 99వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలను హనుమకొండలో ఘనంగా నిర్వహించనున్నట్లు సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి తెలిపారు. పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా హనుమకొండలోని వెయ్యి స్తంబాల దేవాలయం నుండి పబ్లిక్ గార్డెన్ వరకు భారీ ప్రజా ప్రదర్శన నిర్వహించినట్లు తెలిపారు. అనంతరం పబ్లిక్ గార్డెన్‌లో ఆవిర్భావ దినోత్సవ సభ జరుగుతుందని, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తక్కళ్లపల్లి శ్రీనివాసరావు హాజరు కానున్నట్లు తెలిపారు. ఈ ప్రదర్శన, సభకు జిల్లా వ్యాప్తంగా పార్టీ, ప్రజా సంఘాల కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరుకావాలని బిక్షపతి కోరారు.


# నింధితుడి కోసం పోలీసుల గాలింపు చర్యలు

*ప్రభాతవార్త- బాలసముద్రం:*



పోలీస్ రికార్డులో మోస్ట్ వాంటెడ్ పర్సన్‌గా పరారీలో ఉన్న నిందితుడు బల్సుకూరి వినయ్ రిచ్ కోసం ప్రత్యేక గాలింపు చర్యలు చేపట్టినట్లు ఇన్‌స్పెక్టర్ తుమ్మ గోపి తెలిపారు. ఆదివారం నిందితుడు వినయ్ ఫోటోను మీడియాకు విడుదల చేశారు. క్రిమినల్ కేసుల్లో నిందితుడైన ఇతని ఆచూకి తెలిసిన వారు పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. నిందుతుడు జయగిరి, హసన్‌పర్తి, మడికొండ, వంగపహాడులో గల డ్రగ్స్ రాకెట్‌లో సంబంధం ఉన్న వ్యక్తులతో పరిచయం ఉన్నట్లు అనుమానిస్తున్నారు. మోస్ట్ వాంటెడ్ క్రిమినల్ వినయ్ సమాచారం తెలిసిన వారు హసన్‌పర్తి ఇన్‌స్పెక్టర్ ఫోన్ నెంబర్ 8712685124కు సమాచారం అందించి నిందితుడిని పట్టుకోవడంలో సహకరించాలని ఇన్‌స్పెక్టర్ గోపి కోరారు.

జనగామ వార్త



# ఆటోకార్మికులు ఉపాధిరక్షణకు పోరాడాలి

**- ఆటోయూనియన్ రాష్ట్ర అధ్యక్షులు వేముల మారయ్య**

*జనగామ టౌన్, డిసెంబరు 24 ప్రభాతవార్త :*

ఆటోకార్మికులు మేల్కొని ఉపాధి రక్షణకోసం పోరాడాలని ఆటోయూనియన్ రాష్ట్ర అధ్యక్షులు వేముల మారయ్య పిలుపునిచ్చారు. రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిన మహాలక్ష్మీ పథకం పేరుతో ఉచిత బస్సు పేరుతో తీవ్రంగా నష్టపోతున్న ఆటో కార్మికుల సమస్యలపై కేటీఆర్ ఆదేశాల మేరకు రాష్ట్ర ఆటో యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు వేముల మారయ్య ఆధ్వర్యంలో రాష్ట్ర బృందం సర్వే నిర్వహించారు. జిల్లాకేంద్రంలోని వివిధ ఆటో అడ్డాలపై ఆటో యూనియన్ ఉపాధ్యక్షులు యండి.అంజద్ ఆధ్వర్యంలో సమగ్ర సర్వే నిర్వహించారు. ఈసందర్భంగా వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. అనంతరం యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు మారయ్య, బీఆర్‌టీయు జిల్లా అధ్యక్షులు వేముల నర్సింగం మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఉచిత బస్సు పేరుతో తెచ్చిన పథకంతో రాష్ట్ర వ్యాప్తంగా లక్షలాది మంది ఆటో



కార్మికుల కుటుంబాలు ఉపాధి కోల్పోయి రోడ్డున పడ్డారని ఆవేదన వ్యక్తంచేశారు. ఒక పక్క కేంద్ర ప్రభుత్వం మోటారు కార్మిక వ్యతిరేక కార్మిక చట్టాలు, మరొపక్క ఫైనాన్స వారి వేధింపులు ఇలా ఆటో కార్మికులు ఎన్నో సమస్యలతో కొట్టుమిట్టాడుతు బతుకుబండి లాగుతున్నారన్నారు. కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం కార్మికులకు మేలు చేయకపోయినా కీడు చేయదని నమ్మినట్లు, కానీ మూలిగే నక్కమీద తాటిపండు పడ్డట్టు కాంగ్రెస్ తన నిజ స్వరూపాన్ని బయట పెట్టిందని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. కాంగ్రెస్ ప్రభుత్వం అనాలోచిత విధానాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆటో కార్మికులకు జీవనభృతి కింద నెలకు రూ.15వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అర్హత కలిగిన ఆటోడ్రైవర్లను ఆర్‌టీసీ డ్రైవర్లుగా, హెల్పర్లుగా తీసుకోవాలని, ఆటో సేవలను ప్రభుత్వ సంస్థల్లో ఉపయోగించుకోవాలని, ఆటో మీటర్‌రేట్లు పెంచాలని డిమాండ్‌చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే ఈ విధానాన్ని వెనక్కి తీసుకోకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఆటో కార్మికులను సమీకరించి పెద్దఎత్తున ఉద్యమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రమేష్, కృష్ణ, దాసరి పరుశరాములు, మోహిన్, అస్లాం, సర్వర్, సులేమాన్, ఆరిఫ్ తదితరులు పాల్గొన్నారు.

## ముస్తాబైన చర్చీలు

*రఘునాథపల్లి, డిసెంబరు 24 ప్రభాతవార్త :*



క్రిస్టమస్ పండుగను పురస్కరించుకుని మండలకేంద్రంతోపాటు ఆయా గ్రామాల్లోని చర్చిలు ముస్తాబయ్యాయి. ఈనెల 25న (సోమవారం) యేసుక్రీస్తు జన్మదినం పురస్కరించుకుని మండలకేంద్రంలోని హైదరాబాద్ - వరంగల్ జాతీయ రహదారిపైగల లూర్దుమాత చర్చిని కలర్‌ఫుల్ లైటింగ్‌తో అలంకరించి యేసుక్రీస్తు పశువుల పాకలో పుట్టిన చిత్రాలతో పాటు దేవదూతలు, యేసుక్రీస్తును చూడడానికి తూర్పుదేశం నుంచి వచ్చిన జ్ఞానుల చినరతాలను భక్తులు తిలకించే విధంగా ఏర్పాటు చేశారు. నేడు ఉదయం చర్చిల్లో ఫాదర్, ఫాస్టర్ల ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు చేయనున్నారు.

## యువత స్వయం శక్తితో ఎదగాలి

**- ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి**

**- ఎస్ఐ రఘుపతి**

*రఘునాథపల్లి, డిసెంబరు 24 ప్రభాతవార్త :*



యువత స్వయం శక్తితో ఎదిగి సమాజంలో ఉన్నత స్థితికి ఎదగాలని ప్రతీ డ్రైవర్ ట్రాఫిక్ నిబంధనలు పాటించి డ్రైవింగ్‌చేస్తూ సురక్షితంగా గమ్యానికి చేరాలని ఎంపీపీ మేకల వరలక్ష్మి జడ్పీటీసీ బొల్లం అజయ్, ఎస్ఐ రఘుపతి అన్నారు. మండలకేంద్రంలో ఆదివారం టూర్ అండ్ ట్రావెల్స్‌ను ప్రారంభించారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ వాహనం కలిగి ఉన్న ప్రతీ ఒక్కరు డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలన్నారు. మద్యం సేవించి వాహనం నడుపరాదని, ఏదైనా ప్రమాదాలు జరిగితే మనపై ఆధారపడి ఉన్న కుటుంబ సభ్యులు అనాథలుగా మిగులుతారని, దీనిపై అవగాహన కలిగి ఉండాలన్నారు. ట్రావెల్స్‌కు వచ్చే ప్రయాణీకులపట్ల డ్రైవర్లు మర్యాదగా నడుచుకుంటు వారిని గమ్యస్థానాలకు చేర్చాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ వై.కుమార్‌గౌడ్, నాయకులు నామాల బుచ్చయ్య, కొయ్యడ మల్లేశ్, కావటి యాదగిరి, విజయభాస్కర్‌రెడ్డి, సందీప్‌రెడ్డి, రేస్‌కుమార్, గుడి రాంరెడ్డి, కోళ్ల రవిగౌడ్, వివిధ గ్రామాల డ్రైవర్లు, ఓనర్లు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి అండగా నిలిచిన సర్పంచ్

*దేవరుప్పుల, డిసెంబరు 24 ప్రభాతవార్త :*

దేవరుప్పుల మండలం ధరావత్ తండా గ్రామం చింతబాయి తండాలో కునుసోతు మధుకర్-మంజుల, లక్ష్మణ్-సుజాత ఇల్లు శనివారం రాత్రి గ్యాస్ లీకేజీతో దగ్ధమైన సంఘటనపట్ల పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి ఆదేశాల మేరకు ఆదివారం వారికి నిత్యావసర సరుకులను సీతారాంపురం గ్రామసర్పంచ్ రెడ్డిరాజుల రమేష్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వార్డుసభ్యులు నిమ్మల గణేష్, ఆలకుంట్ల ప్రవీణ్, చింత శ్రీకాంత్, ధరావత్ తండా గ్రామశాఖ అధ్యక్షుడు ధరావత్ రవీందర్, యూత్ అధ్యక్షుడు కిరణ్, సావిత్రి, కీమానాయక్, దేవానాయక్, తుక్యనాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 26న ఎన్ఎంఆర్ గార్డెన్స్‌లో పెన్షనర్స్‌డే వేడుకలు

*జనగామ టౌన్, డిసెంబరు 24 ప్రభాతవార్త :*

జనగామ జిల్లాకేంద్రంలో ఈనెల 26న(మంగళవారం) పెన్షనర్స్ డే వేడుకలను ఎన్ఎంఆర్ గార్డెన్స్‌లో (సూర్యాపేట రోడ్డులోని కలెక్టర్ కార్యాలయం పక్కన) నిర్వహించడం జరుగుతుందని టీఎస్‌జిఆర్ఇఎ జనగామ జిల్లా, మండల శాఖ నిర్వాహకులు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. 26న ఉదయం 9.45గంటల నుంచి 10.45గంటల వరకు శరత్ ఐ ఆస్పత్రి వారిచే ఉచిత కంటి పరీక్షలు నిర్వహించబడునని తెలిపారు. ఉదయం 10.45నుంచి 11గంటల వరకు రిజిస్ట్రేషన్ కార్యక్రమం ఉంటుందని, 11గంటల నుంచి కార్యక్రమాలు నిర్వహించబడుతాయని పేర్కొన్నారు. వేడుకల ఎజెండాలో అతిథులను వేదికపై ఆహ్వానించడం, జ్యోతిప్రజ్వలన, డీఎస్ నకారా గురించి ప్రసంగం, మరణించిన సర్వీస్, కుటుంబ పెన్షనర్లకు సంతాపం, వక్తలచే ప్రసంగాలు, సర్వీస్, ఫ్యామిలీ పెన్షనర్లకు సన్మానంతోపాటు అతిథులకు కూడా సన్మాన కార్యక్రమం ఉంటుందన్నారు. అదేవిధంగా వేడుకల్లో భోజన వసతి ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కాగా, టీఎపి ఫోలియో ద్వారా లైఫ్ సర్టిఫికెట్ ఉచితంగా చేయబడునని, పెన్షనర్లు వేడుకలకు అధికసంఖ్యలో పాల్గొని పెన్షనర్స్‌డే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## సెంట్రల్‌బోర్డ్ ఆఫ్ ఫిలిం సర్టిఫికేషన్ సలహా కమిటీ బోర్డు మెంబర్‌గా కోటి

*కొడకండ్ల, డిసెంబరు 24 ప్రభాతవార్త :*



మండలకేంద్రానికి చెందిన సుంకరనేని కోటేశ్వర్ ను సెంట్రల్‌బోర్డ్ ఆఫ్ ఫిలిం సర్టిఫికేషన్ సలహా కమిటీ బోర్డు మెంబర్‌గా నియమించినందుకు హృదయ పూర్వక ధన్యవాదాలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తనకు ఇచ్చిన ఈ బాధ్యతలను సమర్థవం తంగా నిర్వహిస్తానని, తన నియామ కానికి సహకరించిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు, కేంద్ర మంత్రి వర్యులు అయిన కిషన్‌రెడ్డి, జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్, జిల్లా అధ్యక్షులు ఆరుట్ల దశమంత్‌రెడ్డి, జిల్లా పూర్వ ఇన్‌చార్జి పాపన్న, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కేవీఎల్ఎన్.రెడ్డి, జిల్లా ఇన్‌చార్జి యాస సీతన్న, రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులకు కృతజ్ఞతలు తెలియచేశారు.

## కుల అభివృద్ధికోసం ఏర్పడిన పెరిక కోఆపరేటీవ్ సొసైటీ

*బచ్చన్నపేట, డిసెంబరు 24 ప్రభాతవార్త :*

కుల అభివృద్ధికోసం పాటుపడాలనే ఉద్దేశంతో పెరికలు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలనే ఉద్దేశంతో రాష్ట్ర పెరిక కోఆపరేటీవ్ సొసైటీ ఏర్పడిందని సెక్రటరీ సుంకరి ఆనంద్ అన్నారు. ఆదివారం మండలకేంద్రంలో ఇటీవల బైక్‌పై వెళ్లుతుండగా ప్రమాదవశాత్తు ట్రాక్టర్ కేజీ వీల్స్ ఢీకొని మృతిచెందిన మండలకేంద్రానికి చెందిన బోడకుంటి అంజయ్య సొసైటీ సభ్యుడు కావడంతో ఆయన చిత్రపటానికి సొసైటీ సభ్యులు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ అంజయ్య కుటుంబానికి సొసైటీ నిబంధనలకు అనుగుణంగా చేదోడు వాదోడుగా ఉంటుందని, సొసైటీ తరుపున కుటుంబానికి రూ.10వేలు విలువైన చెక్కును అందచేశారు. అనంతరం ఆయన సభ్యత్వాన్ని అతడి భార్యపేరుపై మార్చినట్లు తెలిపారు. ఆదివారం మండలకేంద్రంలో సభ్యుడైన సందెల బాలసిద్దులు సహకారంతో బచ్చన్నపేట పట్టణ అధ్యక్షుడు మంచాల వెంటయ్య, కుమారుడు వివేక్, పెరికసంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మాడిశెట్టి కృష్ణమూర్తి, జిల్లా యూత్ అధ్యక్షులు మల్యాల హరినాథ్, మండలకేంద్రానికి చెందిన మంచాల సంతోష్, జిల్లా అధ్యక్షులు ముత్తినేని వెంకటరమణ రాష్ట్ర పెరిక సంఘం కోఆపరేటీవ్ సొసైటీలో సభ్యత్వాలు తీసుకున్నట్లు తెలిపారు. ఇలాగే జిల్లా, మండల, గ్రామాల పరిధిలో పెరిక కులస్తులు సభ్యత్వాలు తీసుకోవాలన్నారు. మాడిశెట్టి కృష్ణమూర్తి, వెంకటరమణ, సందెల బాలసిద్దులు, మల్యాల హరినాథ్, మంచాల వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## రోజుకో బర్రెదూడలను చంపుతున్న అటవి జంతువు..!

**- పట్టించుకోని అటవీశాఖ అధికారులు..!!**

*తరిగొప్పుల, డిసెంబరు 24 ప్రభాతవార్త :*



గత కొద్దిరోజుల నుంచి గుర్తుతెలియని అడవి జంతువు తరిగొప్పుల మండలకేంద్రంలోని పోతారం, సోలిపురం, అక్కరాజుపల్లి గ్రామాలలో బర్రెదూడలను చంపివేస్తుంది. తరిగొప్పులలో గురువారం నుంచి శనివారం వరకు గాజుల చక్రపాణి, పుప్పాల ఐలయ్య, ఆవుల సత్తయ్య అనే రైతులకు చెందిన బర్రెదూడలను రోజుకొకటి చొప్పున ఆడవి చంతువు చంపి తినేస్తుందని, అటవీ జంతువు ఆనవాళ్లు చూస్తే అది హైనా అనే అనుమానంగా ఉందని రైతులు భావిస్తున్నారు. అటవి జంతువుపట్ల పొలం పనులకు బావి వద్దకు వెళ్లాలంటేనే జంకుతున్నారు. ఇన్నిరోజులుగా గుర్తుతెలియని అటవీ జంతువు పశువులను రోజుకొకటిగా చంపివేస్తున్నా పట్టించుకునే నాథుడే కరువయ్యాడని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అటవీశాఖ అధికారులు స్పందించి బర్రెదూడలను పొట్టన పెట్టుకుంటున్న అటవీ జంతువును కనిపెట్టి కాపాడాలని మండల రైతులు, ప్రజలు కోరుతున్నారు.

# క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే పెద్ది

**- నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి**

**నర్సంపేట, డిసెంబర్ 24, ప్రభాతవార్త**

డిసెంబర్ 25 క్రిస్మస్ పండుగను పురస్కరించుకొని పట్టణంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విశ్వదేవుడు, సత్యదేవుడు, కరుణామయుడైనా ఆ యేసుక్రీస్తుల వారి జన్మదినం సందర్భంగా నియోజకవర్గ ప్రజలందరికి ముందస్తు శుభాకాంక్షలు తెలిజేశారు. ఆ ప్రభువు ఆశీర్వాదం నర్సంపేట నియోజకవర్గ ప్రజలకు నిండుగా ఉండాలన్నారు. ఆధ్యాత్మికతతో, పరిశుద్ధతతో ఆ కరుణామయుడు, ప్రభువైన యేసు క్రీస్తు యొక్క జన్మదిన వేడుకలను ఇంటింటా ఘనంగా జరుపుకోవాలని తెలిపారు. ఆ ప్రభువు దీవెనలతో నర్సంపేట నియోజకవర్గ ప్రజలంతా సుఖశాంతులతో జీవనం కొనసాగాలన్నారు. రెండు పంటలతో పసిడి పంటలతో నియోజకవర్గం విరజిల్లాలన్నారు. అభివృద్ధిలో నర్సంపేట ప్రత్యేక ముద్రతో ముందుకు పోవాలన్నారు. వైద్య, విద్యారంగంలో నర్సంపేట ప్రజలంతా ముందుకు పోవాలని, అన్ని రకాల వసతుల కల్పన ఉండే విధంగా ఆ భగవంతుడు నియోజకవర్గ ప్రజలను ఆశీర్వాదం ఉండాలని



అన్నారు. కరుణామయుడు సేవలో ఉన్న ప్రతి ఒక్కరికి మంచి జరుగుతుందని, ప్రభువు యొక్క నిండు ఆశీర్వాదం నియోజకవర్గ ప్రజలతో పాటు రాష్ట్ర టిఆర్ఎస్ పార్టీ అధినేత కేసిఆర్‌కి, కేటీఆర్‌కి వారి కుటుంబ సభ్యులకు మెండుగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట పట్టణంలోని క్రైస్తవ దైవజనులు, సంఘ పెద్దలు, పార్టీ ముఖ్య నాయకులు, క్లస్టర్ బాధ్యులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# ఆటో కార్మికులకు జీవన భృతి నెలకు రూ.15వేలు ఇవ్వాలి

**- ఆటో యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు వేముల మారయ్య**

**నర్సంపేట, డిసెంబర్ 24, ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహాలక్ష్మి పథకం ప్రవేశపెట్టడంతో ఆటో కార్మికులు రోడ్డున పడ్డారని వారిని రాష్ట్ర ప్రబుత్వం వెంటనే ఆదుకోవాలని ఆటో యూనియన్ (బిఆర్‌టియు అనుబంధం) సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వేముల మారయ్య డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్ ఆటో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు అధ్యాయనం చేయడానికి కార్మిక విభాగం నుండి కమిటీ వేయడం జరిగింది. ఈ యొక్క కమిటీ వరంగల్ ఉమ్మడి జిల్లాలోని అన్ని ప్రాంతాలకు తిరిగి ఆటో కార్మికులను కలుసుకొని వారు ఎదుర్కొంటున్న



సమస్యలపైన వారిని అడిగి తెలుసుకొని సమస్యలను అధ్యయనం చేయడం జరిగింది. ఈ సందర్భంగా యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు వేముల మారయ్య మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా సమస్యలను అధ్యాయనం చేసి నివేదిక తయారు చేసి కేటీఆర్‌కి సమర్పించి భవిష్యత్ కార్యచరణ రూపొందిస్తామని తెలపారు. వరంగల్ ఉమ్మడి జిల్లాలో 56 వేల మంది కార్మికులు ఆటో నడుపుకొని జీవనం కొనసాగిస్తున్నారని మహాలక్ష్మి పథకం కంటే ముందు ప్రతి కార్మికుడు రోజుకు 1000 నుంచి 1500 రూపాయలు సంపాదించుకునే వాడని ఈ రోజు మూడు నుండి 500 కంటే మించడం లేదని తెలిపారు. దీంతో ఫైనాన్స్ కట్టుకోలేక కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితి ఉందని ప్రభుత్వం వెంటనే స్పంఇంచి వారి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌టియు జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు, బీఆర్‌టియు అర్బన్ అధ్యక్షుడు భోగి సురేష్, రాష్ట్ర ఉపాధ్యక్షులు శాతం రమేష్, రాష్ట్ర కార్యదర్శి చిన్న బాలనర్సింహ, ప్రైవేట్ స్కూల్ వ్యాన్ డ్రైవర్స్ వర్కింగ్ ప్రెసిడెంట్ సాయికుమర్, నవతెలంగాణ ఆటో యూనియన్ జిల్లా అద్యక్షుడు కందికొండ శ్రీనివాస్, మన తెలంగాణ ఆటో యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు సంజీవ, బాబు తదితరులు పాల్గొన్నారు.

# క్రిస్మస్ వేడుకలకు ముస్తాబైన చర్చిలు

**చెన్నారావుపేట, డిసెంబర్ 24, ప్రభాతవార్త**



క్రిస్మస్ వేడుకలకు మండలంలోని చర్చిలు ముస్తాబయ్యాయి. క్రైస్తవ మతస్తులు అత్యంత వైభవంగా జరుపుకునే క్రిస్మస్ వేడుకలు ఈ నెల 24 అర్ధరాత్రి నుండే ఘనంగా జరుగనున్నాయి. యేసు క్రీస్తు జన్మదినాన్న పురస్కరించుకొని క్రైస్తవ మతస్తులు ఎంతో భక్తిశ్రద్ధలతో క్రిస్మస్‌ను జరుపుకుంటారు.

**తిమ్మరాయినిపహాడ్‌లో ప్రత్యేక అలంకరణ**

మండలంలోని తిమ్మరాయినిపహాడ్ గ్రామంలో ఉన్న పునీతరాయప్ప ఆలయం జిల్లాలోనే ఎంతో ప్రసిద్ధిగాంచింది. నెల రోజుల ముందు నుండే ఇక్కడ వేడుకలు మొదలయ్యాయి. ఇందుకు సూచికగా క్రైస్తవులు తమ ఇండ్లపై స్టార్ దీపాలు ఏర్పాటు చేసుకున్నారు. పునీత రాయప్ప చర్చిలో యేసు క్రీస్తు జన్మించిన వాటికి గుర్తుగా పశువుల పాకను ఏర్పాటు చేశారు. ఈ పశువులపాక చర్చిలో ఎంతో చూడముచ్చటగా కనిపిస్తుంది. అలాగే నక్షత్రాలతో రూపొందించిన స్టార్ ట్రీ చెట్టు ఎంతో ఆహ్లాదంగా కనిపిస్తుంది. గ్రామంతో పాటు సమీపంలోని గ్రామాల వారు సైతం చర్చికి అధిక సంఖ్యలో తరళిరానున్నారు. చర్చి ఫాదర్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులను



ఆశీర్వదించనున్నారు.

**పలు గ్రామాల్లో సైతం**

కాగా చెన్నారావుపేట, పాతముగ్దుంపురం, జోజిపేట, సూర్యపేటతండా, లింగగిరి, జల్లి, అక్కల్‌చెడ, ఉప్పరపల్లి, కోనాపురం గ్రామాల్లో సైతం క్రిస్మస్ వేడుకలు కన్నుల పండుగగా జరుగనున్నాయి. ఆయా గ్రామాల్లో చర్చిలు ఎంతో సుందరంగా వీది దీపాలతో అలంకరించబడ్డాయి. ఇందుకోసం భక్తులు భారీ సంఖ్యలో తరళివచ్చి క్రిస్మస్ వేడుకల్లో పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించనున్నారు.

# అయ్యప్ప దేవాలయంలో 39వ అన్నదానం

**నర్సంపేట, డిసెంబర్ 24, ప్రభాతవార్త**



39వ మహా అన్నదానంలో స్థానిక నర్సంపేట పట్టణంలోని అయ్యప్ప దేవాలయం ప్రాంగణంలో ఆలయ సేవ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శింగిరికొండ మాధవశంకర్‌గుప్తా ఆధ్వర్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. 23వ మండల పూజ మహోత్సవ కార్యక్రమాల్లో భాగంగా ఆదివారం నిర్వహించిన కార్యక్రమంలో అన్నదాన దాతలుగా మనిసాయి రియల్ ఎస్టేట్ నర్సంపేట, శ్రీరాముల శంకరయ్య అమృత దంపతుల కుమారుడు కార్తిక్ లతల కూతురు విష్ణుప్రియ పుట్టిన రోజు, కొండి చందన బాబు, స్వాతి, రావుల రాజ్ కమలాకర్‌రెడ్డి నర్మద, పబ్బ శ్రీనివాస్ సృజన, శివరాత్రి శ్రీనివాస్ ఉషారాణి, ఇరుకుల శ్రీధర్ శ్రీలత, వరంగల్ వాస్తవ్యులు పలకల మల్లేశ్వర్‌రెడ్డి గంట శ్రీనివాస్‌రెడ్డి, పోసాల రమేష్, కోటగిరి రాజులు ఆలయ చైర్మన్ చేతుల మీదుగా నూతన వస్త్రాలు దరించి స్వామివారికి నైవేద్యం సమర్పించగా మాలాధారస్వాములకు భక్తులకు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాదారపు చంద్రశేఖర్‌గుప్తా, దొడ్డ రవీందర్‌గుప్తా, దొడ్డ వేణుగుప్త, మల్యాల రాజు, పాలకుర్తి శ్రీనివాస్‌గుప్తా, శింగిరికొండ వేణుగోపాల్, ఆలయ కమిటీ సభ్యులు అర్చకులు గురుస్వాములు గుమస్తాలు, వంటశాల బృందం దాతలు బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు పలు గ్రామాల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.




## పారిశుద్ధ్య నివారణ కార్యక్రమాలపై దృష్టి పెట్టని అధికారులు

**-దోమలకు నిలయంగా మారిన సైడు డ్రైనేజీలు**

**-పట్టించుకునే నాధుడు లేడంటున్న గ్రామస్తులు**






**నల్లబెల్లి, డిసెంబర్ 24, ప్రభాతవార్త**

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా స్వచ్ఛ భారత్ స్వచ్ సేవా పేరుతో పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టాలని ప్రతిష్టాత్మకంగా పేర్కొన్నప్పటికి కొంత మంది క్రిందిస్థాయి అధికారుల నిర్లక్ష్యంతో పారిశుద్ధ్య కార్యక్రమాలు సక్రమంగా జరుగకా సైడు డ్రైనేజీలలో మట్టి పేరుకపోవడం పిచ్చి మొక్కలతో నిండి ఉండటంతో డ్రైనేజీ నీళ్ల దుర్వాసనతో దోమలు తిష్టవేసి అనారోగ్యం పాలు అవుతున్నామని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్న సంఘటన మండలంలోని నాగరాజుపల్లి గ్రామంలోని ఏడో వార్డులో చోటుచేసుకుంది. బాదిత గ్రామస్తుల కథనం ప్రకారం ఏడో వార్డులో ఉన్నటువంటి సైడు డ్రైనేజిలో మట్టి కూరుకుపోవడంతో పాటు మురుగు నీరు నిలిచి పిచ్చిమొక్కలు పెరగడంతో మురుగు నీరు ఎక్కడికక్కడే ఆగి దోమలకు నిలయంగా మారాయని దీనిపై పలుమార్లు సంబంధిత పంచాయతీ కార్యదర్శి దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవడం లేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల కురిసిన వర్షాలలో సైతం డ్రైనేజీలో నీళ్లు నిలిచి అక్కడే మురికి కుంటలా మారి దుర్వాసన వెదజల్లినప్పటికి పట్టించుకోక పోవడం పట్ల ఆంతర్యం ఏమిటని గ్రామస్తులు పేర్కొన్నారు. మరో పక్క సీజనల్ వాయదులు వ్యాపిస్తున్న తరుణంలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడినప్పటికి ఇలా దోమలకు నిలయంగా మారి సైడు డ్రైనేజి మట్టి, పిచ్చిమొక్కలతో నిండిపోయి ఇబ్బందులు ఎదుర్కొంటున్నా మమ్మల్ని పట్టించుకోరా అని బాధిత గ్రామస్తులు పేర్కొన్నారు. ఇప్పటికైనా సంబంధిత పంచాయతీ ఉన్నతాధికారులు వెంటనే ఈ సమస్యపై దృష్టి పెట్టి సైడు డ్రైనేజిలో పిచ్చిమొక్కలు, కూడిన మట్టిని తొలగించి దోమలు నిలవకుండా చూడాలని అదేవిధంగా పారిశుద్ధ్య కార్యక్రమాలు ఎప్పటికప్పుడు చేపట్టి అనారోగ్యం భారి నుండి గ్రామస్తులను కాపాడాలని వారు కోరారు.

## ఘనంగా అయ్యప్ప స్వాముల బిక్ష

**కొత్తగూడ, డిసెంబర్ 24, ప్రభాతవార్త**

ఆదివారం మండల కేంద్రం కొత్తగూడలో ఘనంగా అయ్యప్ప బిక్షా కార్యక్రమం జరిగింది. మండల కేంద్రానికి చెందిన గంగిశెట్టి సదాశివుడు భాగ్యలక్ష్మి దంపతుల ఆధ్వర్యంలో అయ్యప్ప స్వాములకు అన్నదాన కార్యక్రమం జరిగింది. గురుస్వాములు పూర్ణచందర్‌స్వామి, నాగేందర్ స్వామి, గోవర్ధన్‌స్వామి, రాజన్‌బాబుస్వామి, శరణుఘోష ఆలపించడంతో పాటు అన్నదాత కుటుంబాన్ని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో సుమారు 50 మంది అయ్యప్ప స్వాములు భక్తులు తదితరులు పాల్గొన్నారు.



## జయశంకర్ వార్త

భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

# సింగరేణిలో బీఎంఎస్‌ను గెలిపించాలి

### మాజీ మంత్రి విజయరామారావు

*భూపాలపల్లి, డిసెంబర్24, ప్రభాతవార్త*



సింగరేణిలో బిఎంఎస్ కాగడా గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండె విజయరామారావు కోరారు. ఆదివారం పట్టణంలోని బిఎంఎస్ కార్యాలయంలో బ్రాంచీ ఉపాధ్యక్షులు అప్పాని శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సింగరేణి పరిశ్రమలో నూతన బొగ్గు గనులు రావాలన్నా, రాజకీయ జోక్యం అరికట్టాలన్నా ఈనెల 27న జరిగే సింగరేణి ఎన్నికల్లో బిఎంఎస్‌ను గెలిపించాలని అన్నారు. సింగరేణి కార్మికులకు ఇన్‌కంటాక్స్ రియంబర్స్ మెంట్, సొంతింటి పథకం , రిటైర్‌మెంట్ కార్మికులకు అధికారులతో సమానంగా 25 లక్షల సీపీఆర్ఎంఎస్ స్కీం అమలు చేస్తామని ప్రకటించారు. సింగరేణికి బకాయి పడిన ప్రభుత్వం నుండి వసూలు చేయటం జరుగుతుందని, కాంట్రాక్ట్ కార్మికులకు కోలిండియా మాదిరిగా హైపవర్ కమిటీ వేతనాలు చెల్లించుటకు చర్యలు తీసుకుంటామని, సింగరేణిలో రాజకీయ జోక్యంను అంతం చేస్తామని వెల్లడించారు. కార్మికుల మారుపేర్ల సమస్యను పరిష్కరిస్తామని, డిపెండెంట్ ఉద్యోగాలను సులభతరం చేస్తామని తెలిపారు. ఈ సమావేశంలో మాజీ పరకాల ఎంఎల్ఏ జయపాల్, నాయకులు మల్లారెడ్డి, మల్లయ్య, కార్తీక్, పని రమేష్, రాజు, సాగర్, రఘుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పెన్షనర్స్ డే

*భూపాలపల్లి, డిసెంబర్24, ప్రభాతవార్త*



జయశంకర్ భూపాలపల్లి జిల్లా పెన్షనర్‌ల సంఘం ఆద్వర్యంలో ఆదివారం పెన్షనర్స్ డే కార్యక్రమంను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు కట్టా రాంచంద్రమూర్తిని సంఘం ఆద్వర్యంలో నాయకులు ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎల్ రాంనాయక్, గాదం పోచయ్య, అడుప రాజయ్య, ఠాకూర్ విక్రంసింగ్, పి నారాయణరెడ్డి, బిక్కనూరి లక్ష్మణ్‌రావు, గండేసారి రామన్న తదితరులు పాల్గొన్నారు.

## రెడ్డిగాండ్ల సంఘం క్యాలండర్ ఆవిష్కరణ

*భూపాలపల్లి, డిసెంబర్24, ప్రభాతవార్త*



జయశంకర్ భూపాలపల్లి పట్టణంలో ఆదివారం రెడ్డిగాండ్ల సంఘం నూతన సంవత్సర క్యాలండర్‌ను ఆదివారం భూపాలపల్లి ఎంఎల్ఏ గండ్ర సత్యనారాయణరావు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షులు అయిత ప్రకాష్‌రెడ్డి, సంఘం జిల్లా అధ్యక్షులు అయిత కరుణాకర్‌రెడ్డి, నాయకులు రత్నాకర్‌రెడ్డి, శివారెడ్డి, శ్రీనివాసరెడ్డి, తిరుపతిరెడ్డి, శంకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ఇంచార్జీకి అభినందనలు

*భూపాలపల్లి, డిసెంబర్24, ప్రభాతవార్త*

కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జీగా నూతనంగా నియమించబడిన ఏఐసిసి జనరల్ సెక్రటరీ దీపాదాస్ మున్షికి తెలంగాణ కాంగ్రెస్ పార్టీ తరపున అభినందనలు తెలుపుతుందని భూపాలపల్లి ఎంఎల్ఏ, పీసీసీ మెంబర్ గండ్ర సత్యనారాయణరావు అన్నారు. నూతనంగా నియమించబడిన ఇంచార్జీ దీపాదాస్ మున్షీ తెలంగాణ రాష్ట్రంలో రానున్న ఎంపీ, ఇతర ఎన్నికలు సజావుగా నిర్వహించుటకు పార్టీ అన్ని రకాలుగా సహకరిస్తుందని పేర్కొన్నారు.



## గనుల వద్ద బీఎంఎస్ విస్తృత ప్రచారం

*భూపాలపల్లి, డిసెంబర్24, ప్రభాతవార్త*



భూపాలపల్లి ఏరియాలో సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికలు దగ్గర పడుతున్న క్రమంలో వివిధ యూనియన్‌లకు చెందిన నాయకులు, కార్యకర్తలు ఇతర యూనియన్‌లలో చేరటం జరుగుతున్నది. ఇందులో భాగంగా భూపాలపల్లి ఏరియాలోని కేటికే 1, 6 గనులకు చెందిన బీఎంఎస్ బ్రాంచీ వైస్ ప్రసిడెంట్ అప్పాని శ్రీనివాస్ ఆద్వర్యంలో పలువురు చేరటం జరిగింది. కేటికే 1వ గనిలో శ్రీరాములు, కేటికే 6వ గనిలో సీనియర్ మైనింగ్ సర్ధార్ జూపాక శ్రీనివాస్‌లు బీఎంఎస్‌లో చేరగా యూనియన్ కండువా కప్పి ఆహ్వానించారు. సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికల్లో బీఎంఎస్‌ను ఆదరించి గెలిపించాలని ఈ సందర్భంగా అప్పాని శ్రీనివాస్ గనుల వద్ద కార్మికులను కలసి కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు సుజేందర్, రేనుకుంట్ల మల్లేష్, బత్తుల స్వామి, పని రమేష్, పాండ్రాల మల్లేష్, పునిత్, తాండ్ర మొగిలి, భాస్కర్, రాసకట్ల నర్సింగరావు, ఈర్ల సదానందం, అటుకుల రాజిరెడ్డి, శ్రీనివాస్, కొత్తూరి మల్లేష్, సమ్మయ్య, అల్లం శ్రీనివాస్, కెకెర్ల కార్తీక్, యూసుఫ్ తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణిలో ఐఎన్‌టియుసి జండా ఎగరాలి

*భూపాలపల్లి, డిసెంబర్24, ప్రభాతవార్త*

సింగరేణి సంస్థలో ఈనెల 27న జరిగే గుర్తింపు సంఘం ఎన్నికల్లో ఐఎన్‌టియుసి జండాను ఎగరవేయాలని భూపాలపల్లి ఎంఎల్ఏ గండ్ర సత్యనారాయణరావు అన్నారు. భూపాలపల్లి పట్టణంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద ఆదివారం రాత్రి జరిగిన బహిరంగ సభకు ఐఎన్‌టియుసి బ్రాంచీ వైస్ ప్రసిడెంట్ జోగ బుచ్చయ్య అధ్యక్షత వహించగా ఎంఎల్ఏ గండ్ర సత్యనారాయణరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏఐటియుసి, టీబీజీకేఎస్‌కు చెందిన పలువురు నాయకులు ఐఎన్‌టియుసిలో ఎంఎల్ఏ గండ్ర సత్తన్న సమక్షంలో చేరగా కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగరేణి సంస్థలో గత పాలకుల విధానాల మూలంగా రాజకీయ జోక్యం పెరిగిందని, కార్మికుల సమస్యలు పరిష్కరించబడలేదని అన్నారు. గత ప్రభుత్వం కార్మికులకు ఎంతో చేశామని ప్రకటనలు చేస్తుందని, కార్మికులకు కనీసం విద్య, వైద్య సదూపాయం అందటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. సింగరేణి సంస్థ మరింత అభివృద్ది దిశగా పయనించాలంటే వచ్చే ఎన్నికల్లో ఐఎన్‌టియుసి గడియారం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కార్మికులను గండ్ర సత్తన్న కోరారు. ఈ సమావేశంలో డీసీసీ అధ్యక్షుడు అయిత ప్రకాష్‌రెడ్డి, పీసీసీ మెంబర్ చల్లూరి మధు, నాయకులు అప్పం కిషన్, కేంద్ర కమిటీ ఉపాధ్యక్షులు పసునూటి రాజేందర్, నాయకులు రత్నం సమ్మిరెడ్డి, మండల శ్రీనివాస్, మదుకర్‌రెడ్డి, ఆర్ సమ్మిరెడ్డి, నర్సింగరావు, హుస్సేన్, కుమారస్వామి, వేణుగోపాల్, రాయగట్టు, రాంచందర్, కూతురు కుమారస్వామి, రాంబాబు, శనిగరం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## టీఎన్‌జీవో జిల్లా అధ్యక్షులుగా బూరుగు రవి

*భూపాలపల్లి, డిసెంబర్24, ప్రభాతవార్త*



టీఎన్‌జీవో జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులుగా మూడవ సారి బూరుగు రవి ఏకగ్రీవంగా ఎన్నికయినట్లు ఎన్నికల అధికారి ఎం హరిక్రిష్ణ ప్రకటించారు. కార్యదర్శిగా దశరథరామారావు, సహాధ్యక్షులుగా సురేందర్‌రెడ్డి, కోశాధికారిగా అన్వర్‌బేగ్, ఉపాధ్యక్షులుగా వంశీకృష్ణ, మోతే వేణు, అలివేలు, గౌసుద్దీన్, తిరుపతిరెడ్డి, సాగర్, సహాయ కార్యదర్శులుగా సత్యనారాయణ, మాజీద్‌పాషా, మనీషా, రాజు, గణేష్‌జాదవ్, తిరుపతి, ఆర్గనైజింగ్ కార్యదర్శులుగా జమాలుద్దీన్, గోవర్ధన్, స్పోర్ట్స్ కార్యదర్శిగా సలీంరాజ్, పబ్లిసిటి కార్యదర్శిగా కే శ్రీదేవి, ఈసీ మెంబర్‌లుగా జి సుజాత, పూర్ణచందర్, రాజ్‌కుమార్, అర్జున్‌సింగ్, స్వప్న ఎన్నిక కాగా వీరి కాలపరిమితి మూడు సంవత్సరాలు ఉంటుందని వెల్లడించారు.

## హక్కులను సాధించిన చరిత్ర ఏఐటియుసిదే

### ఏఐటియుసి రాష్ట్ర అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య

*భూపాలపల్లి, డిసెంబర్24, ప్రభాతవార్త*




సింగరేణి పరిశ్రమలో కార్మికుల హక్కులను సాధించిన ఘనత కేవలం ఏఐటియుసికి దక్కుతుందని, సింగరేణి సంస్థ పరిరక్షణ, మనుగడ కోసం ఈ ఎన్నికల్లో ఏఐటియుసిని గెలిపించాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) రాష్ట్ర అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య అన్నారు. భూపాలపల్లి పట్టణంలో బ్రాంచీ కమిటీ సమావేశం బ్రాంచీ కార్యదర్శి మోటపలుకుల రమేష్ అధ్యక్షతన ఆదివారం రాత్రి జరిగింది. ఈ సమావేశంకు ముఖ్య అతిథులుగా రాష్ట్ర అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్ హాజరు కాగా భూపాలపల్లి ఏరియాకు చెందిన యూనియన్ ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఈ సందర్భంగా సీతారామయ్య మాట్లాడుతూ ఏళ్ల చరిత్ర కలిగిన సింగరేణిలో ఇప్పటి వరకు కార్మికుల హక్కుల సాధన కోసం ఎంతో మంది ఏఐటియుసి నాయకులు తమ పోరాటాలు చేసి సాధించటం జరిగిందని, ఇప్పుడు అందుతున్న సౌకర్యాలు వారు కొనసాగించిన పోరాటాల మూలంగా కార్మికులకు లభిస్తున్నాయన్నారు. కార్మికుల కోసం పోరాటం చేసి అమరులైన అనేకమంది నాయకుల స్పూర్తితో మనమందరం పనిచేయాలని కోరారు. ఏఐటియుసి గెలిస్తే యాజమాన్యం మెడలు వంచి కార్మికుల హక్కులను సాధిస్తామని, కార్మిక పక్షాన నిలబడి పనిచేస్తామని సీతారామయ్య ప్రకటించారు. ఈ కార్యక్రమంలో బ్రాంచీ నాయకుల ఎం విజేందర్, మాతంగి రాంచందర్, నూకల చంద్రమౌళి, గంగవరపు శ్రీనివాస్, తోట రాంచందర్, కాపు కోమురయ్య, ఏరియాలోని అన్ని గనుల ఫిట్, మైన్స్, సేఫ్టీ కమిటీ సభ్యులు హాజరయ్యారు.

# ఎండోమెంటు అధికారిణి కవితకు జాతీయ బంగారు నందిఅవార్డు

*గార్ల, డిసెంబర్24 ప్రభాతవార్త:*

సిజిఎస్ వల్లూరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో జిల్లా దేవాదాయ ధర్మదాయశాఖ అధికారిణి గార్ల వేటవేంకటేశ్వరస్వామి ఆలయ ఈఓ నందనం కవిత జాతీ బంగారు నంది అవార్డుకు ఎంపికైనారు. తల్లిగారైనా వల్లూరి పోచమ్మ జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన సిజిఎస్ వల్లూరి ఫౌండేషన్ సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం హైదరాబాద్‌లోని రవీంద్రభారతీ కళాక్షేత్రంలో సామాజిక సేవ అవార్డుల మహోత్సవ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా సంస్థ వ్యవస్థాపకులు విఆర్ శ్రీనివాస్‌రాజు సంస్థ సభ్యులు ఎండోమెంటు అధికారిణి నందనం కవితను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించి వారి చేతుల మీదుగా జాతీయ



బంగారు నంది అవార్డు, ప్రశంసాపత్రాన్ని అందించి అభినందించారు. ఈసందర్భంగా అధికారిణి కవిత మాట్లాడుతు సామాజిక సేవ, అవయవదానాన్ని గుర్తించి వల్లూరి సంస్థ జాతీయ బంగారు నంది అవార్డుకు ఎంపిక చేయడం జరిగిందన్నారు. ప్రతియేటా తల్లి వల్లూరి పోచమ్మ జ్ఞాపకార్థం అవార్డులకు ఎంపికచేసి ఇవ్వడం జరుగుతుందని పెర్కోన్నారు. జాఈయ బంగారు నంది అవార్డు అందుకోవడం పట్ల గార్ల వేట వేంకటేశ్వర ఆలయకమిటి చైర్మన్ బాణోత్ అమర్‌చంద్, ఉపాధ్యక్షులు బూడిద రాణి, ప్రధానకార్యదర్శి మాళోత్‌రమేష్, కార్యవర్గసభ్యులు మేకల వెంకటేశ్వర్లు, మల్లంపరీక్షన్ నరేందర్, జట్పిటిసి జాటోత్ ఝాన్సిలక్ష్మీ, మాజీఎంపిపి, ఎంపటిసి మూడ్ శివాజీచౌహాన్, సర్పంచులు అజ్మిర బన్సిలాల్, భూక్య బుజి, సొసైటి చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్, ప్రముఖులు భూక్య రాములు నాయక్, పుల్లఖండం రమేష్‌బాబు, పానుగంటి రాధాకృష్ణ, టిటిడి ప్రచారమండలి సభ్యులు మాళోత్ రాములునాయక్, ఆలయ అర్చకులు రామాయణం రామాచార్యులు, యాదగిరిస్వామి, రమేష్‌స్వామి, తదితరులు హర్షం వ్యక్తం చేసి అభినందనలు తెలిపారు.

# మండలాల స్థాయి క్రీడా పోటీలను జయప్రదం చేయండి

*గార్ల, డిసెంబర్24 ప్రభాతవార్త:*

పాశ్చాత్య సంస్కృతిని వ్యతిరేకిస్తు నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కాంక్షిస్తు ఈనెల30, 31తేదీలలో నూతన సంవత్సర సందర్భంగా మండలపరిధజ అంజనాపురం గ్రామంలోని అమరుడు పాకలింగయన నగర్‌లో పివైఎల్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న గార్ల, బయ్యారం, గూడూరు, ఇల్లందు నాలుగు మండలాల స్థాయి క్రీడాపోటీలను జయప్రదం చేయాలని పివైఎల్ మండల అధ్యక్షులు వాంకుడోత్ మంగిలాల్, కార్యదర్శి బాణోత్ మంగిలాల్ కోరారు. ఆసక్తిగల క్రీడాకారులు న్యూడెమక్రసి మండల కార్యదర్శి సక్రు 9989470999, పివైఎల్ మండల అధ్యక్షులు మంగిలాల్ 7995255892, గూడూరు మండలం వెనక భరత్ 9398143820, ఇల్లందు మండలం చింత నరసింహరావు 9866266171, చిన్నకిష్టాపురం మంగలితండా భూక్యరవి 970227971, బయ్యారం మండలం గుడిబోయిన రమేష్ 9866811859, పినిరెడ్డిగూడెం ఉపేందర్ 8374460071, పివైఎల్‌జిల్లా కార్యదర్శి 9676260114 సెల్ నంబర్లకు 300రూ.లు ఎంట్రీఫీజు చెల్లించి నమోదు చేసుకోవాలని కోరారు. కబడ్డి మొదటి బహుమతి 8వేలు, రెండవ బహుమతి 5వేలు నగదు బహుమతులు అందజేయబడునని తెలిపారు.

# హరిసింగ్ మరణం పార్టికి తీరనిలోటు

*గార్ల, డిసెంబర్24 ప్రభాతవార్త:*

కాంగ్రేస్‌పార్టినే నమ్ముకుని గ్రామాలలో పార్టి బలోపేతానికి ఎంతో కృషిచేసిన సీనియర్ కాంగ్రేస్ నాయకులు తేజావత్ హరిసింగ్ మరణం కాంగ్రేస్ పార్టికి తీరని లోటని కాంగ్రేస్‌పార్టి మండల అధ్యక్షులు ధనియాకుల రామారావు, జిల్లానాయకులు గుండా వెంకటరెడ్డి, నాయకులు బాణోత్ హతిరాంనాయక్ అన్నారు. మండల పరిధి చిన్నబంజరా గ్రామంలో గుండెపోటుతో మృతిచెందిన భౌతికాయాన్ని ఆదివారం వారు సందర్శించి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్ళు అర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతు గ్రామంలో పార్టి కార్యకర్తలకు అండగా నిలుస్తు పార్టి అంచేలంచేలుగా ఎదుగుదలకు ఆయన ఎంతో కృషి చేశారని, ఆయన ఆశయాల సాధనకోసం ప్రతిఒక్కరు కృషి చేయాలని సూచించారు. ఆయన కుటుంబ సభ్యులను పరామ ర్శించి కుటుంబానికి పార్టి అండగాని లుస్తుందని అధైర్యపడోద్దని మనోధైర్యాన్ని అందించారు. ఈకార్యక్రమంలో కుటుంబ



సభ్యులు తేజావత్ శారధ, మోతిలాల్, నాయకులు మాధవరావు, సురేష్, వార్డుసభ్యులు శ్రీను, పార్టికార్యకర్తలు, తదితరులున్నారు.

## ఎస్సైని కలసిన ఎల్‌హెచ్‌ఎస్ నాయకులు



*మహబూబాబాద్,డిసెంబర్24,ప్రభాతవార్త*

మహబూబాబాద్ టౌన్ పోలీస్‌స్టేషన్ ఎస్సై దీపిక విధులు నిర్వహిస్తూ బదిలీపై మహబూబాబాద్ రూరల్ ఎస్సైగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎల్‌హెచ్‌పిఎస్ జిల్లా అధ్యక్షుడు బోడ రమేష్‌నాయక్, 10వ వార్డు కౌన్సిలర్ భూక్య శ్రీనునాయక్, ఉపాధ్యక్షులు భూక్య బాలాజీనాయక్‌లు ఆదివారం మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

## చెత్తను గ్రామానికి దూరంగా వేయాలి



*కురవి,డిసెంబర్24,ప్రభాతవార్త*

కురవి మేజర్ గ్రామపంచాయతీకి చెందిన చెత్త గ్రామపంచాయతీ శివారులోని పాతభావిలో పడవేసి నిప్ప పెట్టడంతో చుట్టుప్రక్కల ప్రజలకు శ్వాసకోస సమస్యలు వస్తున్నాయని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. చిన్నపిల్లలకు పొగ చాలా ఇబ్బందికరంగా మారుతుందని గ్రామ అధికారులు ఆలోచించాలని వారు కోరుతున్నారు. ఇప్పటికైనా గ్రామపంచాయతీ అధికారులు, సిబ్బంది చెత్తను వేరేచోట వేసి వ్యాదుల నుండి గ్రామస్థులను కాపాడాలని ఎస్సి కాలనీ వాసులు కోరుతున్నారు.

## పెసాను నిర్వీర్యం చేయడాన్ని ఖండించండి

*గుండాల, డిసెంబరు 24 ప్రభాతవార్త :*

పెసా చట్టాన్ని నిర్వీర్యం చేయడాన్ని ప్రతీ ఒక్కరూ ఖండించాలని తుడుందెబ్బ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుంపిడి వెంకటేశ్వర్లు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. 24 డిసెంబరు 1996న పెసాను ఆమోదించడం ద్వారా గ్రామ పంచాయితీ వ్యవస్థ గ్రామ సభలుగా రూపాంతరం చెందింది. వాస్తవానికి పెసా అమలు చేయబడిన చోట గ్రామ సభ సర్వోన్నతమైనది గ్రామ పంచాయితీకి ఎటువంటి ఔన్నిత్యం లేదు. కాని దాన్ని రాష్ట్ర ప్రభుత్వాలు దాన్ని తలకిందులుచేస్తూ గ్రామ సభల పూర్తి అధికారాన్ని పెసాను నిర్వీర్యంచేస్తూ గ్రామ సభల పూర్తి అధికారాన్ని పంచాయితీ కార్యదర్శి ఆధీనంలోకి తెస్తున్నాయి. దీంతో గ్రామ సభలు అర్ధరహితంగా మారి ప్రజలు పోరాటాలు చేస్తున్నారని మరోవైపు 2023 పార్లమెంటు వర్షాకాలం సమావేశంలో అటవీ సంరక్షణ చట్టాన్ని అమలు చేయడం ద్వారా మోడీ ప్రభుత్వం మొత్తం పెసాను రద్దు చేసింది ఈ చర్యలను ప్రతీ ఒక్కరూ ఖండించాలని కోరారు.

# మహబూబాబాద్ వార్త



మహబూబాబాద్, తొర్రూరు

## కిషన్‌నాయక్ చిత్రపటానికి నివాళులు అర్పించిన నెహ్రునాయక్



*కురవి,డిసెంబర్24,ప్రభాతవార్త*

మండలంలోని గుండ్రాతిమడుగు గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్, మాజీ మంత్రి సొదరుడు గుగులోతు కిషన్‌నాయక్ ఇటీవల మరణించగా ఆదివారం టిపిసిసి రాష్ట్ర ఆదివాసి గిరిజన వైస్‌చైర్మన్ మాలోతు నెహ్రునాయక్ ఆయన చిత్రపటానికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి సత్యవతిరాథోడ్‌ను పరామర్శించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నానని అన్నారు. ఆయన వెంట మాలోతు భూపాల్‌సింగ్, లాలునాయక్, ఎంపిటిసి కిషన్, రాందాస్, ఇమ్ము, పడితి, నవీన్, తరుణ్ తదితరులు ఉన్నారు.

## సీతారాంనాయక్ అనారోగ్యంతో మృతి



*కురవి,డిసెంబర్24,ప్రభాతవార్త*

మండలంలోని లింగ్యతండాకు చెందిన సిపియం పార్టీ సినియర్ నాయకులు సీతారాంనాయక్ అనారోగ్య కారణంతో ఆదివారం మరణించగా విషయం తెలుసుకున్న మండల సిపియం నాయకులు ఆయన బౌథికకాయానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆయన మరణం పార్టీకి లోటు అన్నారు. నివాళులు అర్పించిన వారిలో నాగయ్య, నల్లపు సుధాకర్, కట్ల కృష్ణయ్య, బాలునాయక్, జగ్గురాం, జ్యోతిబసు తదితరులు ఉన్నారు.

## మరిపెడ ఎస్సైగా జీనత్‌కుమార్

*మరిపెడ,డిసెంబర్24,ప్రభాతవార్త*



మరిపెడ ఎస్సై-2గా విధులు నిర్వహిస్తున్న నిమ్మతోట జీనత్‌కుమార్ ఆదివారం మరిపెడ పోలీస్‌స్టేషన్‌లో ఎస్‌హెచ్‌ఓగా పూర్తి బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ ఎస్సైగా విధులు నిర్వహించిన పవన్‌కుమార్ మహబూబాబాద్ జిల్లా కేంద్రానికి బదిలీపై వెళ్లారు. ఈ సందర్భంగా జీనత్‌కుమార్ మాట్లాడుతూ ప్రజల శాంతిభద్రతల పరిరక్షణకు నిరంతరం నా వంతు కృషి చేస్తానన్నారు. ప్రజలను ఆపద నుండి రక్షించడమే పోలీసుల కర్తవ్యం అన్నారు. ప్రజలు ప్రశాంతమైన జీవనం గడిపేందుకు అక్రమ వ్యాపారాలు, దొంగతనాలకు దూరంగా ఉండాలన్నారు. మీ ప్రాంతాలలో అక్రమ వ్యాపారాలైన గంగాయి. గుడుంబా, బెల్లం, బియ్యం, నాటుసారాయి తదితర వ్యాపారాలు చేసినా ఎవరైనా అనుమానితులు కొత్తగా కనిపించినా తమకు తెలియపరుచాలని చెప్పిన వారి పేర్లను గోప్యంగా ఉంచుతామన్నారు. శాంతిభద్రతల పరిరక్షణ కొరకు ప్రజలు, అధికారులు, ప్రజాప్రతినిధులు సహకరించాలని కోరారు.

-

# అయ్యప్ప నామస్మరణతో మారుమోగిన తొర్రూరు

తొర్రూరు,డిసెంబర్ 24,(ప్రభాతవార్త

సకల దేవతలలో తత్వ మసిగ ప్రపంచ వ్యాప్తంగా పూజలు అందుకుపు ఏకైక దైవం హరిహరసుతుడు అయ్యప్ప శ్రీ ధర్మశాస్త్ర అని ఉభయ తెలుగు రాష్ట్రాల్లో సీనియర్ గురుస్వామి వెంకటేశర్శ తెలిపారు. ఆదివారం రాత్రి పాఠశాల ఆవరణలో పట్టణానికి చెందిన వ్యాపారి చిదురాల నవీన్ తన కుమారుడు మాల వేసిన కన్ని స్వామి నిర్వహించిన అయ్యప్ప స్వామి పడి పూజను భారీ ఎత్తున ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ గురుస్వామి శ్రీ వెంకటేష్ శర్మ ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామికి పంచామృత అభిషేకాలు, సుగంధ ద్రవ్యాల, వివిధ రకాల పాలాభిషేకాలు శాస్త్రంగా వేదమంత్రాల నడుమఘనంగా చేశారు. అయ్యప్ప స్వామి చరిత్ర, 18 మెట్లలో కొలువైన దేవతల స్వామి వారి మాల ధారణ విశిష్టతను, స్వాములు ఆచరించాల్సిన నియమ నిబంధనలను పూర్తిగా వివరించారు. దీక్షను నియమాలకు అనుగుణంగా అయ్యప్ప స్వామి వార కరుణాకటాక్షాలు ఉంటాయాని తెలిపారు. గురుస్వామి వెంకటేష్ శర్మ పడిపూజలలో ప్రత్యేక స్థానం ఉంటుందని అయ్యప్ప భక్తులు విశ్వసిస్తారు. త్వరలో డివిజన్లోనే కాకుండా వివిధ ప్రాంతాల నుండి సుమారు 1000 మంది అయ్యప్ప



మాలదారులు, సివిల్ స్వాములు పాల్గొన్నారు. తొర్రూరు ప్రాంతంలో 33 సంవత్సరాలుగా అయ్యప్ప దీక్షను తీసుకొని భక్తి శ్రద్దలతో పూజారి కార్యక్రమాలు వారి శక్తి మేరకు పడిపూజలు నిర్వహించడం అభినందనీయమని చెప్పారు. ఏ దేవతకు లేని విశిష్టత అయ్యప్పకు ఉంటుందని స్వామి మాల వేసుకుని జల్లిక బీద వర్గాలకు తేడా లేకుండా తన పేరుతోనే స్వామి అని పిలిపించుకోవడం అది అయ్యప్ప స్వామి దీక్ష ప్రత్యేకత ఉంటుందని చెప్పారు. ఇతరుల తోనే కాకుండా సంబంధం వాళ్లకు విలువనిస్తూనే తన కుటుంబ సభ్యులతో తల్లితండ్రి స్వామి అని పిలిపించుకోవడం, వారిని స్వామి స్వరూపంగా భావిస్తూ కఠిన దీక్షను నిర్వహించడం అది అయ్యప్ప అనుగ్రహం ఉన్న ప్రతి ఒక్కరికి సాధ్యమవుతుందని చెప్పారు. మాల వేసుకుని బట్టలకు కూడా అయ్యప్ప దర్శనం ఇస్తాడని అనుగ్రహం ఉంటుందని కేవలం 18 మెట్లు ఎక్కడానికి 41 రోజుల దీక్షను చేపట్టాల్సిన ముఖ్య అంశమని చెప్పారు. ఆహుతులైన అయ్యప్ప స్వామి దీక్ష మాలదరులనే కాకుండా, దీక్షలో లేని అందరి భక్తులను వెంకటేశ్వర్లు ఆలపించిన భక్తి గీతాలు, స్వామివారి మహిమ భక్తులు ఆచరించాల్సిన విద్య విధానాలు చెప్పిన విధానం ఇంతగానో మంత్రముగ్దులను చేశాయి. మాల దహన చేసుకునేవారు ధాంబికాలకు కాకుండా, భక్తిశ్రద్దలతో వ్రత నియమాలను పాటించేవారు సా స్వామివారి అనుగ్రహానికి పాత్రులు అవుతారని అన్నారు. పడి పాట, పడిపూజ పాటలు పడిన వెలిగించారు. హరివరాసనం, నౌక పాటలు ఆలపించి పడిపూజ పరిసమాప్తం చేశారు. భక్తులందరికీ అయ్యప్ప అనుగ్రహం ఉండాలని వేడుకున్నారు. పడిపూజ నిర్వాహకులు చిదురాల నవీన్ కుమార్ సతీమణి గీ, కుమారులు వారి కుటుంబ సభ్యులతో సహా, కొనగంటి కృపాకర్ రాజు, అయ్యప్ప మందిర నిర్వాహకులు రేణిగుంట్ల శివ, సంతోష్ శర్మ, సీనియర్ గురు స్వాములు, అయ్యప్ప స్వామి భక్తులు, మహిళలు చిదురాల నవీన్ స్వామి స్నేహితులు బంధు వర్గం పాల్గొన్నారు. పూజా కార్యక్రమానంతరం అయ్యప్ప స్వామి మాలధారులకు, సివిల్ స్వాములకు భోజన సదుపాయం చేసారు.

# తొర్రూరు వార్త

## యువకుడి అదృశ్యం

తొర్రూరు,డిసెంబర్ 24,(ప్రభాతవార్త



యువకుడు అదృశ్యమైన ఘటన మండల పరిధిలో చోటుచేసుకుంది. ఎస్సై జగదీష్ తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని మడిపల్లి గ్రామానికి చెందిన పేర్ల అరవింద్ (19) ఈనెల 18న ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. దీంతో ఆందోళనకు గురైన కుటుంబ సభ్యులు పలు ప్రాంతాల్లో గాలించారు. తెలిసిన బంధువుల ఇంట్లో వెతికారు. ఆచూకీ తెలియకపోవడంతో తండ్రి పేర్ల బాబు ఆదివారం స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. తండ్రి పేర్ల బాబు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

## ఎమ్మెల్యే మురళీనాయక్‌కు రేషన్ డీలర్ల సన్మానం

నెల్లికుదురు,డిసెంబర్ 24, (ప్రభాతవార్త



మండలంలోని ఆలేరు గ్రామంలో జిల్లా నాయకులు సత్యపాల్‌రెడ్డి గృహంలో నిర్వహించిన ఓ కార్యక్రమంలో మహబూబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యేగా ఇటీవల నూతనంగా ఎన్నికైన డాక్టర్ భూక్య మురళీనాయక్‌ను మండల రేషన్‌డీలర్ల సంఘం పక్షాన మర్యాద పూర్వకంగా కలుసుకుని పుష్పగుచ్ఛాన్ని అందచేసి, శాలువాతో సన్మానించినట్లు రేషన్‌డీలర్ల సంఘం అధ్యక్షులు బానోతు రాజేష్‌నాయక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల రేషన్ డీలర్లు ఎల్లారెడ్డి, బుజ్జమ్మవెంకటేశ్వర్లు, శ్రీధర్, కొయ్యేడి వెంకన్న, రషీద్, ఉప్పలయ్య, మహేష్, మల్లేష్, వెంకన్న, మధు, రామకృష్ణ, బాధ ఉప్పలయ్య, తిరుపతయ్యలతోపాటు పలువురు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే జారే చేతుల మీదుగా దుప్పట్లు పంపిణీ

ములకలపల్లి, డిసెంబర్ 24 (ప్రభాతవార్త :

లయన్స్‌క్లబ్ ఆఫ్ పాల్వంచ కిన్నెరసాని ఆధ్వర్యంలో ములకలపల్లి సరస్వతి శిశుమందిర్ పాఠశాల ఆవరణలో నిరుపేదలైన వృద్దులకు దుప్పట్లు అందించగా వాటిని ఎమ్మెల్యే జారె ఆదినారాయణ చేతులమీదుగా పంపిణీ చేశారు. క్లబ్ అధ్యక్షుడు కేదారేశ్వరరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు. చలికాలంలో నిరుపేదలైన వృద్దులకు దుప్పట్లు అందించడం గొప్ప విషయమని క్లబ్ బాధ్యులను అభినందించారు. క్లబ్ ఇలాంటి సేవాకార్యక్రమాలను మరిన్ని చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ ఆరుద్ర సత్యనారాయణ, క్లబ్ సెక్రటరీ రేపాక ప్రసాదరావు, శిశుమందిర్ హెచ్‌ఎం జగన్, క్లబ్ సభ్యులు కనకం శరత్‌కుమార్, పాఠశాల కమిటీ కార్యదర్శి తాండ్ర



ప్రభాకర్‌రావు, కోశాధికారి గాదె తిరుపతిరెడ్డి, మాజీ జడ్పీటీసీ బత్తుల అంజి, శెనగపాటి రవి, మండల ఎంప్లాయిస్ అసోసియేషన్ సభ్యులు, అధ్యక్షులు కుంజా శ్రీనివాసరావు, మడకం సిరమప్ప తదితరులు పాల్గొన్నారు.

ఏఎస్‌డీఎస్ సంస్థ ఆధ్వర్యంలో :ఏఎస్‌డీఎస్ సంస్థ ఆధ్వర్యంలో రాబిన్‌హుడ్ ఆర్మీ సహకారంతో మండలంలోని తోగ్గూడెం, చింతగుప్ప, రాచన్నగూడెం, ఏనుగపుయ్యనగర్, కొమరంభీంనగర్ గ్రామాల్లోని 210 మంది గొత్తికోయలకు సంస్థ బాధ్యులు రాజ్‌కుమార్, బషీర్, దుర్గాప్రసాద్ దుప్పట్లు పంపిణీ చేశారు.

# ఎమ్మెల్యే అనుచిత వాఖ్యలు మానుకోవాలి

ఇనుగుర్తి,డిసెంబర్ 24, (ప్రభాతవార్త

మండల కేంద్రానికి చెందిన సర్పంచ్ దార్ల రాంమూర్తి క్రిస్మస్ కానుకల పంపిణీలో తనకు సమాచారం లేకుండా, తనను పిలువకుండా దళితునని అని అవమాన స్థానిక ఎమ్మెల్యే మురళినాయక్ పర్యారని ఎమ్మెల్యేపై చేసిన అసత్య ఆరోపణలు చేయడం సరికాదని మండల కాంగ్రెస్ దళిత నాయకులు ఎంపిటీసి తమ్మడపల్లి రజిని కుమార్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు మాంకాలి సలీమ్, గ్రామపార్టీ ఉపాధ్యక్షులు దేవులపల్లి వెంకన్న ఆరోపించారు. ఆదివారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.....క్రిస్మస్ పండుగ సందర్భంగా ఎమ్మెల్యే మురళినాయక్ మండల కేంద్రంలో ముందుగా తహశీల్దార్ కార్యాలయ ఆవరణలో కార్యక్రమాన్ని నిర్వహించగా, గురుక్రిస్తు సంఘం ఫాస్టర్ వీరాచారి



ఆధ్వర్యంలో దుస్తుల పంపిణీ నిర్వహించాలని వారి కోరిక మేరకు చర్చిలో క్రిస్మస్ కేక్‌ను కట్‌చేసి, తిరిగి తహశీల్దార్ కార్యాలయానికి వస్తుండగా చర్చిలో నడువలేని వృద్దుల స్థితిని గమనించిన ఎమ్మెల్యే వారికి క్రిస్మస్ దుస్తులను అందచేశారన్నారు. కానీ ప్రోటోకాల్ ప్రకారం ఇనుగుర్తి సర్పంచ్ రాంమూర్తి, ఎంపిటీసి అధికారులకు సమాచారం అందచేశామన్నారు. ఇంత స్పష్టంగా కార్యక్రమం నిర్వహించినప్పటికి ఉద్దేశపూర్వకంగా ఎమ్మెల్యేపై అసత్యపు ఆరోపణలు చేయడం సరికాదన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు అంబటి మహేందర్‌రెడ్డి, మండల అధ్యక్షులు కూరెల్లి సతీష్, జిల్లా ప్రచార కమిటీ కన్వీనర్ బైరు అశోక్, గ్రామపార్టీ అధ్యక్షులు రాజేందర్‌రెడ్డి, ఉపాధ్యక్షులు వెంకన్న, జిల్లా నాయకులు మహేందర్, చిన్నాల కట్టయ్యలతోపాటు పలువురు పాల్గొన్నారు.

## గీత కార్మికుడికి పరామర్శ

పెద్దవంగర,డిసెంబర్24,(ప్రభాతవార్త



మండలంలోని ఉప్పరగూడెం గ్రామానికి చెందిన బొమ్మెర మదార్‌గౌడ్ కులవృత్తిలో భాగంగా తాటిచెట్టు ఎక్కుతూ ప్రమాదవశాత్తు తాటిచెట్టుపై నుండి జారిపడి గాయాలు కాగా విషయం తెలుసుకున్న కల్లుగీత కార్మిక సంఘం మానుకోట జిల్లా ప్రధాన కార్యదర్శి గౌని వెంకన్నగౌడ్ గాయాల బారిన పడిన గీత కార్మికుడి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాటిచెట్టు ఎక్కుతు ప్రమాదవశాత్తు జారిపడ్డ గీత కార్మికుడు బొమ్మెర మదార్‌ను ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలని తక్షణ సహాయం కింద కార్పోరేషన్ వారు తగిన సహకారం అందించాలని కోరారు. ఆయన వెంట సంఘం మండల అధ్యక్షుడు అనపురం రవిగౌడ్, సొసైటి అధ్యక్షుడు బొమ్మెర కొండయ్య, కమిటీ సభ్యులు బొమ్మెర సోమయ్య, మెరుగు అరువయ్య, సంతోష్, ప్రశాంత్, సొసైటి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# నిర్లక్ష్యపు నీడలో రోడ్ల నిర్వహణ

### పలు చోట్ల దెబ్బతిన్న నెక్కొండ రోడ్డు





**గూడూరు, డిసెంబర్ 24, ప్రభాతవార్త**

రోడ్ల నిర్వహణలో చోటు చేసుకుంటున్న అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనంగా ఈ బిటి రోడ్డు ఉదాహరణగా చెప్పవచ్చు. నిత్యం వాహనాల రాకపోకలతో రద్దీగా ఉండే ప్రధాన రహదారులు వివిధ కారణాల నేపథ్యంలో ధ్వంసమైన వెంటనే వాటికి మరమ్మతులు చేపట్టి తిరిగి పూర్వపు రూపు తెచ్చే విషయంలో అధికారుల పట్టింపులేని ధోరణికి ఇలాంటివి సాక్షంగా నిలుస్తున్నాయి. హెవీ లోడ్‌తో వెళ్లే వాహనాల రాకపోకలు జరిగే రోడ్డుపై బలహీనంగా ఉన్నచోట రోడ్డు దెబ్బతినడం సహజంగా జరిగే ప్రక్రియగా చెప్పవచ్చు. అయితే సంబంధిత ఇంజనీరింగ్ అధికారులు ఇలాంటి వాటిపై దృష్టి సారించి రోడ్డు దెబ్బతిన్న చోట కనీసం ప్యాచ్ వర్క్ చేయించి రోడ్డును ఎప్పటిలా ఉంచే ప్రయత్నాలు చేయడంలో విఫలమవుతున్నారని చెప్పడానికి రోడ్లపై కనిపిస్తున్న ఇలాంటి దృశ్యాలు అద్దం పుడుతున్నాయి. గూడూరు నుండి నెక్కొండ వరకు ఉన్న ప్రధాన రహదారిపై చాలా చోట్ల ఇలా దెబ్బతిని రోడ్డు అస్తవ్యస్తంగా కనిపిస్తున్న పరిస్థితి నెలకొని ఉంది. నాలుగు మాసాల క్రితం కురిసిన భారీ వర్షాలకు గూడూరు సమీపంలోని పాకాలవాగు వంతెనపై నుండి ఉధృతంగా పొంగి ప్రవహించిన విషయం తెలిసిందే. ఆ సమయంలో నెక్కొండ రోడ్డుపై మహేశ్వరి గార్డెన్స్ వద్ద రోడ్డు వాగు నీటి వరదకు కొట్టుకుపోయి పెద్దపెద్ద గోతులు పడ్డాయి. అప్పట్లో స్థానికుల చొరవతో స్పందించిన ఆర్‌అండ్‌బి అధికారులు బిటి కొట్టుకుపోయిన చోట మెటల్ మిక్సింగ్ వేయించి చేతులు దులుపుకున్నారు. ఆ తర్వాత అ పార్ట్ వరకు బిటి వేయించే దిశగా చర్యలే చేపట్టలేదు. ఇప్పటికీ అక్కడ రోడ్డు అస్తవ్యస్తంగా తయారై ఉంది. బిటి కొట్టుకుపోయిన చోట రోడ్డుకు ఒక పక్క గండి పడ్డట్టుగా కూడా తయారైంది. దాని కారణంగా ఆ పక్కన బిటి రోడ్డు క్రమంగా కూలిపోయే పరిస్థితి కూడా లేకపోలేదని ఆ మార్గంలో నిత్యం ప్రయాణించే వారు చెపుతున్నారు. మండలంలోని గుండెంగ గ్రామం వరకు కూడా బిటి రోడ్డు పలు చోట్ల బిటి లేచిపోయి కంకర తేలి ప్రమాదకరంగా తయారైంది. నెలల తరబడి ఇలాంటి పరిస్థితుల మధ్య వాహనదారులు ఇబ్బందులు పడుతూ ఈ రోడ్డుపై తమ ప్రయాణాలు కొనసాగిస్తున్నప్పటికీ ఆర్‌అండ్‌బి అధికారులు మాత్రం అదేమి తమకు పట్టనట్టు వ్యవహరిస్తున్నారు. కొన్ని మాసాల క్రితం గూడూరును ఆర్‌అండ్‌బి సబ్‌డివిజన్‌గా అభివృద్ధి చేస్తూ ప్రభుత్వం చర్యలు కూడా తీసుకుంది. అయినా ఇలాంటి రోడ్డు మరమ్మతుల పనుల విషయంలో ఎలాంటి ప్రగతి లేకపోవడం వాహనదారులకు శాపంగా మారింది. ఇప్పటికైనా గూడూరు, నెక్కొండ రహదారిపై బిటి రోడ్డు దెబ్బతిన్న చోట వెంటనే పరిశీలించి పునరుద్దరణ చర్యలు చేపట్టాలని మండల వాసులు డిమాండ్ చేస్తున్నారు.

# బడి బయటి పిల్లలు ఇక బడిలోకి

### కొనసాగుతున్న ఓఎస్‌సి సర్వే



**గూడూరు, డిసెంబర్ 12, ప్రభాతవార్త**

గ్రామాలు, ఆవాస ప్రాంతాల్లో బడి ఈడు పిల్లలెవరూ బడి బయట ఉండకూడదన్న నినాదంతో ప్రభుత్వం చర్యలకు శ్రీకారం చుట్టింది. వచ్చే విద్యా సంవత్సరంలో బయట ఉన్న బడి ఈడు పిల్లలందరిని బడిలో చేర్పే దిశగా ప్రయత్నాలకు తెరలేపింది. ఇందులో భాగంగా ముందుగా అన్ని గ్రామాలు, ఆవాస ప్రాంతాల్లో బడికి వెళ్లకుండా ఉన్న పిల్లలు ఎందరున్నారన్న లెక్క తేల్చేందుకు కసరత్తు ప్రారంభించింది. ఈమేరకు బడి బయట పిల్లల సర్వే (ఓఎస్‌సి సర్వే)చేపట్టింది. ఆయా మండలాల్లోని విద్యా వనరుల కేంద్రం పరిధిలో పని చేసే సిఆర్‌పిలను ఇందుకు పురమాయించి ఈనెల 11 నుండి ఇంటింటి సర్వేకు శ్రీకారం ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. రాష్ట్ర వ్యాప్తంగా బడి బయట ఉన్న బడి ఈడు పిల్లల సంఖ్యను జనవరి 12 నాటికి లెక్కతేల్చి వారిచేత వచ్చే విద్యా సంవత్సరంలో పుస్తకాలు పట్టించి పాఠశాలలకు పంపించే ప్రణాళికకు రూపకల్పన చేస్తున్నది. ఈనెల 11 నుండి వచ్చే నెల 10 వరకు నిర్వహించే ఇంటింటి సర్వే వివరాలను ప్రభుత్వం రూపొందించిన 'ప్రబంధ్ పోర్టల్'లో ఏరోజుకారోజు అప్‌లోడ్ చేసి తొలుత మండల స్థాయి, ఆ తర్వాత జిల్లా స్థాయిలో సర్వే వివరాలను ఫైనలైజ్ చేసి రాష్ట్ర ప్రాజెక్టుకు సమర్పిస్తారు. విద్యావిషయక సంబంధాలున్న అన్ని ప్రభుత్వ శాఖలను ఇందులో భాగస్వాములను చేస్తూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం మేరకు ఆ దిశగా అవసరమైన శిక్షణ కూడా ఇచ్చినట్లు తెలుస్తున్నది. అన్ని రకాలుగా సిద్ధమైన అధికారులు, సిబ్బంది సర్వే దిశగా అడుగులు వేస్తున్నారు. ఇందులో భాగంగా గూడూరు మండలంలో కూడా 39 గ్రామపంచాయతీల పరిధిలోని అన్ని ఆవాస ప్రాంతాలలో ఓఎస్‌సి సర్వే ప్రారంభించారు. గూడూరు ఎమ్మార్సీ పరిధిలో పని చేస్తున్న 6గురు సిఆర్‌పిలు, ఇద్దరు ఐఇఆర్‌పిలు ఈ సర్వే నిర్వహిస్తున్నారు. గ్రామాలలో ఇంతవరకు పాఠశాలల్లో తమ పేరు నమోదు చేసుకోని వారు, మధ్యలో చదువు మానేసిన వారు (6 నుండి 14 సంవత్సరాలు, 15 నుండి 19 సంవత్సరాల వయసు వారు) ఎంతమంది ఉన్నారన్న సమాచారాన్ని ఈ సర్వేలో సేకరిస్తున్నారు. అయితే గూడూరు మండలంలో నాలుగు రోజులుగా కొనసాగుతున్న సర్వేలో ఇప్పటి వరకు బడి బయట ఉన్న బడి ఈడు పిల్లలను ఎవరినీ గుర్తించలేదని తెలిసింది. సర్వే ప్రారంభించిన నాటి నుండి శనివారం నాటి వరకు జిల్లా అకడమిక్ మానిటరింగ్ అధికారి ఆజాద్ చంద్రశేఖర్ రెండు పర్యాయాలు మండలంలో పర్యటించి సర్వే వివరాలను పరిశీలించి పలు సూచనలు చేసారు. అయితే సర్వే ముగిసే నాటికి మండలం నుండి బడి బయట ఉన్న బడి ఈడు పిల్లలు ఎంతమంది ఉన్నారనేది లెక్క తేలనుంది.

# ఎట్టి వెంకన్నకు ఆదివాసీ సంఘాల మద్దతు

### తుడుందెబ్బ రాష్ట్ర కార్యదర్శి నాగేశ్వర్‌రావు



**గూడూరు, డిసెంబర్ 24, ప్రభాతవార్త**

కాంగ్రెస్‌పార్టీ నుండి మానుకోట ఎంపి టికెట్ ఆశవహుడుగా ఉన్న ఎలక్ట్రికల్ డిఇ ఎట్టి వెంకన్నకు ఆదివాసీ సంఘాలన్నీ తమ సంపూర్ణ మద్దతు తెలుపుతున్నాయని తుడుందెబ్బ రాష్ట్ర కార్యదర్శి వడిగె నాగేశ్వర్‌రావు తెలిపారు. ఈమేరకు మేడారంలోని ఐటిడిఎ అతిథిగృహంలో ఆదివారం జరిగిన ఆదివాసీ సంఘాల సమావేశంలో ఈ నిర్ణయం తీసుకొని ఏకగ్రీవంగా తీర్మానించినట్లు తెలిపారు. రాష్ట్రంలో అధికారం చేపట్టిన కాంగ్రెస్‌పార్టీ త్వరలో జరగబోయే పార్లమెంటు ఎన్నికల్లో భాగంగా మానుకోట పార్లమెంట్ నియోజకవర్గానికి తమ అభ్యర్థిగా ఎట్టి వెంకన్నను ప్రకటిస్తే సెగ్మెంట్‌లోని ఆదివాసీ సమాజం మొత్తం ఆయనకు అండగా నిలుస్తుందని, ఎన్నికల్లో ఆయననే గెలిపించుకుంటుందని నాగేశ్వర్‌రావు స్పష్టం చేసారు. ఆదివాసీ సంఘాల జెఎసి చైర్మన్ దాట్ల నాగేశ్వర్‌రావు, తుడుందెబ్బ రాష్ట్ర అధ్యక్షుడు ఈసం సుధాకర్, రాష్ట్ర పొలిట్‌బ్యూరో సభ్యులు, ఆదివాసీ నవనిర్మాణ సేవ సభ్యుల ఆధ్వర్యంలో ఆదివారం ఈ భేటి జరిగినట్లు నాగేశ్వర్‌రావు తెలిపారు. దీనిని కాంగ్రెస్‌పార్టీ అధిష్ఠానం పరిగణనలోకి తీసుకొని ఎట్టి వెంకన్నకే మానుకోట పార్లమెంట్ అభ్యర్థిత్వానికి అవకాశం ఇవ్వాలని ఆయన కోరారు.




## పాస్టర్లకు క్రిస్మస్ పండుగ కిట్ల పంపిణీ

## సమ్మిగౌడ్ ఫౌండేషన్ మత సామరస్యం



**కేసముద్రం, డిసెంబర్ 24, ప్రభాతవార్త**

పలు సామాజిక కార్యక్రమాలు చేపడుతున్న మండలానికి చెందిన సమ్మిగౌడ్ ఫౌండేషన్ తాజాగా మరో కార్యక్రమం చేపట్టింది. మతాలకతీతంగా తమ సేవలందిస్తున్న ఫౌండేషన్ ప్రతినిధులు క్రిస్మస్ వేడుక సందర్భంగా చర్చి పాస్టర్లకు పండుగ కానుకలు అందజేసింది. గిఫ్ట్ ప్యాకెట్ల పేరుతో వాటిని పంపిణీ చేసింది. ఈమేరకు కేసముద్రం మండల కేంద్రంలో ఆదివారం నిర్వహించిన కార్యక్రమంలో మండలంలోని వివిధ గ్రామాలలోని చర్చిల పాస్టర్లకు ఫౌండేషన్ వ్యవస్థాపకులు, గోపా డివిజన్ అధ్యక్షుడు చిలువేరు సమ్మయ్యగౌడ్ చేతుల మీదుగా కానుకల కిట్స్ పంపిణీ చేసారు. రూ.3వేలకు పైగా విలువగల బియ్యం, నిత్యావసర వస్తువులు, మిఠాయిలతో ఈ కిట్లు తయారు చేసినట్లు తెలిపారు. ఈ క్రిస్మస్ పండుగను ఆనందంగా జరుపుకోవాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా పాస్టర్ల సంఘం జిల్లా అధ్యక్షుడు పిల్లి కుమారస్వామి మాట్లాడుతూ ప్రార్థించే పెదవుల కన్నా సాయం చేసే చేతులు మిన్న అన్న చందంగా సమ్మిగౌడ్ తాను సంపాదించిన దాంట్లో కొంత సామాజిక కార్యక్రమాలకు వెచ్చించడం హర్షణీయమన్నారు. సమ్మిగౌడ్ స్ఫూర్తితో ప్రతి ఒక్కరు సేవా గుణం అలవరచుకోవాలని కోరారు. సమ్మిగౌడ్‌ను అభినందిస్తూ పాస్టర్లు ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పాస్టర్లు విక్టర్‌పాల్, జోసఫ్, సురేష్, ప్రభుజీవన్, మహేందర్, ఇశ్రాయేల్, సుధాకర్, ఫిలిప్, జాన్‌వెస్లీ, ఎమ్మెఎస్ రత్నం, లాల్‌సింగ్, నాగరాజు, దేవరాజు, ఈశ్వర్, దాసు, అరుణ్‌కుమార్, ప్రవీణ్, కళాధర్ పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి



**చండూరు,24డిసెంబర్,ప్రభాతవార్త:**

చండూరు మున్సిపాలిటీకి చెందిన గంజి యాదగిరి కుమారుడు దినేష్-దీపిక వివాహం బిఆర్‌సి ఫంక్షన్ హాల్‌లో ఆదివారం జరుగగా, ముసు గోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నారబోయిన రవి ముదిరాజ్,చండూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోడి గిరిబాబు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉద్యోగుల ఆకాంక్ష అనుగుణంగా పాలన సాగుతుంది

## టిఎన్‌జీవో ఆధ్వర్యంలో ఎంఎల్ఎ, కలెక్టర్‌కు సన్మానం

*భూపాలపల్లి, డిసెంబర్24, ప్రభాతవార్త*

ప్రభుత్వ ఉద్యోగుల ఆకాంక్షకు అనుగుణంగా నూత నంగా ఏర్పడిన ప్రభుత్వం వారి సమస్య లను పరిష్కరించటం జరుగుతుందని భూపా లపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణరావు అన్నారు. టీఎన్‌జీవోస్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన స్టాండింగ్



కౌన్సిల్ సమావేశంకు ముఖ్య అతిధులుగా భూపాల పల్లి ఎంఎల్ఏ గండ్ర సత్య నారాయణ రావు, కలెక్టర్ భవేశ్‌మిశ్రా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ప్రవేశపెట్టిన తీర్మాణాలను అన్నింటిని అతి త్వరలోనే సీఎం గారిని కలసి సమస్యలను పరిష్కరించుటకు కృషి చేస్తామని ఎంఎల్ఎ గండ్ర సత్యనారాయణరావు హామీ ఇచ్చారు. తీర్మాణంలో భాగంగా ఉద్యోగు లందరికి ఒకటో తారీకున జీతభత్యాలు చెల్లించా లని, అలాగే పెండింగ్‌లో ఉన్న మూడు డీఏలను చెల్లించటం, సీపీఎస్ విధానంను రద్దు చేసి ఓపిఎస్ విధానంను పున రుద్ధరణ చేయాలని, పెండింగ్ బిల్లులను చెల్లించాలని కోరగా ప్రభుత్వం దృష్టికి తీసుక పోతామని హామీ ఇచ్చారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ఉద్యోగులందరూ ఐక మత్యంతో పనిచేసి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని, అలాగే ఎన్నికల నిర్వహణలో ఉద్యోగుల సేవలు మరవ లేనివని జిల్లా ఉద్యో గులను ప్రశం సించారు. ఈ సమా వేశంలో రాష్ట్ర టీఎన్‌జీవోస్ ప్రధాన కార్యదర్శి మారం జగదీశ్వర్, అసోసియేట్ అధ్యక్షులు ముత్యాల సత్య నారాయణ గౌడ్, వరంగల్,



ఖమ్మం, జనగాం, ములుగు, హన్మ కొండ జిల్లాల అధ్యక్షులు రామక్రిష్ణ, అబ్జాలసన్, కాజా షరీఫ్, జ్ఞానేశ్వర్ సింగ్, బైరి సోమన్న, రాష్ట్ర కమిటీ నాయకులు శ్యాంసుందర్, హరిక్రిష్ణ, రాము నాయక్, మోయిస్, లక్ష్మిప్రసాద్, వెంకటేశ్వర్లు, రాగి శ్రీను హాజరయ్యారు. అనంతరం జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులుగా మూడవ సారి బూరుగు రవిని ఏకగ్రీ వంగా ఎన్నుకోగా, జిల్లా కార్యదర్శిగా దశరథ రామారావు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ, కలెక్టర్‌ను, నూతనంగా ఎన్నికైన కార్యవర్గంను పూలమాలతో ఘనంగా సన్మానం చేసి అభినందనలు తెలిపారు.

# నేడే జిల్లా వ్యాప్తంగా క్రిస్మస్ పర్వదినం

మొదటి పేజి తరువాయి :

ఉందంటే అది క్రిస్మస్ ఒక్కటే. ఈ సమయంలో క్రైస్తవు లందరు తమ ఇళ్లను అందంగా అలంక రించు కుంటారు. రకరకాల పూలతో అంగరంగ వైభవంగా ఇళ్లను తయారు చేస్తారు. చర్చికి వెళ్లి రోజుమొత్తం ప్రార్ధనలు నిర్వహిస్తారు. కేక్ కట్‌చేసుకొని సంబరాలు జరుపుకుంటారు. చిన్నారులు ఈ పండుగ సమయంలో శాంతక్లోస్ కోసం ఎంతగానో ఎదరుచూస్తుంటారు. క్రైస్తవ మతం నమ్మకం ప్రకారం డిసెంబర్ 25న మేరీ మాతకు ఏసుక్రీస్తు జన్మించాడని చలా మంది నమ్ముతారు. మేరిమాతకు కలవచ్చింది. హేరోదు అనే చక్రవర్తి బాల యేసును కాబోయే యూదుల రాజుగా భావించి సహకరించాలని చూస్తారు. ఇది తెలుసు



కున్న మేరీ, జోసఫ్‌లు వారికి కనిపించ కుండా బెత్లేహం ను వదిలి వెళ్తారు. కొంత కాలం తర్వాత వారు తిరిగి రాగా వారికి ఆశ్రయం దొరుకడం కష్టమవుతుంది. ఆ సమయంలోనే ఒ సత్రం యజమాని తన పశువుల పాకలో వారికి ఆశ్రయం కల్పిస్తాడు. అప్పుడే మేరీ మాతకు యేసుక్రీస్తు జన్మిం చాడు. అదేరోజు రాత్రి ఆకాశం నుండి ఒ దేవదూత వారి దగ్గరకు వచ్చాడు. అదే సమ యంలో అక్కడ ఉన్న గొర్రెల కాపరులు ప్రశాంతమైన వెలుగును చూసి భయపడ్డారు. అప్పుడు మీరేమి భయ పడకండి ఒక శుభవార్త చెప్పేందుకు వచ్చాను అని ఈ రోజే బెత్లేహామ్ లో లోక రక్షకుడు జన్మించాడని ఆ రోజునే క్రిస్మస్ వేడుకలు జరుపుకుంటున్నారు.

# జిల్లాలో ముగిసిన జిల్లాస్థాయి యువజన ఉత్సవాలు

## -విజేతలకు మెమెంటోలు, మెరిట్‌సర్టిఫికెట్ల అందచేత

*జనగామ టౌన్, డిసెంబరు 24 ప్రభాతవార్త :*

జిల్లాస్థాయి యువ కళాకారుల ఎంపిక-2024 సంవత్సరానికి గాను 27వ జాతీయ యువజ నోత్సవాల సందర్భంగా జనగామ జిల్లాలో జిల్లా స్థాయి యువజన ఉత్సవాలు శనివారం రాత్రి ముగిసాయి. ఈసందర్భంగా నిర్వహించిన జిల్లా స్థాయి యువ కళాకారుల (15సం. నుంచి 20సం.)లోపు వయసు కలవారి ఎంపికను పట్టణం లోని జూబ్లీ ఫంక్షన్‌హాల్‌లో నిర్వ హించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ పోకల జమున లింగయ్య హాజరయ్యారు. యువజన ఉత్సవాలలో విజేతలకు ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి మెమెంటోలు, మెరిట్ సర్టిఫికెట్లు, పార్టీసిపేట్ సర్టిఫికెట్లను అందచేశారు. జనగామ జిల్లాస్థాయి యువజన ఉత్సవాలలో ఎంపికైన కళాకారులను రాష్ట్ర, జాతీయ స్థాయిలో జరిగే ప్రదర్శనలకు పంపించడం జరుగు తుంద న్నారు. కాగా, జిల్లాస్థాయిలో కళారంగాలు, సామూ హిక ప్రదర్శనలలో విజేతలుగా నిలిచిన వారి వివరాల ఇలా ఉన్నాయి.. జానపద నృత్య బృందం (ఫోక్‌డ్యాన్స్)లో మొదటి విజేతగా జనగామ ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన ఎం.కోమలత అండ్ గ్రూప్ గెలుచుకోగా, ద్వితీయ బహుమతిని స్టేషన్ ఘన్‌పూర్‌కు చెందిన టీఎస్ డబ్ల్యు ఆర్ కు చెందిన బి.రాంచరణ్ డ్యాన్స్ గ్రూపు గెల్చుకున్నారు. జానపద నృత్యం(వ్యక్తిగత) మొదటి విజేతగా జనగామకు చెందిన శ్రీవాణి ఒకేష నల్ జూనియర్ కళాశాలకు చెందిన డి.కావ్య గెలుచుకోగా, ద్వితీయ విజేతగా మొండ్రాయిలోని ఎంజీపీకి చెందిన ఆర్.అంజలి నిలిచారు. జానపద గేయాలు (బృందం)లో మొదటి విజేతగా స్టేషన్ ఘన్‌పూర్‌కుచెందిన టీఎస్ డబ్యు ఆర్‌సి/ జెసి(బి)కి చెందిన జి.సునీల్ గెలు పొందగా, ద్వితీయ బహుమతిని రఘునాథ పల్లిలోని ఎంజెపీకి చెందిన ఎన్.ప్రత్యూష గెల్చు కున్నారు. జానపద గేయాలు(సోలో) మొదటి విజేతగా కొడకండ్లలోని టీఎస్ఎంఎస్ కుచెందిన వి.శివ గెలుచుకోగా, ద్వితీయ విజేతగా ఘన్ పూర్‌లోని జీఆర్ఎం జూనియర్ కాలేజీకి చెందిన సాయిగణేష్ గెల్చుకున్నారు. వ్యాసరచన పోటీలో మొదటి విజేతగా బచ్చన్నపేటలోని కేజీబీవీకి చెందిన కె.సుస్మిత గెల్చుకోగా, ద్వితీయ బహుమతిని ఘన్‌పూర్‌లోని ప్రభుత్వ జూనియర్ కాలేజికి చెందిన జి.మనోహర్ గెల్చుకున్నారు. పోస్టర్ మేకింగ్(పెయింటింగ్)లో మొదటి విజేతగా ఘన్‌పూర్‌లోని టీఎస్‌డబ్యుఆర్‌సి/జెసి(బి)కి



చెందిన టి.విక్రమ్ గెల్చుకోగా ద్వితీయ బహు మతిని జఫర్‌గడ్‌కు చెందిన టీఎస్‌డబ్యు ఆర్‌ఇఐఎస్/జెసి(జి)కి చెందిన పి.శృతి గెల్చు కున్నారు. వక్తృత్వ పోటీలో మొదటి బహు మతి మొండ్రాయికి చెందిన పి.అంకిత గెల్చుకోగా, ద్వితీయ బహుమతిని జఫర్‌గడ్‌కు చెందిన ఎన్.ప్రవల్లిక గెల్చుకున్నారు. అదేవిధంగా ఫోటోగ్రఫీ పోటీలో మొదటి విజేతగా మొండ్రా యికి చెందిన కె.హారిక గెల్చుకోగా, ద్వితీయ బహుమతిని అదే మండలానికిచెందిన ఎ.దివ్య గెలు పొందారు. ఈ పోటీలలో సుమారు 550మంది కళా ఔత్సాహికులు, యువతీ యువకులు పాల్గొన్నారని జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి కె.రంగాచారి తెలిపారు. కార్యక్ర మంలో కౌన్సిలర్ జక్కుల అనిత, ప్రజాప్రతి నిధులు, అధికారులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరు మాస్క్ ధరించాలి

## -పిహెచ్‌సి వైద్యాధికారిని డాక్టర్ మానస

*మరిపెడ,డిసెంబర్24,ప్రభాతవార్త*



కరోనా మహమ్మారి నుండి రక్షణ పొందేందుకు ప్రతి ఒక్కరు విధిగా మాస్క్ ధరిం చాలని మరిపెడ ప్రాధమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి డాక్టర్ కుచన మానస అన్నారు. ఆదివారం మండల కేంద్రం లోని పిహెచిసిలో ఆమె మాట్లాడుతూ కరోనా రోజురోజుకు చాపకింద నీరులా విస్తృతంగా వ్యాపిస్తున్నందున ప్రతి ఒక్కరు తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అత్యవసరమైతే తప్పా రోడ్లపైకి రావోద్దన్నారు. తరుచుగా శానిటైజర్‌తో చేతులు శుభ్రం చేసుకోవాలన్నారు. కరోనా తగ్గేంతవరకు కొంతకాలం బహిరంగ సభలకు, విహారయాత్రలకు, జనసంచార ప్రదేశాలకు దూరంగా ఉండాలన్నారు. చలితీవ్రత ఎక్కువగా ఉన్నందున వృద్ధులు, చిన్నపిల్లలు తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. రాత్రివేళల్లో రగ్గులు, గొంగళ్ళు వాడాలని కాచి చల్లార్చిన నీటిని మాత్రమే సేవించా లన్నారు. ఆమె వెంట పిహెచ్‌సి సిబ్బంది తదితరులు ఉన్నారు.

# క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే నాయిని

*ప్రభాతవార్త- బాలసముద్రం:*



హనుమకొండ 6వ డివిజన్ లష్కర్‌బజార్‌లో చర్చ్ ఆఫ్ సౌత్ ఇండియా చర్చిలో ఫాస్టర్ సుప్రియ, బిషప్ రూబెన్ మార్క్‌ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రీ క్రిస్టమస్ వేడుకల్లో వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి పాల్గొన్నారు. అనంతరం నాయిని రాజేందర్‌రెడ్డి మాట్లా డుతూ యేసు క్రీస్తు జన్మదినం సందర్భంగా క్రైస్తవులు జరుపుకునే క్రిస్మస్, ప్రపంచ వ్యాప్తంగా ఉన్న క్రైస్తవులు దీన్ని ఎంతో పవిత్రంగా భావి స్తారని అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి క్రిస్మస్ శుభా కాంక్షలు తెలియజేశారు.

# మానవత్వం చాటుకున్న జడ్పీటీసీ కోమల-రాజిరెడ్డి

## -ప్రమాదంలో గాయపడ్డ వారికి జడ్పీటీసీ పరామర్శ..

*మల్హార్‌రావు, డిసెంబర్ 24, ప్రభాతవార్త*



మల్హార్‌రావు జడ్పీటీసీ అయిత కోమల-రాజిరెడ్డి రాజకీయాలక తీతంగా మానవత్వం చాటు కున్నారు. మండలంలోని వల్లెం కుంట గ్రామానికి చెందిన గడ్డం మల్లక్క, నల్లగొండ అమృత, పోసక్క, ఎర్రక్క మరికొందరి మహిళలతో కలిసి ఎన్నికల సమ యంలో బిఆర్ఎస్ పార్టీ నిర్వహించిన సమావేశానికి వెలుతూ ఆటో బోల్తాపడి గాయాల పాల య్యారు. విజయం తెలుసు కున్న జడ్పీటీసీ గాయపడిన వారిని పరా మర్శించి వైద్య సేవల నిమిత్తం వారికి ఆర్థిక సహాయం అంద జేశారు. అదేవిధంగా గ్రామం లో ఇటీవల అనారోగ్యంతో మృతిచెందిన నారమల్ల మల్లయ్య, శనిగరం రామయ్య, శనిగరం, మారెమ్మ, శనిగరం సమ్మక్క, చిలుక బుచ్చక్క కుటుంబాలను పరామర్శించి ప్రతి కుటుంబానికి 25కిలోల బియ్యం అందజేశారు. అధైర్యపడొద్దని అండగా ఉంటామని భరోసా కల్పించారు.

# నూతన వదూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి

*ప్రభాతవార్త- బాలసముద్రం:*



హనుమకొండలోని పెద్దమ్మగడ్డ సమీపంలో గల డ్రీమ్ ల్యాండ్ గార్డెన్ ఫంక్షన్ హాల్‌లో జరిగిన తాడిశెట్టి కార్తిక్ వైష్ణవి వివాహ వేడుకల్లో ఎమ్మెల్యే నాయిని రాజేం దర్‌రెడ్డి పాల్గొని వదూవరులను ఆశీర్వ దించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.